ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, ఫిబ్రవరి 25, 2002

11శా. స. VII స. వాల్యూం -- I నంబరు -- 5

శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 6

*MONDAY, THE 25th FEBRUARY, 2002*

11 L.A. VII S. VOL-- I No. - 5
6 - PHALGUN , 1923 - S.E.

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఏడవ సమావేశము : ఐదవరోజు )**

**సోమవారము, ఫిబ్రవరి 25, 2002**

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. ప్రకటన

2002-2003వ సంవత్సరపు బడ్జెట్‌పై కోత తీర్మానములు ప్రతిపాదించుట

7. ప్రభుత్వం దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయములు
    1. అక్షర సంక్రాంతి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి తీసుకున్న చర్యలను గురించి
    2. సహకార బ్యాంకులు రైతుల ఋణములను ఒకేసారి పరిష్కరించుట గురించి
8. 2002 - 2003 సం . నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సాధారణ చర్చ (మొదటిరోజు)

------

## సభాకార్యక్రమము

(The House met at 8.30 A.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రేకల్)ః గవర్నమెంట్ వుమెన్స్ కాలేజీలో రక్తం బాయిల్ అయ్యే విధంగా అక్కడ చాలా దుర్మార్గంగా పోయారు. జరుగుతున్న దానికి సంబంధించి ప్రభుత్వం మాకేమి తెలుసని స్పెక్టేటర్‌గా, ఫెసిలిటేటర్‌గా వ్యవహరిస్తోంది. దాని మీద మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. దానిని పరిశీలించి అలా చేయాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah regarding blackmailing of girl students of Government Women Degree College, Ongole and forcing them for flesh trading for which no action has been taken by the Government has been disallowed.

The another Adjournment Motion given notice of by Sri Asaduddin Owaisi and others regarding checking of mosques in the Twin Cities by the Counter Intelligence Cell of Police and taking police dogs inside the mosque and checking the properties of mosque and harassing the mosque committee members has been disallowed.

You please come in another form. I will allow.

SRI ASADUDDIN OWAISI (Charminar): The sanctity of the Mosques is being destroyed.

MADAM SPEAKER: Please co-operate. Please come in another form and I will allow.

SRI ASADUDDIN OWAISI: The acts of taking dogs and taking away the files and properties and going during nights are desirable? Let the Home Minister give a statement. We will not ask any questions. We will not seek any clarifications even.

MADAM SPEAKER: Please come in another form. I will allow.

SRI ASADUDDIN OWAISI: We will not seek any clarifications. Let the Home Minister give statement, Madam.

MADAM SPEAKER: You come in another form. I will allow. Please co-operate with the Chair.

SRI ASADUDDIN OWAISI: We will not ask any questions. Let the Home Minister make a statement.

MADAM SPEAKER: Minister for Home, do you want to say anything?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః మీరు ఏ విధంగా డిసైడ్ చేస్తే ఆ విధంగా ఏ ఫార్మ్‌లో రమ్మంటే ఆ ఫార్మ్‌లో చెప్పడానికి రెడి.

SRI NOMULA NARASIMHAIAH: Madam, we have given adjournment motion. it is an important issue.

MADAM SPEAKER: Please come in another form. I will allow. మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి, తప్పకుండా అలా చేస్తాను.

SRI NOMULA NARASIMHIAH: Madam Speaker, రాత్రి ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా చూస్తే ఇది ఎంత అన్యాయమో తెలిసింది. ఇంత దయనీయమయిన పరిస్థితి ఏమిటి? అనేకసార్లు చెప్పాము. What steps they are going to take? It does not belong to CPI Party or any other Party. ఇదేనా వారి నాలెడ్జ్ సొసైటి? నాలెడ్జ్ సొసైటీ అంటారు. చదువు కోసం అంటారు. ఈ విధంగా ఉంటే ఏ మాత్రమూ స్పందన లేదు. పోలీసులకు తెలుసు, అందరికి తెలుసు. ప్రిన్సిపాలే చెబుతున్న పరిస్థితి ఉంది. ఇంత అన్యాయమా? ఇంత దయనీయమయిన పరిస్థితా? హోమ్ మినిస్టర్‌గారిని ఏదో ఒక మాట

చెప్పమనండి.  ఏ స్టెప్స్ తీసుకుంటున్నారో చెప్పమనండి.  ఇది సభ్యసమాజం తలవంచుకునేది.   ఇది సిపిఐయం పార్టీకి చెందింది కాదు.  నాలెడ్జ్ సొసైటీనా?

MADAM SPEAKER: Please come in another form.

SRI NOMULA NARASIMHAIAH: Let the Home Minister say. ఇంకొక ఫార్మ్‌లో రావడం కాదు.  కనీసం హోమ్ మినిస్టర్‌గారు రియాక్ట్ కావాలి.

MADAM SPEAKER: Please come in another form.

శ్రీ నోముల నర్సింహయ్య: వారిని చెప్పమనండి....

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: రేపు పెట్టినా ఫరవాలేదు.  మీరు ఏ విధంగా చెబితే ఆ విధంగా చేస్తాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## నాగార్జున సాగర్ కాలువల ఆధునికీకరణ

ప్రశ్న నెం:47 (4192)

సర్వశ్రీ గద్దె బాబురావు(చీపురుపల్లి), ఆర్.పి. భంజ్‌దేవ్(సాలూరు) –గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ)  నాగార్జునసాగర్ కాలువను ఆధునీకరించడానికి రు.1500 కోట్లు ఆర్థిక సహాయం అందించవలసిందిగా ప్రభుత్వం ప్రపంచ బ్యాంకును కోరిన విషయం వాస్తవమేనా?

ఆ)  సక్రమంగా నిర్వహించకపోవడంవలన  నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ క్రింద చిన్న, పెద్ద కాలువలకు తరచు గండ్లు పడుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ)  కేంద్ర ప్రభుత్వం అవసరవయిన నిధులు మంజూరు చేసిందా?

ఈ)  లేనట్లయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి : ( శ్రీ కడియం శ్రీహరి )**

అ .    విదేశీ సహాయం పొందే అవకాశాలను అన్వేషించడం జరుగుతున్నది .

ఆ.    అవునండీ .  21 న ప్రధాన బ్రాంచి కాలువపై  కొన్ని నిర్మాణాలు బలహీనదశలో ఉన్నాయి .  ఎడమ ప్రధాన కాలువపైన కొన్ని రీచ్‌లలోని గట్లకు గండ్లు పడడానికి  అవకాశం ఉంది .  ఫలితంగా నీటి  క్రమబద్ధీకరణకు  తరచు  అంతరాయం  ఏర్పడింది .  1998-99 నుండి  ఎ పి ఇ ఆర్ పి  క్రింద కాలువవ్యవస్థపై  2002 జనవరి  వరకు   కనీస  పునరావాసం, ఆపరేషన్, నిర్వహణల కోసం రు . 91 . 73 కోట్ల మొత్తాన్ని ఖర్చు  చేయడమయింది .

ఇ.    లేదండీ .

ఈ.	2002-2003 లో అవసరమైన మరమ్మతు పనులు నిర్వహించడానికి, ఎ పి ఇ ఆర్ పి, కనీస పునరావాసం క్రింద నాగార్జున సాగరు ప్రాజెక్టుకు రు 20 . 20 కోట్ల మొత్తాన్ని ప్రత్యేకించడమయింది . నాగార్జునసాగరు ప్రాజెక్టు వ్యవస్థపై నిర్మాణాల వైఫల్యం నాటిపై తీసుకోవలసిన నివారణచర్యలను సమగ్రంగా పరిశీలించడానికి ప్రభుత్వం ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నది . ఈ వ్యవస్థకు అదనంగా నిధులను సమకూర్చడం ద్వారా అన్ని పునరావాస పనులను చేపట్టాలని కూడా కార్యక్రమాన్ని రూపొందించడమయింది .

శ్రీ గద్దె బాబూరావు : ఇది చాలా ముఖ్యమయిన ప్రశ్న. తమద్వారా అడిగేదేమంటే, ఈ నాగార్జునసాగర్ మేజర్, మైనర్ కాలువల ఆధునికీకరణ కోసం రు.1,500 కోట్లు ప్రపంచ బ్యాంకును అడిగిన మాట వాస్తవమా అనేది మొదటి ప్రశ్న. దానికి మంత్రిగారు అన్వేషించడం జరుగుతున్నదని అన్నారు. ప్రపంచబ్యాంక్ టీమ్ ఒకటి ఈ కాలువల ఆధునికీకరణకోసం వచ్చి విజిట్ చేసిన మాట వాస్తవమా? ఈ నాగార్జునసాగర్ క్రింద ముఖ్యంగా నల్గొండ, ఖమ్మం, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 20 లక్షల ఎకరాలు సాగు అవుతోంది. దీనిలో మేజర్, మైనర్ కాలువలు కొంత బలహీనంగా ఉండి గండ్లు పడడానికి అవకాశం ఉందని చెప్పడం జరిగింది. ప్రపంచబ్యాంక్‌వారు కేవలం ఈ కాలువల మరమ్మత్తు కోసం రు.1,500 కోట్లు పెట్టిన మాట వాస్తవమా, ఇంకా ఇతర కార్యక్రమాలకు కూడా ఈ డబ్బు ఉందా? ఈ ప్రపంచబ్యాంక్‌వారు దీని గురించి ఏరియల్ సర్వే చేశారని తెలిసింది. మంత్రిగారి కోఆర్డినేషన్‌తో ఈ టీమ్ విజిట్ చేసి ఏరియల్ సర్వే చేయడం జరిగిందనేది ఎంత వరకు వాస్తవం . ఎప్పటిలోగా దీనిని ఒక దశకు తీసుకువస్తారు? ఎప్పటిలోగా నిధులు వస్తాయి?

శ్రీ కడియం శ్రీహరి: ప్రపంచబ్యాంక్ బృందంవారు ఫండింగ్ చేసిన ప్రాజెక్ట్స్ పని తీరు ఏ విధంగా ఉంది, ప్రొగ్రెస్ ఆఫ్ ప్రొగ్రామ్స్ చూడడానికి వచ్చారు. ఆ సంధర్భంగా మన ప్రాజెక్ట్స్, వాటర్ మేనేజ్‌మెంట్ ఆక్టివిటీస్ మేము వారికి చూపించాము. అందులో ప్రధానంగా ధవళేశ్వరం బ్యారేజ్, దాని క్రిందవాటర్ యూజర్స్‌అసోసియేషన్, అదే విధంగా ప్రకాశం బ్యారేజ్, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌కి సంబంధించి చూపడం జరిగింది. ప్రత్యేకించి నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వాటర్ మేనేజ్‌మెంట్‌కి సంబంధించి వారు శ్రద్ధ చూపించారు. వాటర్ మేనేజ్‌మెంట్ ఎఫెక్టివ్‌గా చేయాలంటే కెనాల్స్ మాడ్రనైజేషన్, రివర్స్ మాడ్రనైజేషన్ చేయవలసిన అవసరం ఉంది. వారి దృష్టికి తేవడం జరిగింది. వాస్తవంగా కెనాల్స్ మాడ్రనైజేషన్‌కి , వాటర్ మేనేజ్‌మెంట్ ఆక్టివిటీస్‌కి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ చేయడానికి వారు ముందుకు వచ్చారని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.
ఉ.8.40

శ్రీ డి. ఉమామహేశ్వరావు(నందిగామ):-అధ్యక్షా, నాగార్జునసాగర్ కాలువ మూడు వందల కిలో మీటర్ల దూరంలో ఉన్న నా నియోజకవర్గం నందిగామ లోని చిట్టచివర భూముల్లో 1978-82 మధ్యకాలంలో డ్యామ్ దగ్గర నుండి పాలేరు వరకు నాప రాళ్లతో స్లాబ్ నిర్మించడంలో జరిగిన అవకతవకల వల్ల ఆలేరు రిజర్వాయర్‌కు నీరు రాకపోవడం జరిగింది. దీని వల్ల థర్డ్ జోన్‌లో ఉన్న ఖమ్మం, కృష్ణా జిల్లాల్లో లక్షలాది ఎకరాల్లోని రైతాంగం, కోట్లాది రూపాయల పెట్టుబడి పెట్టి కళ్లనీళ్ల పర్యంతం ఔతున్నారు. నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేసినందుకు మంత్రి గార్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ నిపుణుల సంఘానికి ఎటువంటి గైడ్‌లైన్స్ ఇస్తున్నారు. కాంట్రాక్టర్ల అవినీతి, నిర్లక్ష్యానికి గాను అధికార్ల ఉదాసీనతే కారణం. వీరిపై ఏమేమి చర్యలు తీసుకొంటున్నారు. జూన్, జూలై మాసాల్లో నీరు ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. ఈ 5 మాసాల్లో పూర్తి డబ్బుని రిలీజ్ చేస్తారా? కాలువ రిపేర్స్ పూర్తి అవుతాయా? రైతాంగాన్ని ఎట్లా ఆదుకొంటారు. కాంట్రాక్టర్లపై అధికార్లపై ఎటువంటి చర్యలు తీసుకొని రైతాంగాన్ని ఆదుకొంటారని అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు):- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ, An Expert Committee has been constituted by the Government అన్నారు. నాకు తెలిసినంత వరకు కోట్ల విజయభాస్కరరెడ్డి గారు

ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు, నాగార్జునసాగర్ కెనాల్ మోడ్రనైజేషన్ పై ఒక కమిటిని నియమించారు. ఆ కమిటి రిపోర్టు ఇవ్వడం జరిగింది. అది వాస్తవమా? కాదా? ఆ రిపోర్టు ఎక్కడ ఉంది. ఇప్పుడు ఇచ్చిన ఎక్స్‌పర్ట్స్ కమిటి చేసిన దానికి దీనికి డిఫరెన్స్ ఉందా ? ఆల్‌మట్టి డ్యామ్ వచ్చిన తరువాత, నాగార్జున సాగర్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఈ పరిస్థితికి తోడు, మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా హైడల్ ప్రాజక్టుల వల్ల ఆయకట్టు దెబ్బతింటోందని స్థానిక ఆయకట్టు దారుల ఫీలింగ్ ఉంది. అది నిజం కాదా ? చెప్పండి. అది నిజమైతే ఆయకట్టు దారుల ఇంట్రస్ట్ కాపాడడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంది. నాగార్జునసాగర్ రైట్ బ్రాంచ్ క్రింద ఉన్న చంద్రవంక అక్విడెక్ట్‌కి, ప్రతిసంవత్సం మంచి పీక్ సీజనులో బ్రీచెస్ పడడం వల్ల ఇబందులేర్పడుతున్నాయి. ఈ విషయాన్ని మేము ప్రతి డి.డి.ఆర్.సి. మీటింగ్‌లోను, అవకాశం లభించినప్పుడు శాసనసభలోనూ చెపుతున్నాము. చంద్రవంక అక్విడెక్ట్‌కి ఒక కి.మీ అటు, ఒక కి.మీ ఇటు కంప్లీట్‌గా బండ్స్ రీపేర్ చేయాల్సిన అవసరం ఉంది. దీనికి సంబంధించి ఎంతవరకు చర్యలు తీసుకొన్నారు. చర్యలు తీసుకోకపోతే మీరు తీసుకొంటారా? లైనింగ్ చేస్తారా ? మా నియోజకవర్గంలో పల్లేరువాగు ఉంది. అది 360 రోజులు పారుతుంది. ఈ పెల్లేరువాగుని తీసుకువచ్చి బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్‌తో కలిపే ప్రపోజల్ ఉందా. ఈవిధంగా కలిపితే, రెండు మండలాలకు నాగార్జునసాగర్ ఆయకట్టు ద్వారా అక్కడున్న రైతాంగం సేవ్ అయ్యే పరిస్థితి ఉంది. ఈ ప్రపోజల్ ప్రభుత్వం దగ్గర ఉందా ?

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, మంత్రి గారు క్రొత్తగా మంత్రిత్వ శాఖను చేపట్టారు. సూర్యోదయమైనా ఆగుతుందేమో కానీ, ఈ బ్రీచెస్ మాత్రం ఆగడం లేదు. నీరు వృధా అవుతోంది. సీపేజీ వల్ల వాటర్ పోతోంది. ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తెస్తామని అన్నారు. (బి) ప్రశ్నకు సంబంధించి రూ.91.73 కోట్లు ఖర్చు చేయడమైందని అన్నారు. దీనికి సంబంధించి రూ.20.20 లక్షలు మాత్రమే వచ్చినట్లు నేను అనుకొంటున్నాను. సీపేజీ వల్ల, ఇతర వేస్టేజీ వల్ల వాటర్ దుర్వినియోగం అవుతుంటే, మీరు మీటర్స్ లేకపోవడం వల్లని అనుకొంటున్నారు. అది వాస్తవం కాదు. దీనిని లైనింగ్ చేయకపోవడం వల్ల నీరు వృధా అవుతోంది. సాంకేతిక లోపం వల్ల రెండు మూడు సార్లు తెగిపోయింది. రావాల్సిన 91 కోట్ల రూపాయల పైచిలుకు సొమ్ము ఎందుకు రాలేదు? దీనిని ఎప్పటివరకు పూర్తి చేస్తారు? లైనింగ్ కోసం శాశ్వత చర్యలు ఎప్పుడు తీసుకొంటారు? సిమెంటు రాళ్లు వేసినందు వల్ల అవి తెగిపోతున్నాయి. వేమనపల్లి వద్ద జరిగిన పనులను ఒకసారి మీరు వెళ్లి చూడండి, పనుల్లో ఎంత లోపం ఉందో మీకు తెలుస్తుంది. మీ సాంకేతిక నిపుణుల సలహాలు సక్రమంగా లేకపోవడం వల్ల ఈ తప్పుడు పనులు జరుగుతున్నాయి. రైతాంగం నష్టపోతున్నారు. ఈ విషయం ఆలోచించండి. అసలు సొమ్ము రావడానికి వీలుందా ? వస్తే ఎప్పుడు ఖర్చు చేస్తారు?

శ్రీ కొండబాల కోటేశ్వరరావు(మధిర) :- అధ్యక్షా, ఈ సంవత్సరం చాలా ఆలస్యంగా నాగార్జునసాగర్‌లోకి నీరు వచ్చిన విషయం అందరికీ తెలుసు. లేటుగా నీరు రావడం వల్ల, కెనాల్‌లో క్యారీయింగ్ కెపాసిటీ లేకపోవడం వల్ల ఆశించిన రీతిలో చివరి వరకు నీరు పంపించడంలో ప్రభుత్వానికి కష్టమౌతోంది. Inspite of the spontaneous and efficient steps taken to turn out water to the tail-end reaches and the canal flows ఈ స్ట్రక్చర్స్ అన్నీ వీక్‌గా ఉన్నాయి. అవి ఎప్పుడో 31 సంవత్సరాల క్రితం చేసిన స్ట్రక్చర్స్ . నేడు ఎక్కువ మోతాదులో నీటిని కాల్వల ద్వారా తీసుకోవాలంటే అవి ఆగేట్లు లేవు. స్లాబ్ బాగానే ఉంది. కానీ Abutment portion చూస్తే it is too weak. Practically it has to be constituted immediately and action should be taken very soon. ఈ సంవత్సరం ప్రధాన స్ట్రక్చర్స్ ద్వారా పాలేరు ఎగువ, క్రింద భాగములో గండ్లు పడడం వల్ల స్టాండింగ్ క్రాప్స్ పోయాయి. మంత్రి గారు ఎక్స్‌పర్ట్ కమిటి వేస్తామని అన్నారు. నెక్స్ట్ సీజన్ కన్నా this must be a practical thing and expert committee has to be constituted. అందుకని తప్పకుండా కాన్స్టిట్యూట్ చేసి చేయాలి. రూ. 20 కోట్లు ఇస్తామని అంటున్నారు. అది సరిపోదని అనుకొంటున్నాను. ప్రాక్టికల్‌గా ఇంజనీర్స్‌తో మాట్లాడి చేస్తే బాగుంటుంది. 30 శాతం వరకు సీపేజ్ వల్ల, వాటర్ వేస్టుగా వెళుతోంది. 11వేల క్యూసెక్స్ లెఫ్ట్ కెనాల్ లో తీసుకోవాలంటే, 30

శాతం పంట పొలాలకు దీన్ని కలుపుకొని సరిపోతుందంటే, ఇదంతా వేస్ట్‌గా వెళ్లి, చివరకు టేల్ ఎండ్ రీచెస్‌కి రాని పరిస్థితి ఉంది. సోదరుడు ఉమామహేశ్వరరావు చెప్పినట్లు స్లాబ్ నాపరాళ్లతో చేశారు. It is not R.C.C. This is what has been experienced by us today. అందుకని దిగువ భాగం సిమెంటు కాంక్రీట్ చేయాల్సిన అవసరం ఉంది. This will help us. సీపేజీని అరికట్టకపోతే మనం ఎప్పుడూ నీరు తీసుకుపోలేమని తెలియజేస్తున్నాను.

డా. ఎమ్. పెదరత్తయ్య :- అధ్యక్షా, ఈ సిస్టంలో మొత్తం సీపేజీ అయ్యే నీటి శాతం ఎంత? మోడ్రనైజేషన్ ద్వారా ఎంత శాతం సేవ్ అవుతుంది? రైట్ బ్రాంచ్‌లో రిపీటెడ్‌గా పడినచోటే గండ్లు పడుతున్నాయి. పీక్ సీజనులో గండ్లు పడడం వల్ల వారం రోజుల పాటు నీరు రాకపోవడం వల్ల పంటలు పాడౌతున్నాయి. దీనిని ఇంజనీర్లు కంట్రోల్ చేయలేకపోతున్నారు. లోన్స్ ద్వారా వంద కోట్ల రూపాయలు తెచ్చి మోడ్రనైజేషన్ చేస్తే సరైన నాణ్యత లేకుండా జరుగుతాయి. నాణ్యత సరిగా ఉండేట్లు, డబ్బు సద్వినియోగం అయ్యేట్లు, ఏ పర్పస్ కోసమైతే నిధులు తెచ్చామో ఆ పర్పస్ సర్వ్ అయ్యే విధంగా చర్యలు తీసుకొంటారా ?

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, నాగార్జున సాగర్ కెనాల్ సిస్టం పై ఎక్కడైతే స్ట్రక్చర్స్ బలహీనంగా ఉన్నాయో వాటి గురించి రెమెడియల్ చర్యలు సూచించడానికి ఒక ఎక్స్‌పర్ట్ కమిటిని క్రొత్తగా కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. వాటర్ మేనేజ్‌మెంట్ ఎఫెక్టివ్‌గా చేయాలని, సీపేజ్, లీకేజ్ లను, ఎక్సెస్ వాటర్ యూసేజ్‌ని అరికట్టాలన్న ఉద్దేశ్యముతో, ఈ రెండింటిపై సూచించండని ఒక ఎక్స్‌పర్ట్ కమిటిని నియమించడం జరిగింది. గతంలో 1984,1993 సంవత్సరాలలో ఎక్స్‌పర్ట్ కమిటిని కాన్‌స్టిట్యూట్ చేశారు. అలాగే, 1981వ సంవత్సరంలో వన్ మ్యాన్ కమీషన్‌ని కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. ఆ రిపోర్టులన్నీ ఉన్నాయి. వాటిని బేస్ చేసుకొని A.P.E.R.P. లో ఇప్పటి వరకు రూ.91 కోట్లు స్ట్రక్చర్స్ రిపేర్స్ కోసం ఖర్చు చేయడం జరిగింది. ఇప్పుడు కాన్‌స్టిట్యూట్ చేయబడిన ఎక్స్‌పర్ట్స్ టెక్నికల్ కమిటి గతంలో ఇచ్చిన కమిటీల వివరాల్లోకి కూడా వెళ్లి స్వయంగ పర్యవేక్షిస్తారు. వార్ని 31 మార్చ్ 2000 లోపు టోటల్ రిపోర్టు ఇవ్వాలని అన్నాము. కెనాల్ క్లోజ్ చేసిన తరువాత వారిచ్చిన నివేదిక ఆధారముగా చేసుకొని ఎక్కడైతే బ్రీచెస్ ఉన్నాయో వాటిని వెంటనే టేకప్ చేయడానికి 2002-03 బడ్జెటులో రు.20 కోట్లు కేటాయించడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.8.50

అయితే కెనాల్స్ రైట్ మెయిన్ కెనాల్, లెఫ్ట్ మెయిన్ కెనాల్స్ గానీ, డిస్ట్రిబ్యూటరీస్ గాని, బ్రాంచ్ కెనాల్స్‌కు గాని లైనింగ్స్ లేవు. ఎంబాక్‌మెంట్ ఎక్కువగా ఉండటం వల, డీప్‌కట్స్, నాపరాయి వల్ల, స్వీప్ లీకేజ్ జరుగుతున్న మాట వాస్తవం . ఏది ఏమైనా మనం ఈ సిస్టమ్‌ను మోడ్రనైజ్ చేయవలసిన అవసరం వుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ సిస్టం ను మోడ్రనైజ్ చేయడానికి అవసరమైన చర్యలను తీసుకుంటుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## మెట్ట భూములపై భూమి శిస్తు

ప్రశ్న నం . 48(4012)

S/Sri G.Chinna Reddy (Wanaparthy), Sri K.Venkat Reddy(Nalgonda) & Younus Sultan(Khammam) - Will the Hon'ble Member for Revenue be pleased to state:-

a) Whether it is a fact that the Government has abolished land revenue on dry lands,

b) Whether there is any proposal with the Government to empower the Gram Panchayats to collect the land revenue on dry lands.

MINISTER FOR REVENUE (SRI P.ASHOK GAJPATHI RAJU):

a) Yes, Madam.

b) Does not arise.

.

డా. జి. చిన్నా రెడ్డి ః- అధ్యక్షా, " దేవుడు యిచ్చిన భూమికి పన్నేల" అని ఆ నాడు ముఖ్యమంత్రిగా వున్న స్వర్గీయ రామారావు గారు ఈ భూమి శిస్తును తీసి వేశారు. కానీ ఈరోజు పరిస్థితి వేరు. ప్రస్తుత ప్రభుత్వం రెవిన్యూ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయబోతున్నదని గ్రామాలలో రెవెన్యూ రికార్డులు రాసే వారు లేకుండా పోతున్నారని , ఏ రైతు అయితే శిస్తు చేస్తూ వున్నారో ఆ కాస్తుకారు కాలంలో రాయడానికి ఎవరూ లేరన్న ఆవేదన రైతు వ్యక్తం చేస్తున్నాడు. ఒక్క పట్టాదారు పాస్ పుస్తకాలు తప్ప ఈ పొలము అతనిదని చెప్పడానికి సంబంధించిన ఆధారాలు వేరే ఏవీ లేవు. కాబట్టి రెవెన్యూ వ్యవస్థ ఏదయితే రద్దు కాబోతున్నదో దానికి ప్రత్యామ్నాయంగా కాస్తుకారు కాలంలో రాసే ఏర్పాటు చేస్తే రైతుకు ఆ భూమి పై హక్కు వుందని, ఆ భూమి నాదని నాపేరుతో వుందని చెప్పుకోవడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ఆ ఏర్పాట్లు చేయవలసింది కోరుతున్నాను. గౌరవ మంత్రి గారు, అదే విధంగా ముఖ్య మంత్రి గారు హౌస్‌లో వున్నారు. దేవుడు ఇచ్చిన భూమికి పన్నేల అని శిస్తు రద్దు చేసినట్లుగా, దేవుడు ఇచ్చిన నీటికి పన్నేల అని, నీటి మీద శిస్తును రద్దు చేస్తే బాగుంటుందని తమ ద్వారా ముఖ్య మంత్రి గారిని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam, I heard his speech. What is the question then?

డా. జి. చిన్నా రెడ్డి ః- అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు, ఈ మెట్ట పొలాలపైన ప్రభుత్వం శిస్తు రద్దు చేసినది వాస్తవమా అంటే, యస్ అన్నారు. వారు చేశారు . కాదని నేను అనడం లేదు. దాని తరువాత, అదే విధంగా అది ఎందుకు చేశారు అని నేను ఇంట్రడక్షన్ చెప్పాను. దీనిని స్వీప్ లీకేజ్‌లు లేకుండా చూడవలసిందిగా గౌరవ మంత్రి గారిని నేను కోరుతున్నాను. మెట్ట పొలంలో ముఖ్యంగా దేవుడు యిచ్చిన భూమికి శిస్తును ఆనాడు రామారావుగారు పెద్ద మనసుతో తీసి వేశారు.

నీటి తీరువ చూసినట్లయితే ఒకనాడు కేవలం ఎకరాకు రూ. 30 వుండేది. ఈ రోజు అది ఎకరాకు రూ. 200గా పెరిగింది. రైతులపై చాలా భారం పడుతున్నది . నీరు కూడా దేవుడు యిచ్చినదే కనుక దీనిని రద్దు చేసే ప్రతిపాదన ప్రభుత్వానికి వుందా అని అడుగుతున్నాను. మంత్రి గారికి రెవెన్యూ వ్యవస్థలో ఏమవుతున్నదో వారికి బాగా తెలుసు. రెవెన్యూ వ్యవస్థ ఏప్రిల్ 1 వ తేదీ నుంచి ఆర్‌డిఓలు, ఎమ్ఆర్‌ఓలు ఎవరూ వుండరన్న భావన ఈనాడు అందరి ద్వారా వింటున్నాము. గ్రామాలలో విఏఓలు ఈనాడు లేరు. సెక్రటరీలు వున్నారు. సెక్రటరీలు ఇంతవరకూ రెవెన్యూ రికార్డులు అప్పచెప్పలేదు. కాస్తకారు కాలంలో ల్యాండ్ హోల్డింగ్ విషయంగానీ, పహాణీ గానీ రాసే బాధ్యత ఎవరికి ఇస్తున్నారు? రైతు యొక్క పొలం అతని పేరు మీదే వుందని తెలియజేయడము, అతనిని రక్షించవలసిన అవసరం ఎంతయినా వున్నదని మనవి చేస్తూ, ఆ విషయాలను గమనించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, you will have to start coming to our rescue. The answer to question, "Whether it is a fact that the Government has abolished land revenue on dry lands" is "Yes, Madam." Then the answer to the question "Whether there is any proposal with the Government to empower the Gram Panchayats to collect the land revenue on dry lands" is "Does not arise," మనందరికీ తెలుసు. 10-1-1984 తేదీన అబాలిష్ అయింది. మా ప్రభుత్వమే చేసింది. Then on 31.7.1998 cess on dry land was abolished. శిస్తులు కూడా 31-7-1998 డ్రై ల్యాండ్స్ మీదవి కూడా అబాలిష్ అయ్యాయి. మిగతా వేరే ప్రశ్న ఆ రూపంలో వస్తే ఖచ్చితంగా సమాధానం చెపుతాను.

డా. జి. చిన్నా రెడ్డి :- అధ్యక్షా, రెవెన్యూ రికార్డుల విషయంలో నేను అడిగాను. వారు రెవెన్యూ శాఖా మంత్రి గారు. రెవెన్యూ వ్యవస్థ ఏదయితే రద్దు వుందో దానికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని నేను ప్రశ్న వేశాను. రైతు పైన ఒక రూపాయి, రెండు రూపాయలు మీరు శిస్తు వసూలు చేసినా అది పెద్ద భారం కాదు. ల్యాండు అతని పేరు మీద వుందని తెలిపే విధంగా ఆధారాలు వుంటే రైతుకు శాటిస్‌ఫాక్షన్ వుంటుంది. ఈనాడు అతనికి భూమి అతనిది అనడానికి పట్టాదారు పాస్ బుక్స్ తప్ప వేరే ఏవిధమయిన ఆధారం లేదు. కనుక అలాంటి ఏర్పాటు చేయమని వారిని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతి రాజు :- అధ్యక్షా, I did not expect this question from my good friend, Mr.Chinna Reddy Garu. తమరి ఆలోచన స్పష్టంగా వుంటే if you have clarity in writing the question you will get clarity in answer. పెక్యులర్ క్వశ్చన్ కు నేను ఆన్సర్ చేయమంటే ఏమి చేస్తాను.

MADAM SPEAKER: Question No.49 (4291) is postponed at the request of the member.

## అటవీ ఉత్పత్తుల విక్రయంలో అవకతవకలు

ప్రశ్న నం . 50( 3811-డబ్ల్యు )

శ్రీ గుమ్మడి నరసయ్య (ఎల్లందు)- గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) జిసిసిలో చింతపండు, ఇతర అటవీ ఉత్పత్తుల అమ్మకాలలో అనేక అవకతవలు చోటు చేసుకున్న మాట వాస్తవమేనా?

ఆ) అయితే , అందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీమతి ఎమ్. మణి కుమారి )**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గుమ్మడి నరసయ్య :- అధ్యక్షా, నిజంగానే ముందు ప్రశ్న లేనపుడు వెనుక ప్రశ్న ఉత్పన్నం కాదు. ఇప్పటికయినా మంత్రి గారు ఈ గిరిజనుల నుంచి సేకరించే గిరిజన అటవీ ఉత్పత్తులు చింతపండు, కుంకుడు గింజలు, ఇప్పపూవు, ఇప్ప పలుకులు, కానుగ గింజలు, వాటిని ఏ రేటుకు తీసుకుంటున్నారు?, ఎంత రేటు యిస్తున్నారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎమ్.మణి కుమారి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు నరసయ్యగారు ప్రశ్నించారు. చీపురు రూ. 15 లకు తీసుకుంటున్నాము. అటవీ ఉత్పత్తులు కె.జి ఒకటికి రూ. 6, అలాగే కరక్కాయ వంటి ఇతర అటవీ ఉత్పత్తులకు వాటికి సంబంధించిన విధంగా రేట్లను యిస్తున్నాము. రూ.5, 6, 7 చొప్పున తీసుకొనడం జరుగుతున్నదని తెలియజేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నరసయ్య :- మేడమ్, మినిష్టరు గారు రూ. 6,7,8 చొప్పున తీసుకుంటున్నాము అన్నారు. బయట మార్కెటులో వీటి రేట్లు ఎలా వున్నాయి? ఆ రేట్ల ప్రకారం చూస్తే యిప్పుడు గిరిజనులకు యిచ్చే రేటు ఎంత తేడా వుందో గమనించాలి. బయట చింతపండు రూ.25 లేక 30 వుంది. అలాగే కుంకుడు గింజలు బయట రూ. 20 లేక రూ. 25 వున్నాయి. చీపురు ఒక కెజి అని చెప్పారో లేక చిన్న కట్ట అని చెప్పారో గానీ , చిన్న కట్ట రూ. 2 తీసుకుంటున్నారు. దానిని రూ. 6 లేక 7 లకు అమ్ముతున్నారు. ఈ విధమయిన తేడాలు చూసినట్లయితే గిరిజనులు దగాకు గురి అవుతున్నారని తెలుస్తున్నది. ఇది చాలాబాధాకరమయిన విషయం . అందువల్ల ఈ విషయాన్ని మంత్రి గారిని మేము అడిగాము. అవకతవకలు జరుగుతున్నాయా అని అడిగితే వారు జరగడం లేదంటున్నారు. కనుక ఈ విషయాలపై మాకు సమాధానం కావాలి.

శ్రీ ఎస్. విజయ రామరాజు(నాగూరు) :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు అమ్మకాల మీద అవకతవకలు జరగలేదని చాలా బ్లంట్‌గా చెప్పారు. అందుకు చాలా విచారిస్తున్నాను. ఎందుకంటే గత సంవత్సరం పార్వతీపురం ఏజన్సీ ఏరియా గురించి మీ అందరికీ గుర్తు వుండే వుంటుంది. అంటే 1979 లో నక్సలైట్స్ మూవ్‌మెంట్ అక్కడే ప్రతిధ్వనించింది. అక్కడ గిరిజనులు చింతపండు , ఎమ్ఎఫ్‌సి వస్తువులు అమ్మితే దాదాపు లక్షలాది రూపాయలు ఫైనాన్స్ క్రైసిస్‌వల్లనో లేక ఇతర కారణాల వల్లనో వాళ్లను అక్కడ బకాయిలు చెల్లించకుండా ఇప్పటి వరకూ త్రిప్పుతున్నారు.
ఉ.9.00

లక్షలాది రూపాయాల అటవి ఉత్పత్తులు కొన్నారు. ఇప్పటి దాకా మూల్యం చెల్లించలేదు. వాళ్లు నిరాశ నిస్పృహతో కొట్లాడుతున్నారు. మళ్లీ నక్సలైట్సు మూమెంట్సులో చేరడం మినహా మరొక గత్యంతరం లేదని అనుకుంటున్నారు. దయచేసి ప్రభుత్వం కళ్లు తెరచి గిరిజన కార్పొరేషన్ ద్వారా లక్షాలాది రూపాయలు బకాయిలు ఉన్నాయే వాటిని ఇప్పించడానికి మంత్రిగారు ఏమైనా చర్య తీసుకుంటారా?

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, అటవి ఉత్పత్తుల సేకరణ ప్రధానంగా గిరిజనులు సేకరిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అటవి ఉత్పత్తులు చింతపండు, తేనే, జిగురు, ఇప్పపువ్వు, ఇప్పబద్ద, అట్లానే దాదాపు 25, 26 వస్తువులను గిరిజనులు సేకరిస్తున్నారు. ప్రభుత్వం జి.సి.సి ద్వారా కొనుగోలుచేసే వాటికి రేట్లు ఏమాత్రం రావడం లేదు. ఆదివాసులు అన్నెం పున్నెం ఎరుగనటువంటి వారు కనీస మద్దతు ధర లేని పరిస్థితి ఇవ్వాళ ఉన్నది. ఇప్పపువ్వు గత 5,6 సంవత్సరాలనుంచి 6 రూపాయలు ఉన్నది బయట 10 రూపాయలకు అమ్ముతున్నారు. ఇప్పబద్ద 6 1/2 రూపాయలు బయట 15, 20 రూపాయలకు అమ్ముతున్నారు. చింతపండు 6,8 రూపాయలకు కొం టున్నామని మంత్రిగారు చెప్పారు. నేను ఉదయం వచ్చే టప్పుడు కనుకొన్నాను బయట ఈ రోజు 20, 25 రూపాయలకు అమ్ముతున్నారు. జిసిసి మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్టు అటవి ముద్దుబిడ్డలను దోపిడి చేస్తుంది. వాళ్లకి ఎండా కాలంలో మొత్తం గ్రాసం వస్తుంది. వాళ్లు సేకరించే అటవి ఉత్పత్తులను ఇంత తక్కువ ధరకు సేకరించడం ద్వారా వాళ్ల జీవనాధార పరిస్థితి మొత్తం అస్తవ్యస్తం అయ్యే పరిస్థితి వుంది. వాళ్లు కొండల్లో,

గుట్టల్లో, చెట్లల్లో , పుట్టల్లో తీసేటటువంటి తేనె గత 3,4 సంవత్సరాల నుంచి 40 రూపాయలు వున్నది. ఇవాళ బయట 100 రూపాయలు అమ్ముతున్నారు.

శ్రీమతి ఎం .మణికుమారి:అధ్యక్షా, చింతపండు టెండర్ల ద్వారా, ఆక్షన్ ద్వారా మార్కెటు చేయడం జరుగుతోంది . గమ్‌రాయి 72 రూపాయలు 84 పైసలకు కొనడం జరుగుతోంది కరక్కాయలు 5 రూపాయలు 5 పైసలకు చొప్పున కొంటున్నాము. ఇప్పగింజలు 610 పైసలు, ఇప్పపువ్వు 479 పైసలకు కొనడం జరుగుతోంది. చింతపండు కొనుగోలు చేసి డబ్బు ఇవ్వలేదని గౌరవ సభ్యులు అన్నారు. డబ్బు ఇచ్చే తీసుకోవడం జరిగింది. చింతపండు పిక్కతో వుంటే 6 రూపాయలకు పిక్క తీసివుంటే 9 రూపాయల చొప్పున మేము కొన డం జరుగుతుందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు: అధ్యక్షా, గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ ఏరియలో వివిధ సంతల్లో కొనుగోలు చేసిన చింతపండుకు లక్షలాది రూపాయలు బకాయిలు ఈ రోజు వరకు చెల్లించలేదు. దాని మీద చెల్లించామని మంత్రిగారు విరుద్ధంగా స్టేటుమెంటు ఇచ్చారు. సభను తప్పుదోవ పట్టించడం జరుగుతోంది.

శ్రీమతి ఎం .మణికుమారి: అధ్యక్షా, లక్షా 46 వేల క్వింటాళ్ల చింతపండు మేము తీసుకోవడం జరిగింది. పిక్క తీసిన చింతపండు 12,683 క్వింటాళ్లు తీసుకోవడం జరిగింది. మొత్తం డబ్బు ఇచ్చే తీసుకోవడం జరిగింది. ఎక్కడ అవకతవకలు జరగలేదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పనకు పథకాలు

ప్రశ్న నెం . 51(3860)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)- గౌరవనీయులైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఉపాధి కల్పన, డ్వాక్రా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి అవకాశాల కల్పనకోసం ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?
ఆ) గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పన కోసం అమలు చేస్తున్న ప్రత్యేక పథకాలు ఏమిటి?
ఇ) ఆ పథకాల ద్వారా యువజనులు, మహిళలు ఎంత మేరకు లబ్ది పొందుతున్నారు

**ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, ఉపాధి కల్పన, డ్వాక్రా శాఖ మంత్రి( శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి)**

అ) వివిధ శాఖలు అమలు పరుస్తున్నట్టి వివిధ స్వయం ఉపాధి పథకాల క్రింద 2001చి2002 సంవత్సరంలో 3,48,417 మంది లబ్దిదారులు ప్రయోజనం పొందగలరు.
ఆ) 2002-2003 సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనలో నైపుణ్యాలను పెంచడానికి రూ.5 కోట్లు కేటాయించడమయింది.
ఇ) 50 లక్షల మహిళలతోగల 4.21 లక్షల మహిళా స్వయం సహాయక గ్రూపులకుగాను ఎస్.హెచ్.జి, నాబార్డు కార్యక్రమం క్రింద 2.5 లక్షల గ్రూపులకు రూ.486.78 కోట్ల సహాయాన్ని అందించడమయింది. డ్వాక్రా పథకం క్రింద రూ.141.24 కోట్లను ఖర్చు చేయడమయింది రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్ పథకం క్రింద రూ.118, కోట్లను అందివ్వడమయింది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి:అధ్యక్షా, మీద్వారా మూడు స్పెసిఫిక్ ప్రశ్నలు అడుగుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజల ఉపాధి కోసం ఎస్.జి.ఎస్.వై. సంపూర్ణ గ్రామ స్వరాజ్య యోజన పథకాన్ని అమలు చేశారా? ఈ పథకం కోసం 2,3

సంవత్సరాల నుంచి 40 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా అంతే మొత్తాన్ని కేటాయించారు. ఈ మొత్తాన్ని పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? నేను అడుగుతున్నాను. నా సలహా దీనిని కనీసం 10 కోట్ల రూపాయలు పెంచితే మరికొంతమంద లబ్దిదారులకు అవకాశం దొరుకుతుంది. ఈ 10 కోట్ల రూపాయలు పెంచడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా? ఎస్.జిఎస్.వై. క్రింద 40 కోట్ల రూపాయలు కేటాయిస్తే అందులో 10 శాతం అంటే 4 కోట్ల రూపాయలు ట్రైనింగ్‌కు ఇచ్చారు. ఇంకొక 10 శాతం అంటే 4 కోట్ల రూపాయలు రివాల్వింగ్ ఫండ్ క్రింద ఇచ్చారు, ఇంకొక 20 శాతం అంటే 8 కోట్ల రూపాయలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రింద ఖర్చు పెట్టారు. మిగిలిన 24 కోట్ల రూపాయలు మాత్రమే సబ్సిడీ రూపంలో అందచేస్తున్నాము. మరి ఈ సబ్సిడీ పెంచేదానికి అవకాశం ఏదైనా వున్నదా? డ్వాక్రా మహిళలకోసం మూడు సంవత్సరాల నుంచి 44కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కేవలం 15 కోట్లరూపాయల మాత్రమే కేటాయించారు. 15 కోట్ల రూపాయలు అంటే హైద్రాబాదు అర్బన్ జిల్లా మినహా 22 జిల్లాలకు కేవలం 68 లక్షల రూపాయలు చొప్పున వస్తుంది. ఇది మహిళలకు పెద్ద పీటా అని మీ ద్వారా అడుగుతున్నాను. పేదరికం నిర్మూలన అనేది గ్రామీణ ప్రజల ఉపాధికోసం ప్రపంచ బ్యాంకు నుంచి 750 కోట్ల రూపాయలు....

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, మనకు క్వశ్చన్ అవర్ గంట టైము వుంటుంది. రామకృష్ణారెడ్డిగారు యాక్టరు. ఆయన డైలాగు డెలివరీ, మాడ్యూల్,యాక్షన్ ఇవి అన్నీ చూస్తే క్వశ్చన్ టైము అంతా అయిపోతుంది. స్ట్రైట్ క్వశ్చన్ వేస్తే మనం క్వొశ్చన్స్ అన్నీ టైము లోపల పూర్తి చేసుకోవచ్చు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, నేను బయట యాక్షన్ చేశాను కాని వారు మాత్రం నాకు మంచి డైరక్షన్ ఇస్తున్నారు. మొదటి ఫేజ్‌లో 750 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తీసుకున్నాము. శ్రీకాకుళం, విజయనగరం, అనంతపురం, చిత్తూరు, మహబూబ్‌నగర్ అదిలాబాదు, ఈ 6 జిల్లాలో750 కోట్ల రూపాయలతో కొన్ని పథకాలు అమలు చేస్తున్నాము.
ఉ.9.10

రెండు ఫేజెస్‌లో రూ.2,500 కోట్లు వరల్డ్‌బ్యాంక్‌నుండి తెస్తున్నామని చెప్పారు. ఇందులో గ్రామీణ ప్రజల ఉపాధి కోసం ఎంతమొత్తం కేటాయిస్తున్నారు? ఇందుకోసం ఏయే ప్రణాళికలు రూపొందిస్తున్నారు? మా జిల్లాకు సంబంధించిన ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. కర్నూలు జిల్లాలోని కోయిలకుంట్ల, పాణ్యం నియోజకవర్గాల పరిధిలో నాపరాయిగనులు, ఆంధ్రరాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నాపరాయి పరిశ్రమలు చాలా ఉన్నాయి. ఆ ప్రాంతంలోని నిరుపేద యువతకు ఉపాధి కల్పించే ప్రయత్నాలు ఏమైనా చేస్తారా? గ్రామీణ ప్రాంత యువతకు, మహిళలకు సరైన మార్గదర్శకత్వం, శిక్షణ, అవగాహన కల్పించేవిధంగా వచ్చే కాలంలో ప్రభుత్వం ఏయే స్కీమ్స్ అమలుచేయబోతోందో తెలియచెప్పండి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, కొన్ని ప్రశ్నలకు వారే సమాధానం చెప్పారు. డి.పి.ఎ.పి. క్రింద ఎంత ఉంది, ఎంత వస్తుంది, మరలా సెకండ్ ఫేజ్‌లో ఎంత ఇవ్వబోతున్నామనేదానికి వారే సమాధానం చెప్పారు. కష్టపడి పనిచేసుకుంటాము, మాకు బ్రతుకుతెరువు చూపించమనే గ్రామీణ ప్రాంత యువకులు, మహిళలను తల తాకట్టుపెట్టి అయినా ఆదుకోవాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. దీనిని ఒక ప్రధాన అంశంగా భావించిన విషయాన్ని తమకు తెలియచేస్తున్నాను. ఎస్.జి.ఎస్.వై.లో రూ.40 కోట్లు విలువచేసే ట్రైనింగ్ కాంపొనెంట్, రివాల్వింగ్ కాంపొనెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కాంపొనెంట్‌లు ఉన్నాయి. అవి ఇంకా పెంచే ఆలోచన ఏమైనా ఉన్నదా అని గౌరవసభ్యులు అడిగారు. 10వ ప్లాన్‌లో ప్లానింగ్ కమిషన్‌నుండి వచ్చిన నిధులు, గైడ్‌లైన్స్ ప్రకారం అమలుచేయాలి.

డ్వాక్రా గ్రూప్సకు సంబంధించి గడచిన బడ్జెట్‌లలో మూడు సంవత్సరాల్లో రూ.44 కోట్లు ఖర్చుచేశాము. వచ్చే సంవత్సరానికై పెట్టిన రూ.15 కోట్ల ప్రపోజల్ తక్కువ, పెంచమని గౌరవసభ్యులు చెప్పారు. తప్పకుండా పెంచుతాము. డ్వాక్రాకు సంబంధించి బడ్జెట్‌లోగాని, వరల్డ్‌బ్యాంక్ నిధులుగాని, డి.పి.ఎ.పి. నిధులుగాని ఎక్కువ కేటాయిస్తామని తెలియచేస్తున్నాను. పావర్టీ ఇనిషియేషన్ ప్రోగ్రామ్ ''వెలుగు'' క్రింద ఆరు జిల్లాల్లో రూ.580 కోట్లు శాంక్షన్ ఇచ్చాము. డి.పి.ఎ.పి. ప్రోగ్రామ్ క్రింద ఆరు జిల్లాల్లోనే కాకుండా మరొక 16 జిల్లాల్లో రూ.20,000 కోట్లు అడిగాము. వరల్డ్‌బ్యాంక్‌వారు సూత్రప్రాయంగా అంగీకరించారు. గౌరవసభ్యులు అడిగిన ప్రశ్న కూడా సమంజసంగానే ఉన్నది. గ్రామీణ ప్రాంతాల్లో డబ్బు ఖర్చుపెడుతున్నాము కాబట్టి ఆ డబ్బులో మహిళలకు ఏమైనా కేటాయిస్తారా అని అడిగారు. తప్పకుండా కేటాయిస్తాము. ఇండివిడ్యువల్ కాంపొనెంట్, గ్రూప్ కాంపొనెంట్, కమ్యూనిటి కాంపొనెంట్‌లు మూడు ఉన్నాయి. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్సనుండి ఇవ్వటానికి అవకాశం ఉన్నది. దళితులకు, గిరిజనులకు, వెనుకబడిన వర్గాలకు, నిరుపేదలకు మరియు below the poverty line వారికి సంబంధించిన కార్యక్రమాలు ఏవిధంగా చేయాలో ఆలోచించాము. Convergence of programmes చేస్తున్నాము. S.G.S.Y., P.M.R.Y., C.M.E.Y., Khadi Village Industries, Scheduled Castes Finance Corporation, B.C. Finance Corporation, Minority Finance Corporation ఇవన్నీ ఉన్నాయి. Moreover, Banks are permanent artists. వారందరూ బ్యాంక్స్ చుట్టూ, ఎమ్.డి.ఓ. ఆఫీసులచుట్టూ తిరగలేరు. అందువలనే convergence of all programmes తీసుకుంటున్నాము.

అన్ని పథకాలను ఒక త్రాటిక్రిందకు తీసుకువచ్చి బెనిఫిషరీస్‌ను ఐడెంటిఫై చేసి వారికి సహాయం అందించటం జరుగుతుంది. మల్టీ పర్పస్ హౌస్‌హోల్డ్ సర్వేలో below the poverty line peopleను ఐడెంటిఫై చేశాము, లిస్ట్ ఉంది. ఎమ్.డి.ఓ., గ్రామ కార్యదర్శి మొదలైన వారందరూ కూర్చుని ఎవరికి ముందు ఇవ్వాలి, ఎవరికి తరువాత ఇవ్వాలనేది నిర్ణయించటం జరుగుతుంది. ఈ విషయమై ఒక వర్క్‌షాప్‌ను 10.30కు ఎమ్.సి.ఆర్. ఇన్‌స్టిట్యూట్‌లో కండక్ట్ చేస్తున్నాము. జిల్లాల్లో అధికారులందరూ చర్చలు జరుపుతున్నారు. లబ్దిపొందిన వారే మరొకసారి లబ్దిపొందకుండా చేయటానికి కూడా ఇందులో అవకాశం ఉన్నది. రాజకీయ జోక్యం ఏవిధంగానూ లేకుండా పేదలను గుర్తించి వారికి ఉపాధి కల్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం వినూత్నమైన చర్యలు తీసుకుంటుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## డిగ్రీ కళాశాలలనుండి జూనియర్ కళాశాలను వేరుచేయుట

ప్రశ్న నెం.52 (4179)

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం) - గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖామంత్రిగారు, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని కొన్ని డిగ్రీ కళాశాలలను డిగ్రీ, జూనియర్ కళాశాలలుగా వేరు చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) డిగ్రీ కళాశాలలనుండి వేరు చేయబడిన జూనియర్ కళాశాలలకు భవనాలులేని విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?
ఇ) ప్రభుత్వం ఆ జూనియర్ కళాశాలలకు భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తున్నదా?

**ఉన్నత విద్యాశాఖామంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు):**

అ) అవునండీ. 40 ప్రభుత్వ కాంపోజిట్ డిగ్రీ కళాశాలలను డిగ్రీ, జూనియర్ కళాశాలలుగా వేరుపరచడమైనది.

ఆ) లేదండీ. ఆ 40 జూనియర్ కళాశాలల్లో 30 జూనియర్ కళాశాలలు ప్రస్తుతమున్న భవనాలలో షిఫ్టు పద్ధతిపైన, 10 జూనియర్ కళాశాలలు ఒకే కాలంలో పనిచేస్తున్నాయి.
ఇ) ఆ జూనియర్ కళాశాల భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించే విషయాన్ని వచ్చే సంవత్సరం పరిశీలించడమవుతుంది.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ: అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో 40 ప్రభుత్వ కాంపోజిట్ డిగ్రీ కళాశాలలు జూనియర్ కళాశాలలుగా మార్చటం జరిగిందని చెప్పారు. ఇది అడ్మినిస్ట్రేటివ్‌పరంగా చాలా మంచి చర్య. అదేవిధంగా స్టాఫ్ స్ట్రక్చర్ బాగా డెవలప్ అయినది. స్టూడెంట్స్ బాగా ఎట్రాక్ట్ అవుతున్నారు. 40 జూనియర్ కళాశాలల్లో 10 జూనియర్ కళాశాలలకు ఎకామడేషన్ ఉండి ఉండవచ్చు. అదే సందర్భంలో 30 జూనియర్ కళాశాలలకు ఎకామడేషన్ లేకపోవటంవల్ల అవి షిఫ్ట్ సిస్టమ్‌లో నడుస్తున్నాయి. జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో విమెన్స్ కాలేజ్, డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. దానిని ఈనాడు ఈ విధానంలో సెపరేట్ చేయటం జరిగింది. హెడ్‌క్వార్టర్స్ అవటంవలన అన్ని ఎగ్జామినేషన్స్ అక్కడే జరుగుతున్నాయి. పేపర్స్ దిద్దటం కూడా అక్కడే జరుగుతున్నాయి. షిఫ్ట్ సిస్టమ్‌లో జూనియర్ కళాశాలలు పనిచేయటం చాలా కష్టంగా ఉంది. అడ్మినిస్ట్రేషన్ తప్పిదాలవలన జూనియర్ కళాశాలలు చాలా సఫర్ అవుతున్నాయి. మంత్రిగారు సమాధానంలో 2002-03 సంవత్సరంలో కళాశాలలకు భవనాలు నిర్మిస్తామని చెబుతున్నారు. జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఉంటున్నటువంటి జూనియర్ కళాశాలలకు ఎకామ్‌డేషన్ ఇస్తారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు: అధ్యక్షా, ఈసారి బడ్జెట్ ప్రతిపాదనల్లో జూనియర్ కళాశాలల భవనాల నిర్మాణం కోసం రూ.27 కోట్లు ప్రతిపాదించటమైనది. బడ్జెట్ ఆమోదం తరువాత తప్పకుండా కళాశాలల నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటాము. శ్రీకాకుళంకు సంబంధించి, డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్నటువంటి కళాశాలల భవన నిర్మాణం కొరకు కూడా ప్రయత్నిస్తాము.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు ఒకేచోట పెట్టటంవల్ల షిఫ్ట్ సిస్టమ్ అనుసరించటం జరుగుతోంది. మరికొన్ని చోట్ల జూనియర్ కళాశాలలు, హైస్కూల్స్ ఒకేచోట నిర్వహిస్తూండటంవల్ల అక్కడ కూడా వారు షిఫ్ట్ సిస్టమ్ అనుసరించటం జరుగుతోంది. దీనివల్ల అటు హైస్కూల్ విద్యార్థులు, ఇటు జూనియర్ కళాశాల విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. హైస్కూల్, జూనియర్ కళాశాల మరియు జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలను వేరు చేసినట్లయితే పూర్తి స్థాయిలో విద్యార్థులు చదువుసాగించటానికి అవకాశం ఉంటుంది. వచ్చే సంవత్సరం భవనాల నిర్మాణం చేపట్టేప్పుడు ఎక్కువ ప్రాధాన్యం ఒకేచోట నిర్వహించబడుతున్న కళాశాలల భవనాలకు ఇవ్వాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, గత సంవత్సరం మంజూరుచేసిన జూనియర్ కళాశాలల్లో నా నియోజకవర్గంలో చింతూరు, దుమ్ముగూడెం మండలాల్లోని రెండు జిల్లాపరిషత్ హైస్కూల్స్‌ను, జూనియర్ కళాశాలలను ఒకే కాంపౌండ్‌లో నిర్వహించటం చాలా ఇబ్బందవుతోంది. ఉదయం, సాయంత్రం షిఫ్ట్ సిస్టమ్‌లో జూనియర్ కళాశాలను, హైస్కూల్స్‌ను నడపటం ఇబ్బందవుతోంది. జూన్, జులై నెలలు పూర్తయ్యేనాటికల్లా అయినా సొంత భవనాలు ఏర్పాటుచేస్తారా? భద్రాచలంలో మహిళా జూనియర్ కళాశాల లేదు. దానికి నిధులు మంజూరుచేస్తారా? సుమారు వెయ్యిమంది విద్యార్థినులు ఉన్నారు. కనుక సపరేట్‌గా భద్రాచలంలో మహిళా జూనియర్ కళాశాల ఏర్పాటుచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.9.20

శ్రీమతి ఆర్.శోభ(మదనపల్లి): మేడమ్ స్పీకర్, నా నియోజకవర్గం మదనపల్లిలోని నిమ్మనపల్లి మండలంలో గత సంవత్సరం ఒక జూనియర్ కళాశాల మంజూరయింది. అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. కాని అది ఒక ఉన్నతపాఠశాల యందు నడుపబడడం వల్ల అటు విద్యార్థులకు ఇటు లెక్చరర్లకు కూడా చాల ఇబ్బందిగా ఉంది. కాబట్టి ఆ జూనియర్ కళాశాలకు భవనాన్ని తొందరగా మంరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు(నర్సన్నపేట): మేడమ్ స్పీకర్, ఈ జూనియర్ కళాశాల భవనాలకు సంబంధించిన మంజూరు విషయంలో చాలా నెగ్లెక్ట్ చేయడం జరుగుతున్నది. వీటి కోసం అప్పుడో లక్ష రూపాయలు ఇప్పుడో లక్షరూపాయలు ఈవిధంగా మంజూరు చేయడం వల్ల ఆ బిల్డింగులు ఒక నిర్దిష్టమైన పద్ధతిలో జరగడం లేదు. అల్లా కాకుండా ఆ కాలేజీ యొక్క భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒక కాంప్రహెన్సివ్ పద్ధతిలో వాటిని చేపట్టవలసిన అవసరముంది. కాలేజీ భవన నిర్మాణాల విషయంలో ఈవిషయాలను దృష్టిలోపెట్టుకోవలసిన అవసరముందని మీద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి(నర్సాపూర్): మేడమ్ స్పీకర్, నా నియోజకవర్గంలో ని కౌడిపల్లిలో ఒక జూనియర్ కళాశాలను ప్రారంభించడం జరిగింది. అది ఒక ఉన్నత పాఠశాలలో నడుపబడడం వల్ల స్కూలుకు, కాలేజీకి స్థలం సరిపోవడం లేదు. కాబట్టి కాలేజీ భవనం కోసం వేరే స్థలాన్ని కేటాయించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ(మాడుగుల): మేడమ్ స్పీకర్, నియోజకవర్గంలో ని దేవరాపల్లిలో ఒక జూనియర్ కాలేజి ఉంది. దానికి భవనం లేకపోడం వల్ల అక్కడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షిఫ్ట్ పద్ధతిన నడుపుతున్నారు. అందువల్ల విద్యార్థులకు చాల భంగం కలుగుతున్నది. దీనిని దృష్టిలో పెట్టుకుని అక్కడ వెంటనే జూనియర్ కాలేజీకి భవనాన్ని మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్.విజయరామరాజు: మేడమ్ స్పీకర్, జూనియర్ కాలేజీలకు కాని, డిగ్రీ కాలేజీలకు కాని భవన నిర్మాణాల కోసం నిధులు కేటాయించడం లేదు. 1981-82వ సంవత్సరంలో మంజూరైన జూనియర్ కాలేజీలకు ఇంతవరకు భవనాల నిమిత్తం నిధులు మంజూరు చేయలేదు. కాని తరువాత మంజూరైన వాటికి 20, 25 లక్షల చొప్పున మంజూరయ్యాయి. అసలు ఈ కాలేజీ భవన నిర్మాణాల మంజూరు విషయంలో మీరు అనుసరిస్తున్న ప్రాపతిపదిక ఏమిటి? సీనియారిటీ ప్రా తిపదికన కేటాయిస్తున్నారా లేక ఇంకొక పద్ధతిని పాటిస్తున్నారా? ఏ పద్ధతిన వీటిని కేటాయిస్తున్నారో తెలుపవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు: అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా 1755 జూనియర్ కాలేజీలు హైస్కూళ్లలో నడుస్తున్నాయి. 40 కాలేజీలు డిగ్రీ కళాశాలల్లో నడుస్తుండగా వాటిని వేరు చేయడం జరిగింది. ప్రస్తుతం హైస్కూళ్లలో నడుస్తున్న జూనియర్ కాలేజీలను కూడా వేరు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. వేరు చేయబడిన జూనియర్ కళాశాలలకు భవన నిర్మాణ నిమిత్తం స్థల సేకరణ చేయడం జరిగింది. నిధుల సౌలభ్యాన్ని బట్టి కళాశాల భవనాలన్నిటినీ నిర్మించాలనేది ప్రభుత్వ ఆలోచన. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ కళాశాల భవనాలను ఒక క్రమ పద్ధతిలో భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకొని టైప్ డిజైన్ తయారు చేయించి నిర్మించడం జరుగుతుంది. ప్రస్తుతం కళాశాల భవనాల రిపేర్లకొరకు, అదేవిధంగా ఫర్నిచర్, ల్యాబొరేటరీ ఎక్విప్‌మెంట్స్ వంటి వాటికి ఎటువంటి అడ్డంకులు లేకుండా నిధులివ్వడం జరుగుతున్నది.

# ప్రధాన పుణ్యక్షేత్రాలలో ప్రయివేటు పార్టీల ద్వారా కాటేజీల నిర్మాణం, నిర్వహణ

ప్రశ్న నెం . 53(4283)

Smt. B. SOBHA NAGI REDDY (Allagadda) - Madam Speaker, will the Minister for Endowments be pleased to State :

a) Whether it is a fact that the construction and supervision of cottages to be constucted for the benefit of piligrims in major temples (except Tirupathi) and major piligrim centres, is being entrusted to private parties ;

b) Whether it is also a fact that it is being considered to implement the said system in Tirumala Tirupathi Devasthanams also ;

c) the reasons for introducing the said system ;

d) whether it is a fact that the more number of staff in some places and less in some other places, is the main reason for implementing the said system ; and

e) if so, the action taken by the Government in this regard ?

**MINISTER FOR ENDOWMENTS ( SRI D. SIVARAMA RAJU ) :**

Madam Speaker,

a & b is " No, Sir."

c, d and e "does not arise."

శ్రీమతి బి.శోభానాగిరెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు చాలా పెద్ద సమాధానం చెబుతారనుకుంటే ఆశ్చర్యకరంగా చాల చిన్న సమాధానం ఇచ్చారు. చాల సంతోషం. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రధాన పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శ్రీశైలం, అహోబిలం, మహానంది వంటివి రాయలసీమలోనే ఉన్నాయి. తిరుపతి తరువాత శ్రీశైలం అతి పెద్ద దేవస్థానం. అటువంటి శ్రీశైల దేవస్థానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. అక్కడ కాటేజీల నిర్మాణం, నిర్వహణ బాధ్యతలను ప్రయివేటు పార్టీలకు అప్పగించడం లేదని చెప్పారు. కాని అక్కడ జరుగుతున్నది వేరేగా ఉంది. శ్రీశైలంలో అనేక కాటేజీలు ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో ఉండడం వల్ల ఆ కాటేజీల్లో టెలిఫోన్ బూతుల్లాంటివి ఉండడమే కాకుండా కాటేజీల నిర్వహణలో కూడాఎన్నో అవకతవకలు జరగడం వల్లను, కొంతమంది ప్రయివేటు వ్యక్తులు కొన్ని సంవత్సరాలుగా అక్కడి కాటేజీలలో నివాసం ఉండడం వల్లనూ, ఇల్లీగల్ యాక్టివిటీస్ చేస్తూండడం వల్లనూ అక్కడ ఉన్న పవిత్రత పోవడమే కాకుండా అక్కడంతా పూర్తిగా కమర్షియల్ వాతావరణం ఏర్పడింది. దానివల్ల యాత్రికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇటువంటి అవకతవకల గురించి కమీషనర్ దృష్టికి తీసుకురావడం జరిగినప్పటికీ ఎటువంటి ఫలితం లేదు. ఇటువంటి ఫిర్యాదుఅక్రమాలగురించి మీకు ఏమైనా కంప్లెయింట్స్ వచ్చాయా? తిరుమలలో వసతులు లేవన్న కారణంగాఈ మధ్య మంత్రి గారు తిరుమల కొండపైకి కేవలం రోజుకు 50 వేల మందిని మాత్రమే అనుమతించాలనుకుంటున్నట్లు తెలిసింది. దానివ్ల యాత్రికులకు చాల ఇబ్బంది కలిగే అవకాశముంది. అందువల్ల అక్కడ వసతులను పెంచడానికి ఏమైన ఆలోచన చేస్తున్నారా? అదేవిధంగా తిరుమల తిరుపతిలో దేవస్థానం సిబ్బంది యాత్రికుల పట్ల వారి సౌకర్యాల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తున్నారు. అందువల్ల అక్కడ కాటేజీల నిర్వహణను కంట్రాక్టు పద్ధతిన అప్పగించే యోచన ఏమైనా ఉందా? అదేవిధంగా కేరళలోని శబరిమలైకి ప్రతి సంవత్సరం దాదాపు రెండు కోట్ల మంది భక్తులు సందర్శిస్తుంటారు.

అందులో మన ఆంధ్రప్రదేశ్ నుండే కోటి మంది దాకా ఉంటారు. కాబట్టి మన రాష్ట్రం నుండి వెళ్లే భక్తుల సౌకర్యం కోసం అక్కడ వసతి ఏర్పాట్లు చేసే ఆలోచన ఏమైనా ఉందా?

శ్రీ టి.వెంకటరమణా రెడ్డి(మెట్‌పల్లి) : ,అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలోని వేములవాడ దేవస్థానం తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం కలిగిన దేవస్థానం. అయితే అక్కడ అనేక అవకతవకలు జరుగుతున్నాయి. గతంలో మంత్రి గారు తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే అవకతవకల గురించి తెలుసుకోవడానికి ఒక సాధారణ వ్యక్తి లాగా వెళ్లడం జరిగిందని మేము పేపర్ల ద్వారా తెలుసుకున్నాము.

ఉ 9.30

మంత్రిగారు మారువేషంలో వెళ్లారా? లేక మంత్రిగానే వెళ్లారా? అదే కాకుండా ఢిల్లీలో ఎ.పి. భవన్‌లో టిటిడి ఎంక్వైరీ ఆఫీసుకు మంత్రిగారు వెళితే అక్కడ వున్న అధికారి మంత్రిగారికి నిర్లక్ష్యంగా జవాబు చెప్పడం జరిగింది. అక్కడికి మారువేషంలో వెళ్లారా? లేక అధికార్లు మంత్రిగారిని గుర్తు పట్టలేదా? దీని గురించి వివరిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, పుణ్య క్షేత్రాలైన, పవిత్రమైన దేవాలయాలకు ఎంతో భక్తి విశ్వాసాలతో వచ్చే భక్తులకు సంబంధించి ఏర్పాటు చేయబడిన కాటేజీల నిర్వహణ అస్తవ్యస్తంగా వుంది. భద్రాచలం పుణ్యక్షేత్రంలో అక్కడ వుండే పోలీసులే భక్తులపై అత్యాచారాలు చేస్తుంటే గట్టి భద్రత, పర్యవేక్షణ వుందా? అని మంత్రిగారిని అడుగుతున్నాను. పుణ్యక్షేత్రాలలో కాటేజీల నిర్వహణ ను ప్రైవేటు వ్యకులకు ఇవ్వడం మూలంగా పవిత్రత పోతోంది. పుణ్యక్షేత్రాలలో, దేవాలయాలలో జరుగుతున్న అవకతవకతలను అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి . జీవన్ రెడ్డి(జగిత్యాల): అధ్యక్షా, మన రాష్ట్రంలో ఏ పార్టీ, ప్రభుత్వం అధికారంలో వున్నా మేము లౌకిక సిద్ధాంతానికి కట్టుబడి వున్నామని చెప్పడం, దాన్ని మనం నమ్మడం జరుగుతోంది. అయితే ప్రముఖ దేవస్థానాలలో కులాల వారీగా స్థలాలు కేటాయించడం, కేటాయించిన స్థలాలలో సత్రాలు ఏర్పాటు చేసి ఆ కులం వారికే అందులో వసతి సదుపాయం కల్పించడం జరుగుతోంది. ఉదాహరణకు శ్రీశైలంలో రెడ్డి, వైశ్య తదితర కులాల వారికి స్థలం కేటాయింపులు చేయడం, ఆ స్థలంలో కాటేజీలు కట్టి వాటిల్లో ఆ కులం వారికే ప్రాధాన్యం ఇస్తూ వసతి కల్పిస్తుండడం వల్ల, బేసిక్‌గా ఏదైతే లౌకిక సిద్ధాంతం వుందో దానికి విఘాతం కలిగే ప్రమాదం వుందని మనవి చేస్తున్నాను. కాటేజీలను నిర్వహించడమన్నది ప్రభుత్వం బాధ్యత, దేవస్థానం బాధ్యత. ఏ దేవస్థానమన్నా కానీయండి, కులాలకు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి ప్రాధాన్యం కలిగించే విధంగా, అందరికీ సమానంగా సౌకర్యం కలిగించేలా కాటేజీల నిర్వహణ కొనసాగించండి. లేకపోతే అది కూడా ఒక సిద్ధాంతంగా మారిపోతుంది. కులాల వారీగా స్థలాలు కేటాయించడం సరైన పద్ధతి కాదు. పెద్దలు శివరామరాజు గారు దేవాదాయ శాఖలో మౌలిక పరమైన మార్పులు తీసుకొస్తున్నామని అంటున్నారు. కాబట్టి దీన్ని తప్పకుండా ఆలోచించాలని కోరుతున్నాను. దేవస్థానాలలో కులాల వారీగా స్థలాల కేటాయింపుకు ఫుల్‌స్టాప్ పెట్టండి. అన్ని వర్గాల వారికి ప్రాధాన్యం కలిగించేలా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శివరామ రాజు: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శోభానాగిరెడ్డిగారు చెప్పినట్లు ప్రత్యేకంగా శ్రీశైలంలో కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయని నేను ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఇక్కడ లోపాలున్నాయి, వాటిని సరిచేయడం కోసం సర్వ విధాల నేను, మా శాఖాధికారులు అందరమూ కలసి ప్రయత్నం చేస్తున్నాం . రీసెంటుగా శ్రీశైలంలో మన దేశ వైస్ ప్రెసిడెంట్‌గారు గౌరీ సదన్ మరియు గంగా సదన్(ఒక్కొక్కటి యాభై రూముల కెపాసిటీ) అనే రెండు చౌల్ట్రీస్‌కు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అందులో ఒక కాటేజీ(గంగా సదన్ – యాభై రూములు)ను పూర్తిగా ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంటు

కార్పోరేషన్ వారికి ఇవ్వడం జరిగింది. వారు మేము చెప్పిన కండిషన్స్ అన్నింటికీ ఒప్పుకుంటూ, నెలకు రూ. 1.50లక్షలు అద్దె రూపంలో ఇవ్వడానికి కూడా అంగీకరించారు. మేజర్ ఫెస్టివల్స్ టైములో ఆ కాటేజీకి సంబంధించి రూముల ఎలాట్మెంటును దేవస్థాన యాజమాన్యానికి ఇవ్వాలనే కండిషన్ పెట్టాం, దానికి కూడా వారు ఒప్పుకున్నారు. ఇక మిగిలింది గౌరీ సదన్. దీని నిర్వహణ ప్రైవేటు వారికి ఇవ్వడం జరిగింది . దీని సూపర్‌విజన్, నిర్వహణకు సంబంధించి రూల్స్, ప్రొసీజర్ ప్రకారం టెండర్స్ కాల్ ఫర్ చేసి బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది. ఈవిధంగా చేయడం వల్ల కొంత లాభం చేకూరుతుందే తప్ప ఎటువంటి నష్టం వుండదు. కాటేజీలను కట్టుకుంటూ పోయి నిర్వహణ సరిగా లేకపోతే కొన్నాళ్లకు అవి పాడవుతాయి.

కేరళలోని శబరిమలైకు మన రాష్ట్రం నుంచి లక్షలాది మంది భక్తులు " స్వామియే శరణం అయ్యప్పా"అనుకుంటూ అక్కడికి చేరుతున్నారు. మన ప్రభుత్వం తరపున మన రాష్ట్రం నుంచే వెళ్లే భక్తులకు అక్కడ ఎటువంటి కార్యక్రమం ఇంతవరకు చేపట్టలేదు. అవకాశం వుంటే తప్పకుండా దాన్ని పరిశీలిస్తాం . ఖాట్మండులో భక్తులకు టిటిడి తరపున మనం ఒక మంటపాన్ని అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. శబరిమలైకు సంబంధించి కూడా అవకాశం వుంటే తప్పకుండా పరిశీలిస్తామని మనవి చేసుకుంటున్నాను.

శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారున్నటువంటి వేములవాడ దేవాలయం కూడా చాలా విశేషమైనది. This is one of the major temples. మొన్న మన ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లాలో సమ్మక్క-సారక్క జాతర జరిగే మేడారం ప్రాంతానికి వెళ్లినపుడు ఆ సమ్మక్క – సారక్క దేవాలయాభివృద్ధికి సిజిఎఫ్ నుంచి ఒక కోటి రూపాయలు ఇస్తామని అదేవిధంగా టిటిడి నుంచి ఒక పెద్ద కళ్యాణ మంటపం కడతామని అక్కడికక్కడ వాగ్దానం చేయడం జరిగింది. బాగా ఇన్‌కమ్ వున్న టెంపుల్స్‌కు సంబంధించి అక్కడ భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తాం .

ఇకపోతే నేను మారువేషంలో వెళ్లిన విషయం గురించి గౌరవ సభ్యులు ప్రస్తావించారు. శాఖలో జరుగుతున్న ప్రత్యక్షంగా లోటుపాట్లను తెలుసుకోవడానికి మారువేషంలో వెళ్లిన మాట వాస్తవం . దాన్ని మీరు పేపర్లలో చూసి వుంటారు. దేవాదాయ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయడానికి ప్రయత్నిస్తున్నాం .

శ్రీ టి . వెంకట రమణా రెడ్డి: మీకు ఢిల్లీలో జరిగిన అనుభవం గురించి చెప్పండి.

శ్రీ డి. శివరామరాజు: చొక్కాలు తీసేసి అదీ ఇదీ కాస్త చేశాం . జరుగుతున్న విషయాలను తెలుసుకోవడానికి ఆవిధంగా చేశామే తప్ప ప్రత్యేకమైన ప్రచారం కోసం మాత్రం కాదని మనవి చేస్తున్నాను. భద్రాచలంలో ప్రైవేటు వ్యక్తులు కాటేజీలను నిర్వహిస్తున్నందువల్ల పవిత్రత పోతోందని అన్నారు. కాటేజీల నిర్వహణ మాత్రమే ప్రైవేటు వ్యక్తులకు ఇస్తున్నాం, నిర్వహణలో లోటుపాట్లుంటే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటాం . పెద్దలు జీవన్‌రెడ్డిగారు చెప్పింది అక్షరాలా నిజం . కుల ప్రాతిపదిక మీద దేవాలయాలుండే ప్రాంతాలలో కాటేజీలు, సత్రాలు కట్టుకోవడం ఎప్పటి నుంచో వస్తోంది. ఇప్పుడు కొత్తగా వచ్చింది కాదు. అయితే దాన్ని వరుసగా వస్తున్న ప్రభుత్వాలు కంటిన్యూ చేస్తున్నాయి. మీరు చెప్పింది మంచి సూచనే. దాన్ని తప్పకుండా పరిశీలిస్తామని, వున్న ఇతర దేవాలయాల పవిత్రతను కాపాడుతామని మనవి చేస్తున్నాను.

## సాంఘిక సంక్షేమ ఆవాస పాఠశాలల పనితీరు

**ప్రశ్న నెం .54 ( 3809 -ఎం)**

సర్వశ్రీ ఎం . తిప్పేస్వామి(పలమనేరు), ఎం . మారెప్ప(ఆలూరు), డి. గోపాల్ (సూర్యాపేట)– గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని బాల బాలికల కోసం గల ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక పాఠశాలల సంఖ్య ఎంత? వాటిలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత?
ఆ) చాలా నైవాసిక పాఠశాలలను ఏవిధమైన సౌకర్యాలు లేకండా ప్రైవేటు భవనాలలో నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా?
ఇ) పై పాఠశాలలకు స్వంత భవనాలను నిర్మించడానికి ఏవేని ప్రతిపాదనలు వున్నాయా?
ఈ ) ఏ బి సి డి వర్గీకరణను పాటించకుండా విద్యార్థులను చేరుకొన్న విషయం వాస్తవమేనా?

**సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి(శ్రీ జె.ఆర్ .పుష్పరాజ్)**

అ) రాష్ట్రంలోని బాల బాలికల కోసం గల ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక పాఠశాలల సంఖ్య వాటిలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు సంబంధించిన వివరాలను దిగువ ఇవ్వడమైంది.

1. బాలికల సంస్థల సంఖ్య ... 138
2. విద్యార్థినుల సంఖ్య .. . 48365
3. బాలల సంస్థల సంఖ్య .. .. 92
4. విద్యార్థుల సంఖ్య .. . . 43997
5. సంస్థల మొత్తం సంఖ్య .. .. 230
6. విద్యార్థుల మొత్తం సంఖ్య .. .. 92362

ఆ) సొసైటీల సొంత భవనాలలో 94 సంస్థలను నిర్వహించడం జరుగుతోంది. 40 సంస్థలు ప్రభుత్వ హాస్టల్ భవనాలలోను, 20 సంస్థలు ప్రభుత్వ ప్రాజెక్టు భవనాలలోను, 22 సంస్థలు ఇతర భవనాలలోను, 53 సంస్థలు అద్దె భవనాలలోను వున్నాయి.
ఇ) డిపిఇపి కార్యక్రమం క్రింద మొత్తం రూ.70 .95 కోట్లు అంచనా వ్యయంతో 24 శాశ్వత భవనాలను నిర్మించాలని ప్రతిపాదించడమైంది. ప్రభుత్వ భవనాలను కలిగి లేనట్టి లేదా తగినంత వసతి లేని సంస్థల కోసం నిర్మాణయ పనిని దశనల వారీగా చేపట్టడం జరుగుతోంది.
ఈ ) లేదండీ. అడ్మిషన్లలో ఏ, బి, సి, డి వర్గీకరణను పాటించడమైంది.
ఉ.9.40

డా.ఎమ్.తిప్పేస్వామిః మేడమ్ స్పీకర్, మంత్రిగారి సమాధానంలో ఇంకా 53 స్కూల్సుకు అద్దె భవనాలలో ఉన్నాయని చెప్పారు. వీటికి సరైన సౌకర్యాలు లేక విద్యార్థినీవిద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. బాలురకు, బాలికలకు ఎన్ని స్కూల్సు, ఎప్పుడు కడతారు? ఉదాహరణకు పలమనేరులో ఉన్న అద్దె బిల్డింగుకు రు.16 వేల అద్దె కట్టినా సరైన సౌకర్యాలు లేవు. ముఖ్యమంత్రిగారు బాలికల కోసం పలమనేరులో మూడు సంవత్సరాల క్రితం శంఖుస్థాపన చేశారు. అది ఇప్పటివరకు పూర్తి కాలేదు. అది ఎప్పుడు కడతారు? మంత్రిగారు చెప్పిన మూడవ సమాధానం సరిగా రాలేదు. ఎంత డబ్బు ఖర్చు అవుతుంది? డి ప్రశ్నకు సమాధానంగా వర్గీకరణ సక్రమంగా జరుగుతుందని అన్నారు. అది సరైంది కాదు. మన అసెంబ్లీ ఎస్సి కమిటీ తరపున పర్యటించినప్పుడు చాలా చోట్ల రిజిస్టర్సు చూస్తే వర్గీకరణ సక్రమంగా జరగలేదని కమిటీ వారు కనుగొన్నారు. ఈ సంవత్సరం నుంచైనా వర్గీకరణ సరిగా చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్ః మేడమ్ స్పీకర్, 1983లో 46 రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించి దిన దిన ప్రవర్థమానమై అవి 230 ఇన్‌స్టిట్యూషన్స్‌గా పెరగడం జరిగింది. అవి ఇతర రాష్ట్రాల వారికి ఆదర్శం కావడమే కాక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు వీటిని ఆదర్శంగా తీసుకొని జవహర్ నవోదయ విద్యాసంస్థను ప్రారంభించిన సంగతి అందరికీ తెలుసు. ఒక రెసిడెన్షియల్ స్కూల్ స్టార్ట్ చేయాలంటే బిల్డింగ్ కాస్ట్‌తో సహా రికరింగ్, నాన్ రికరింగ్ ఎక్స్ పెండిచర్‌తో కలిపి రు.5.50 కోట్లు ఖర్చు అవుతుంది. ప్రభుత్వం దీనికి వెనుకాడకుండా పేద ప్రజలకు ఉన్నత విద్యను అందించాలని, 94 స్కూల్స్‌కు కాంప్లెక్సును నిర్మించడం జరిగింది. పదకొండు స్కూల్స్ నిర్మాణం అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లో ఉన్నాయి. ఎంపిక చేసిన ఆరు జిల్లాలలో డిపిఇపి లో వెలుగు ప్రాజెక్ట్ క్రింద 24 రెసిడెన్షియల్ స్కూల్స్ ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం రు.70కోట్లతో ప్రారంభించడం జరుగుతుంది. రు.53కోట్లతో 24 స్కూల్స్ కవర్ అవుతాయి. ఇంకా పది స్కూల్స్ అడ్వాన్స్‌డ్ స్టేజిలో ఉన్నాయి. మిగతా వాటిని దశల వారీగా పూర్తి చేయడం జరుగుతుంది. వారు అడిగిన విధంగా పలమనేరు టేకప్ చేయడం జరుగుతుంది. వర్గీకరణ పాటించడం లేదన్నారు. రికార్డులన్నీ పరిశీలించాను. అధికారులందరితో మాట్లాడాను. ఈ క్షణం వరకు మౌఖికంగా కాని, లిఖిత పూర్వకంగా కాని వర్గీకరణ గురించి సమాచారం ఏమి అందలేదని సభ దృష్టికి తెస్తున్నాను.

## జల సమీకరణ కార్యక్రమాలను అమలు పరుచుట

ప్రశ్న నెం. 55( 4146)

సర్వశ్రీ డి.ఉమా మహేశ్వరరావు(నందిగామ), శ్రీ గద్దె బాబురావు - గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

అ. తక్కువ ఖర్చుతో జల సమీకరణ కార్యక్రమాలను చేపట్టేందుకు జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రు.200కోట్ల మొత్తం సహాయంగా అందగలదని ఆశిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే ఈ జల సమీకరణ కార్యక్రమాలను రాష్ట్రంలోని అన్ని మండలాలలో అమలు జరుపుతారా?

**పంచాయతీరాజ్ శాఖా మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి )**

అ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు.150కోట్ల నాబార్డు ఆర్ఐడిఎఫ్ రుణం కోసం విధాన పత్రాన్ని సమర్పించినది.

ఆ. లేదండీ. 1,2,3వ క్యాటగిరీలలోని అవసరమున్న మండలాలలో మాత్రమే ఈ పథకాన్ని అమలు పరచాలని ప్రతిపాదించడమైంది.

శ్రీ డి . ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, మూడు దఫాలుగా నీరు మీరు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా మంచి కార్యక్రమం చేయడం జరిగింది. ఇది అప్‌ల్యాండ్ ఏరియాలలో చాలా ఉపయోగ పడింది. దీని ద్వారా శాస్త్రీయంగా ఎంత నీటిని సంరక్షించుకోగలిగాము? ఎన్ని లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని ఎంతవరకు పూడిక తీశారని అడుగుతున్నాను. క్యాటగిరీస్-1,2,3 ఏ విధంగా చేశారు? గ్రామ స్థాయిలో నీటి పరిరక్షణ కోసం ముఖ్యమంత్రిగారిఆధ్వర్యంలో వాటర్ కన్జర్వేషన్ మిషన్ వారు

సూచించిన విధంగా యాక్షన్ రిపోర్టు తయారు చేస్తున్నారా? క్యాటగిరీ-4 ఎన్ని రోజులలో ప్రారంభించి చేయాలనుకుంటున్నారు? దీన్ని ఎంత త్వరగా మొదలు పెడితే అంత మంచిది. దానికి నాబార్డు ద్వారా డబ్బు రావడానికి ఏమైనా కృషి చేస్తున్నారా?

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః గౌరవ శాసనసభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇంతవరకు మూడు ఫేజ్ లు పూర్తి చేసుకున్నాము. దాని యొక్క ఫలితం రాష్ట్రంలో మూడు ఫేజ్‌ల క్రింద రు.654కోట్లు ఖర్చు పెట్టాము. దాని వల్ల 3068 లక్షల వాల్యూమ్ క్యూబిక్ వాటర్‌ను కొత్తగా స్టోర్ చేయగలిగాము. రాష్ట్రంలో క్యాటగిరి వారీగా మండలాలుగా విభజించడం జరిగింది. క్యాటగిరీ-1 క్రింద 85 మండలాలు, క్యాటగిరీ-2 క్రింద 191 మండలాలు, క్యాటగిరీ--3 క్రింద 272 మండలాలు, క్యాటగిరీ-4 క్రింద 338 మండలాలు, క్యాటగిరీ-5 క్రింద 217 మండలాలుగా చేశాము. శాస్త్రీ యంగా మూడు దఫాలుగా నీరు మీరు కార్యక్రమం చేపట్టిన తరువాత వాటి ఫలితాలను ప్రీ మాన్‌సూన్, పోస్ట్ మాన్‌సూన్ రిపోర్టు తయారు చేశాము. క్యాటగిరీ-1 క్రింద 85 మండలాలు 42 కు తగ్గాయి. క్యాటగిరీ-2 క్రింద 191 నుండి 107కు, క్యాటగిరీ-3 క్రింద 272 నుండి 207 మండలాల వారీగా తగ్గాయి. దీని వల్ల గ్రౌండ్ వాటర్ లెవెల్ 20 మీటర్లు ఉన్న దానిని క్యాటగిరీ-1 క్రింద, 15 నుండి 20 మీటర్లున్న దానిని, క్యాటగిరీ-2 క్రింద, 10 నుండి 15 మీటర్లున్న దానిని, క్యాటగిరీ-3 క్రింద, 5 నుండి 10 వరకున్న దానిని క్యాటగిరీ-4 క్రింద, 5 వరకు ఉన్న దానిని క్యాటగిరీ-5 క్రింద క్యాటగిరైజేషన్ చేశాము. ఈ మండలాలలో ఫస్ట్ ప్రియారిటీ ఫేజ్-4 ప్రోగ్రామ్ నాబార్డు ద్వారా తీసుకున్న రుణం మాత్రం ఫస్ట్ ప్రియారిటీ క్యాటగిరీ-1,2,3లకు ఇచ్చి ఈ కార్యక్రమం చేపట్టాము. ఫేజ్-4 కూడా మే నెల ఎండింగ్ వరకు ఈ కార్యక్రమం పూర్తి చేసుకుంటాము. ఫేజ్-4లో అన్నీ కలిపితే 700 పై చిలుకున్నాయి. కొన్ని కోట్లు ఖర్చు పెట్టి మూడు వేలలక్షల క్యూబిక్ మీటర్ల వాల్యూమ్ వరకు తీసుకుంటాము. ఆ కార్యక్రమం మొదలైంది. This Phase IV Programme will be completed by the end of May, 2002.

MADAM SPEAKER: Question No.56 (3809-Z) is postponed at the request of the Member.

## గ్రామీణ పి.హెచ్.సి.లలో పనిచేయుట డాక్టర్లకు తప్పని సరి చేయుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం . 56-ఎ (4537-కె)

Notice given by S/Sri Reddy Satyanarayana, K. Koteswara Rao, B.Satyanarayana Murthy (paravada) , D. Umamaheswara Rao - Will the Minister for Panchayat Raj and Rural Water Supply be pleased to state:

a) Whether it is a fact that the Government proposes to make it mandatory for Doctors passing out from Government Medical Colleges to work in Primary Health Centres and Government Hospitals for atleast Five years;
b) Whether it is a fact that every medical student would be required to sign a bond to work in Primary Health Centres and Government Hospitals;
c) hether it is also a fact that many Doctors are not willing to work in the rural Hospitals; and
d) If so, the action taken by the Government against the Doctors who are not willing to work in the Primary Health Centres and Rural Government Hospitals?

**MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE (DR. N. JANARDHAN REDDY):**

**a)** Under examination.
**b)** No sir.
**c)** Some Doctors are not willing to serve in some rural areas.

**d)** Government had created Tribal Health Services in Tribal Areas and the Doctors are being given Special Incentive of Rs.2000/- to Male Doctors and Rs.2500/- to Female Doctos and Doctors who work in Rural Areas are being paid Special Incentive at Rs.1000/- to Male Doctors and Rs.1500/- to Female Doctors as Rural Allowance per month. Some Doctors who had not reported for duty after long absence from duty had been removed from service.

....

ఉ.9.50

శ్రీ రెడ్డి సత్యనారాయణః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య. ప్రభుత్వం వైద్యానికీ, ఎడ్యుకేషన్‌కు అత్యంత ప్రాముఖ్యత నిస్తున్న దశలో దురదృష్టవశాత్తు గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో మా విశాఖపట్నం జిల్లాలోని పాడేరు, చింతపల్లి, అరకు ప్రాంతాలలో డాక్టర్స్ సౌకర్యం ఉండడం లేదనేది చాలాసార్లు రుజువయింది. ప్రభుత్వం 30 బెడెడ్, 50 బెడెడ్, 100 బెడెడ్ హాస్పటల్స్, సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ పెట్టడానికి అనేక చర్యలు తీసుకున్నది. అభినందనలు తెలియచేస్తున్నాను. అంత మాత్రం చేత సరిపోదు. డాక్టర్స్ కూడా పని చెయ్యాలి. ఏజెన్సీ ప్రాంతాలలో అనేక వ్యాధులు తరచుగా వస్తున్నాయి. ప్రజలు ఎన్నో ఇబ్బందులను పడుతున్నారు. ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. కొంత వరకూ ఇన్సెంటివ్స్ ఇస్తున్నారు. అయినప్పటికీ కొన్ని చోట్ల పని చెయ్యని విధానం ఉంది. మెడికల్ కాలేజీ నుండి వచ్చిన అభ్యర్థి మొదటి 5 సంవత్సరాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో పని చెయ్యాలని చట్టం తెస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. దాని గురించి మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కొండబాల కోటేశ్వర రావుః అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో చక్కటి భవనాలు నిర్మించారు. వసతులు ఏర్పాటు చేశారు. పి.హెచ్.సిలు చక్కగా నిర్మించారు. అయితే డాక్టర్స్ కొరత మాత్రం ఉంది. కొన్ని చోట్ల ఒక డాక్టరు, కొన్ని చోట్ల అసలే ఉండడం లేదు. వైద్య విద్యకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాము. అదనంగా సీట్లు ఇస్తున్నాము. ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఇస్తున్నాము. వెద్య విద్యనభ్యసించిన వారు తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతాలలో పని చేసేలా చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఏవయినా చర్యలు తీసుకుంటారా?

శ్రీ డి. ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, వాస్తవంగా పి.హెచ్.సిలు ఎన్ని ఉన్నాయి? ఒక్క డాక్టరు కూడా లేనివి ఎన్ని పి.హెచ్.సిలున్నాయి? ఒక్కొక్క వైద్య విద్యార్థి మీద రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తోంది? పని చెయ్యని డాక్టర్స్ నుంచి ఆ డబ్బును తిరిగి రాబట్టే ప్రతిపాదనలు చేస్తారా? ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఇన్‌వాల్వ్‌మెంట్ లేకుండా, సెంట్రల్ గవర్నమెంట్ అమెండ్‌మెంట్ కాకుండా మంత్రిగారు చెబితే కాదు. దానికి ఏ విధంగా చర్యలు తీసుకుంటారు? విధులకు గైర్ హాజరు అయ్యే డాక్టర్స్ మీద ఏం చర్య తీసుకుంటారు?

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వ హాస్పటల్స్‌లో కానీ, ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో కానీ డాక్టర్స్ విధిగా పని చేసే కార్యక్రమం, అగ్రిమెంట్ ప్రకారమే కాదు మోరల్‌గా కూడా ఉంటుంది. దానికి విరుద్ధంగా కొందరు ఇష్టపడడం లేదు. వారి మీద ఏం చర్య తీసుకుంటారో మంత్రిగారు ఆలోచించాలి. ఖచ్చితంగా వ్యవహరించాలి. డాక్టర్స్ అన్‌ఎంప్లాయిమెంట్ విపరీతంగా ఉంది. గవర్నమెంట్ హాస్పటల్స్, పి.హెచ్.సిలలో నియామకం చెయ్యబడిన డాక్టర్స్ డ్యూటీలో చేరకుండా ఉంటే వారిని వృత్తి నుంచి

తొలగించండి. డాక్టర్స్ ఎవైలబుల్‌గా ఉన్నారు. గ్రామాలలో సేవల చెయ్యడానికి ఇష్టపడకపోతే ఖచ్చితంగా వ్యవహరిస్తే ఆ సమస్య ఉండదు.

డా. ఎన్. సుధాకర రావు(చెన్నూరు)ః అధ్యక్షా, 5 సంవత్సరాలు బాండ్ పెట్టి తీసుకోవాలి. సెంట్రల్ యాక్ట్ ఇందుకు అవసరం. లెజిస్లేషన్ ప్రాబ్లం ఉంటుంది. ఇంటర్న్‌షిప్ రూరల్ సెంటర్స్‌లో 3 నెలలు ఇస్తున్నాము. 6 నెలలు అయితే బాగుంటుంది. అన్ని పి.హెచ్.సిలలో 6 నెలలు ఇంటర్న్‌గా వేస్తే సరిపోతుంది. మెడికల్ కాలేజెస్ పెంచుతున్నారు కనుక అన్ని పి.హెచ్.సిలకు అందరూ ఉంటారు. లేడీ డాక్టర్స్‌కు సెపరేట్‌గా రెసిడెన్స్ క్రియేట్ చెయ్యాలి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః మేడమ్ స్పీకర్, రెడ్డి సత్యనారాయణగారు చెప్పారు. డాక్టర్స్ విధులు నిర్వహించడం లేదని, ముఖ్యంగా ట్రైబల్ ఏరియాస్‌లో ప్రజలు వివిధ రోగాలతో బాధలు పడుతున్నారని చెప్పారు. వాస్తవంగా చెప్పాలంటే ట్రైబల్ ఏరియాస్‌లో ఫస్ట్ హెల్త్ రిఫరల్ సిస్టం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా రు. 608 కోట్లు, రు. 349 కోట్లు ఖర్చు చేసి 621 పి.హెచ్.సి భవనాలను ఎ.పి.ఇ.ఆర్.పి క్రింద నిర్మాణం చేసుకున్నాము. డాక్టర్స్‌ను కూడా నియమించడం జరిగింది. ట్రైబల్ హెల్త్ సర్వీసెస్ క్రింద 253 మందిని రిక్రూట్ చేశాము. ఖచ్చితంగా 5 సంవత్సరాల వరకూ పని చేశారు. కొన్ని వేకెన్సీలు వచ్చాయి. త్వరలో వాటిని భర్తీ చెయ్యడానికి చర్యలు తీసుకోబోతున్నాము. 5 సంవత్సరాలు నిర్బంధంగా పని చెయ్యడానికి చట్టం తేవాలి. ఎక్కువగా కాలేజీలు వస్తున్నాయి కనుక ముందు ముందు సమస్య ఉండకపోవచ్చు. పోస్ట్ గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. కొన్ని ఏరియా హాస్పటల్స్ కట్టాము. అక్కడ స్పెషలిస్టులు అవసరం. నిన్న, మొన్ననే చర్చించడం జరిగింది. పి.జి అడ్మిషన్ ఇచ్చేటప్పుడే మినమం 3 లేదా 4 సంవత్సరాలు గవర్నమెంట్ సర్వీస్‌లో పని చేసే విధంగా చెయ్యాలని ఆలోచిస్తున్నాము. వారితో మాట్లాడుతాము. అవసరమయితే చట్టాన్ని తెచ్చి అయినా వారి సర్వీసెస్‌ను ఏరియా హాస్పటల్స్‌లో, ఇతరత్రా వినియోగించుకోవడం జరుగుతుంది. కోటేశ్వర రావు గారు చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్స్ పని చెయ్యడం లేదు, ఏం చర్య తీసుకుంటారని అడిగారు. ప్రతి హాస్పటల్‌లోను అడ్వయిజరీ కమిటీలు వేస్తున్నాము. మండలాధ్యక్షులు కానీ శాసన సభ్యులు కానీ తరచుగా హాస్పటల్స్ విజిట్ చేసి, డాక్టర్స్ లేనట్లయితే, చర్యకు రికమెండ్ చేస్తే చర్య తీసుకుంటాము. డిపార్ట్‌మెంట్ పరంగానే కాకుండా గౌరవ ప్రజాప్రతినిధులు అడ్వయిజరీ కమిటీలకు ఛైర్మన్‌గా ఉంటారు కనుక తరచుగా వారు విజిట్ చేస్తే కొంత మార్పు వస్తుంది. డాక్టర్స్ కూడా విధులకు సక్రమంగా వస్తారు. ఉమామహేశ్వర రావు గారు చెప్పారు. పి.హెచ్.సిలలో 1386 వేకెన్సీలున్నాయి. 2942 పి.హెచ్.సి డాక్టర్స్ వేకెన్సీలు ఉన్నాయి. 2618 పోస్టులు ఫిలప్ చేశాము. రీసెంట్‌గా కాంట్రాక్ట్ బేసిస్‌లో 199 మందిని చేర్చాము. 125 వేకెన్సీలున్నాయి. ఇద్దరు డాక్టర్స్ ఉంటే, డెప్యుటేషన్ మీద , ఒక డాక్టర్‌ను పంపి అన్ని హాస్పటల్స్‌లో డాక్టర్స్ ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జీవన్‌రెడ్డిగారు మాట్లాడారు. నియామకం జరిగిన తరువాత 30 రోజులలోగా జాయిన్ కాకపోతే నియామకం రద్దవుతుంది. త్వరలోనే డాక్టర్స్‌ను కానీ పారా మెడికల్ స్టాఫ్‌ను కానీ నియమిం చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. సుధాకర రావు గారు చెప్పారు. జూనియర్ డాక్టర్స్‌ను వెయ్యాలన్నారు. రీసెంట్‌గా పార్లమెంటరీ కమిటీ గ్రామీణ ప్రాంతాలలో ఈ డాక్టర్స్ ఏ రకంగా పని చెయ్యాలి, ఏ రకంగా తీసుకోవాలని, బిఫోర్ పి.జి వెయ్యాలని రికమెండ్ చేశారు. పరిశీలిస్తున్నాము. జూనియర్ డాక్టర్స్‌తో మాట్లాడి ఖచ్చితంగా వారిని రూరల్ ఏరియాస్‌లో పని చెయ్యడానికి ఇప్పటి నుంచే అలవాటు చేస్తే, ఉద్యోగం చేసేటప్పుడు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నాము. అనుభవం కూడా ఉంటుందనే ఉద్దేశంతో దాని విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఉ.10.00

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:-అధ్యక్షా, వైద్య శాఖామాత్యులు చెబుతున్నారు. మండల్ అడ్వయిజరీ బోర్డు ప్రెసిడెంట్ ద్వారా చెప్పినట్లయితే రెవ్యూ చేయవచ్చని, యాక్షన్ తీసుకోవచ్చని చెప్పారు. ఎ.పి.వి.వి.పి లో ఉన్న హాస్పిటల్స్ తీర్మానం పాస్ చేస్తే కమీషనర్‌కు ఆ ఇన్‌ఫర్మేషన్ బాగా వస్తుంది. అదే విధంగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్, మండల్ ప్రెసిడెంట్ అధ్యక్షులుగా ఉన్న కమిటీలు నామ మాత్రం అవుతున్నాయి. వారు తీర్మానాలు చేసి డిఎమ్‌హెచ్‌ఓ కు పంపించినా నా చేతులలో ఏమీ లేదు అంటున్నారు. ట్రాన్స్‌ఫర్స్, డిసిప్లినరీ యాక్షన్స్ అన్నీ కూడా డిహెచ్‌ఇ లో ఉన్నాయని మేము ఏమీ చేయలేము అని సమాధానం చెబుతున్నారు. ఏదైతే మండల్ లెవల్లో రెవ్యూ చేసి పిహెచ్‌సిలో కాన్‌స్టిట్యుయన్సీ చైర్మన్ లెటర్ పంపిస్తున్నారో, దీని పైన యాక్షన్ తీసుకుని ఇవి జిలా కలెక్టర్ గారికి పంపించి అధికారం ఇచ్చే ఆలోచన ఉందా? డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కు 11 మండలాలు రావడం వల్ల వాటికి తిరిగి రిప్లయ్ రాని పరిస్థితి ఉంది. దయ ఉంచి జిల్లా కలెక్టర్ గారికి ఎవరైతే డాక్టర్లు సక్రమంగా హాస్పిటల్స్‌కు హాజరు కాలేకపోతున్నారో వారి పైన డిసిప్లినరీ యాక్షన్ తీసుకుని అవసరం అయితే బదిలీ చేసే అధికారాలు ఇస్తారా? గౌరవ మంత్రి గారు చెప్పారు. గ్రామీణ వాతావరణం లో 5 సంవత్సరాలు పని చేయడం కోసం ఎమెండ్‌మెంట్ కూడా వస్తుందని చెప్పారు. మొన్న జూనియర్ డాక్టర్స్ స్ట్రైక్ చేసిన సందర్భంలో రూరల్ సర్వీస్‌లో చేయక్కర్లేదని అగ్రిమెంట్ అయినట్లు అసోసియేషన్స్ చెప్పారు. అది వాస్తవమా? ఒకవేళ అగ్రిమెంట్ అయితే అది అబాలిష్ చేసి కంపల్సరీగా రూరల్ సర్వీస్ చేసే విధంగా రూల్ చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:-అధ్యక్షా, ఇది డిఎమ్ కు సంబంధించి ఉంది. బయట కాలేజీలకు డొనేషన్స్ ఇచ్చి చదివితే రు.35 లక్షలకు తక్కువ ఉండడం లేదు. మన దగ్గర పి.జి. పూర్తి చేసుకున్న తరువాత ఒక్కసంవత్సరం కానీ, ఒక్క రోజు కానీ మనకు సర్వీస్ ఇవ్వకుండా బయటకు వెళుతున్నారు. వీరు మినిమమ్ రెండు సంవత్సరాలు అయినా సరే మన ఏరియాలో పని చేయడానికి నిబంధన తెస్తారా, లేదా? దీని వల్ల ఉస్మానియా లో 27 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ స్పెషలైజ్డ్ డాక్టర్స్ లేకుండా పోతున్నారు. ఇక్కడ స్పెషలైజేషన్ చేసి బయటకు పోతున్నారు. దీనిని ప్రివెంట్ చేయడానికి ఆలోచన చేస్తారా, లేదా?

డా. ఎన్. జనార్థన్ రెడ్డి:- గౌరవనీయులు సత్యనారాయణ మూర్తి గారు చెప్పిన అడ్వయిజరీ కమిటీలు ఎపివివిపి లో ఏదైతే తీర్మానం చేసిన దాని మీద వెంటనే యాక్షన్ తీసుకుంటున్నారు. డైరెక్టర్ కూడా యాక్షన్ తీసుకోవాలి. డిఎమ్‌హెచ్‌ఓలో తీసుకోవాలి. ఎందుకంటే గతంలో గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్‌తో మాట్లాడిన తరువాత పవర్స్ కొన్ని జిల్లాకలెక్టర్ల దగ్గర నుంచి తీసుకోవడం జరిగింది. అందు కోసం దీనిని స్ట్రీమ్‌లైన్ చేయడానికి ఇవి మొత్తం ఎవ్రీ మంత్ కూడా మండల్ లెవల్లో ఏవైతే తీర్మానాలు వస్తున్నాయొ వాటిని అన్నిటినీ డైరెక్టుగా తీసుకువచ్చి నేనే ఏ ల్యాప్సెస్ ఉన్నా వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతోంది అని మనవి చేస్తున్నాను. నర్సింహయ్య గారితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే సూపర్ స్పెషాలిటీ చేసిన డాక్టర్లు ఇది డిఎమ్ కాని, ఎమ్‌సిహెచ్ కాని చేసిన వారు ఎవరూ ఒక్క రోజు కూడా గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో పని చేయని పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. మొన్ననే నిమ్స్‌లో బోర్డు మీటింగ్‌లో ఒక డెసిషన్ తీసుకుని ఎవరైనా సరే సూపర్ స్పెషాలిటీ చేసేవారు ఖచ్చితంగా మినిమమ్ 3 ఇయర్స్ గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్స్‌లో వారికి అడ్మిషన్స్ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా ఈ రాష్ట్రంలో ఉండే మిగిలిన మెడికల్ కాలేజీలలో సూపర్ స్పెషాలిటీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసే వారికి ఖచ్చితంగా పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని 3 లేక 5 సంవత్సరాలు పని చేసే విధంగా వారి దగ్గర నుంచి బాండ్ తీసుకుని వారికి అడ్మిషన్స్ ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉంది అని మనవి చేస్తున్నాను.

## మునుగోడు నియోజకవర్గంలోని ఫ్లోరైడ్ పీడిత గ్రామాలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెంబరు 56–బి (4540–పి)

సర్వశ్రీ పి. గోవర్ధన్ రెడ్డి (మనుగోడు), ఎమ్.వి. మైసూరా రెడ్డి(కమలాపురం), ఎన్. రఘువీరా రెడ్డి(మడకసిర), జి. వెంకట రెడ్డి(దుగ్గిరాల), బి. గోవర్ధన్ (ఆర్మూర్)– గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) నల్గొండ జిల్లా మనుగోడు నియోజక వర్గంలోని ఫ్లోరైడ్ ఉన్న గ్రామాలకు కృష్ణా జలాలను వినియోగించడం ద్వారా స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఆ) అయితే, అది ఎప్పటికి పూర్తవుతుంది?

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:–**

అ) అవునండీ, నల్గొండ జిల్లాలోని 604 జనావాసాలకు త్రాగునీటిని అందించడానికి ఈ ప్రాజెక్టును రూపొందించడమైనది. దీని అంచనా వ్యయం రు.147.20 కోట్లు. పై ప్రాజెక్టులో మనుగోడు నియోజక వర్గంలోని 127 ఫ్లోరైడ్ ఉన్న జనావాసాలను కూడా చేర్చడమైనది.

ఆ) నల్గొండ గ్రామీణ ప్రాజెక్టు ఒకటవ దశ క్రింద రు.30 కోట్ల మొత్తానికి ప్రభుత్వం పరిపాలక మంజూరును ఇచ్చింది. 8.2.2002 తేదీన జరిగిన తమ సమావేశంలో నాబార్డు ఇందుకు ఆమోదాన్ని తెలియజేసింది. ఈ దశలో మొత్తం 69 ఫ్లోరైడ్ ఉన్న జనావాసాలను మంచినీటిని అందించాలని ఉద్దేశించడమైనది. ఈ 69 జనావాసాలలో మనుగోడు నియోజకవర్గంలోని 34 ఫ్లోరైడ్ ఉన్న జనావాసాలు కూడా చేరి ఉన్నాయి. ఈ ప్రాజెక్టును వెంటనే చేపట్టడమవుతుంది. మిగిలిన జనావాసాలను తదుపరి దశలలో చేపట్టడమవుతుంది.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:– మేడమ్ మంత్రి గారు సమాధానం చెబుతూ నాబార్డ్ స్కీమ్ క్రింద ఫస్ట్ ఫేజ్ లో 34 గ్రామాలు ఫ్లోరైడ్ హేబిటేషన్స్‌గా మునుగోడు కాన్‌స్టిట్యుయెన్సీలో చేర్చామని అన్నారు. మా ప్రశ్నలో మేము అడిగింది ఈ ఫ్లోరైడ్ గ్రామాలకు సంబంధించి కృష్ణా నది నుంచి నీళ్లు తీసుకు వస్తారా, లేకపోతే అక్కడ ఉన్న సోర్స్ ట్రీట్‌మెంట్ చేసి చేస్తున్నారా? ఎందుకంటే అక్కడ ఉన్న సోర్స్ ట్రీట్‌మెంట్ చేసి చేస్తే చాలామటుకు ఫ్లోరైడ్ కోసం ట్రీట్‌మెంట్ ఇచ్చిన స్కీమ్స్ నల్గొండ జిల్లాలో ఫెయిల్ అయ్యాయి. ఎన్నో స్కీమ్స్ ఫెయిల్ అయ్యాయి. ఈ స్కీమ్స్ కూడా అదే మాదిరిగా చేస్తున్నారా, లేక కృష్ణా నుంచి తెస్తున్నారా?

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:– మాధవ రెడ్డి కెనాల్ దీనికి ప్రధానమైన సోర్స్‌గా వాడుతున్నాము. ఈ సోర్స్ ద్వారా తీసుకుపోయిన వాటర్ సరయిన రీతిలో ఫిల్టర్ చేసి ఫిల్టర్ బెడ్ నిర్మించి మళ్లీ స్కీములో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు నీరు అందించవచ్చు. ఫిల్టర్ బెడ్స్ నిర్మాణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చాలా పకడ్బందీగా ఏర్పాట్లు చేశాము. మొత్తం ప్రాజెక్టు విలువ రు.147 కోట్లు. 9 సిపిడబ్ల్యు స్కీమ్స్‌గా మార్చాము. దీనికి మెయిన్ సోర్స్ మాధవరెడ్డి కెనాల్. ఈ కెనాల్ ద్వారా తీసుకుని పరిశుభ్రమైన నీటిని సరఫరా చేస్తాము.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి):– అధ్యక్షా, దీని వల్ల ఇందుర్తి సిపిడబ్ల్యు స్కీమ్ క్రింద కోహెడ మొదలైన మండలాల్లో ఈ స్కీమ్స్ శాంక్షన్ అయ్యాయి. రు.15 కోట్లు శాంక్షన్ అయ్యాయి. రు.9 కోట్లు రిలీజ్ అయ్యాయి. ఈ డబ్బు ఇతరత్రా పెండింగ్ బిల్స్‌కు మళ్లించడం జరిగింది. ఇది మంత్రి గారి దృష్టికి ఉందా? ఫ్లోరైడ్, బ్రాకిష్ కంటెంట్ ఉన్న వాటర్ కేవలం

నల్గొండలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి స్కీమ్స్ చాలా ఉన్నాయి. ఫ్లోరైడ్ వాటర్ ఉన్న క్లస్టర్ ఆఫ్ విలేజెస్ తీసుకుని స్కీమ్ గ్రౌండ్ అయిన తరువాత దానిని పట్టించుకునే నాథుడు లేడు. ప్లంబర్ కాని, మెకానిక్ కాని లేరు. దానిని గురించి విచారణ చేయండి. 15, 20 గ్రామాలకు గాను ముందు రెండు, మూడు గ్రామాలకు నీరు సరఫరా చేస్తున్నారు. తరువాత గ్రామాలకు నీరు సరఫరా చేయలేక పోతున్నారు. ఆ స్కీములో ఉన్న ల్యాప్సెస్ వెరిఫై చేస్తే బాగుంటుంది. అదే విధంగా సిపిడబ్ల్యు స్కీమ్ ఏదైతే ఇందుర్తి లో రు.35 కోట్లకు రివైజ్ చేశారు. రివైజ్ కాగానే ఒరిజినల్ స్కీవ్ రు.15 కోట్లు ఇస్తే 60 గ్రామాలకు నీరు అందుతుంది. అది గవర్నమెంట్ వద్ద పెండింగ్ ఉంది దానిని కన్సిడర్ చేయమని కోరుతున్నాను. అలా చేస్తే ఫ్లోరైడ్, బ్రాకిష్ కంటెంట్ బాధితులకు రిలీఫ్ దొరుకుతుంది.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు ఈ ప్రశ్నలో నల్గొండ జిల్లాకు సంబంధించి ఫ్లోరైడ్ మంచినీటి సమస్య. బొమ్మా వెంకటేశ్వర్ గారు కరీంనగర్ జిల్లా ఇందుర్తి నియోజకవర్గ గ్రామాల గురించి చెప్పారు. రాష్ట్రంలో 8 వేల పై చిలుక గ్రామాలు ఫ్లోరైడ్ , బ్రాకిష్ కంటెంట్ గ్రామాలు ఉన్నాయి. రాబోయే మూడు సంవత్సరాలలో తప్పనిసరిగా వివిధ పథకాల ద్వారా వీటికి అన్నిటికి రక్షిత మంచి నీరును అందించే కార్యక్రమం చేస్తాము. వారు చెప్పిన గ్రామాలను వీటిలో తీసుకోవడం జరుగుతుంది.

ఉ 10 . 10

## జీరో అవర్

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, ఇది మెడికల్ అండ్ హెల్త్ మంత్రిగారికి సంబంధించిన విషయం . వైద్యవిధాన పరిషత్ 50 బెడెడ్ హాస్పిటల్ నర్సాపూర్ మండలంలో ఉంది . పేదప్రజలకు వైద్య సదుపాయం అందించాలన్న ఉద్దేశ్యంతో ఆ హాస్పిటల్ నిర్మించారు . పేరుకు 50 బెడెడ్ హాస్పిటల్ అయినా, 30 బెడెడ్ హాస్పటల్‌కు కావలసిన సదుపాయాలు కూడా అక్కడ ప్రొవైడ్ చేయడంలేదు . అంత పెద్ద హాస్పిటల్‌కు కూడా ఒకే డాక్టరు ఉండడం జరుగుతోంది . మొత్తం 7 పోస్టులకు 1 సివిల్ సర్జన్ , 4 క్యాజుయల్ డాక్టర్లు, 1 డెంటల్ సర్జన్ పోస్టులు ఉన్నా , ప్రస్తుతం ఒక్కరే డాక్టరు ఉండడం వలన పేదప్రజలు ఇబ్బందులకు గురి కావలసి వస్తున్నది . రోజూ రెండు వందల నుండి మూడు వందల వరకు అవుట్ పేషెంట్లు, 20 నుండి 25 వరకు ఇన్ పేషెంట్లు హాస్పిటల్‌కు రావడం జరుగుతుంది . ఎ ఎన్ ఎం పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి . యాక్సిడెంట్లు జరిగినప్పుడు అక్కడ ఒక్కరే డాక్టరు ఉండడం వలన దగ్గరలో వున్న గాంధీ హాస్పిటల్‌కు గానీ సంగారెడ్డి హాస్పిటల్‌కు గాని రిఫర్ చేయడం జరుగుతోంది . దానివలన చాలామంది ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు, సంఘటనలు ఎన్నో ఉన్నాయి . యాక్సిడెంట్స్ జరిగినప్పుడు పోస్ట్‌మార్టమ్ చేయడానికి డాక్టర్లు లేక పిలిపించే పరిస్థితి ఉంది . కాబట్టి వేకెంట్ పోస్టులు భర్తీచేయాలని కోరుతున్నాను . డెంటల్ సర్జన్ పోస్టు ఉంటే దానిని సెక్రటేరియట్‌కు డెప్యుటేషన్ కొరకు ఇవ్వడం జరిగింది . ఈ పోస్టులు వెంటనే భర్తీ చేసి పేదప్రజలకు వైద్య సదుపాయాలు కలిగించాలని కోరుతున్నాను . ఆదేవిధంగా హాస్పిటల్‌కు కావలసిన మెడిసెన్స్, ఎక్విప్‌మెంటు వంటి వాటిని సప్లయి చేయాలి . వెంటనే డాక్టర్లను కూడా వేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను .

డా ఎన్ జనార్థన రెడ్డి : మేడమ్, గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను . తగినచర్య తీసుకుంటాను .

డా కె హరిబాబు(విశాఖపట్నం) : అధ్యక్షా, నేను ప్రస్తావించే విషయం మత్స్యశాఖ మంత్రిగారికి సంబంధించింది . రాష్ట్రంలో తీరప్రాంతం ఉన్న 9 జిల్లాలకు సంబంధించి భావనపాడు, కళింగపట్నం, విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణాపట్నం ఓడరేవులు ఆధారంచేసుకుని తీరప్రాంత మత్స్యకారులు మత్స్యసంపద ఆధారంగా జీవిస్తున్నారు .

ఈరోజు చేపల వేటకు  వెళ్లే పడవలకు  ఉపయోగించే  పెట్రోలు, డీజిలు  ఆయిలు,  ధరలు పెరిగిపోవడం , మత్స్యసంపద లభ్యత తగ్గిపోవడం, ఇంటర్నేషనల్‌గా  చేపలు, రొయ్యల ధరలు  తగ్గడం వలన  మత్స్యకారుల వృత్తి  లాభదాయకం  కాకుండా పోతుంది .  వారికి  ప్రోత్సాహం  కలిగించడం కోసం వేటలో వారు  ఉపయోగించే బోట్లకు  వాడే  డీజిల్‌మీద  రాష్ట్రప్రభుత్వం అమ్మకంపన్ను  రాయితీ  కలిగించాలని  కోరుతున్నాను . రాష్ట్రప్రభుత్వం సేల్స్‌ట్యాక్స్‌మీద రాయితీ ఇస్తే  కేంద్రప్రభుత్వం సెంట్రల్ ఎక్సయిజ్‌లో రాయితీ ఇచ్చే  అవకాశం  ఉంది .  కేంద్రప్రభుత్వం రాయితీ మనం  ఉపయోగించుకోవాలంటే, రాష్ట్రప్రభుత్వం సేల్స్‌ట్యాక్స్‌పై  ఎగ్జంప్షన్  ఇవ్వాల్సిన  అవసరం  ఉంది .  ఈ విషయం  మంత్రిగారు  పరిశీలించాలి .  ఫిషింగ్  సీజన్ అయిపోతూ  ఉంది .  మళ్లీ జూన్  లోపల  కొత్తసీజన్ ప్రారంభమయ్యే  అవకాశం  ఉంది .  దానిలోపల  ఈ నిర్ణయం తీసుకుంటే  వారికి  ఉపయోగపడుతుంది .  ఇది  కాక  తుఫానులు వచ్చినపుడు కూడా  చాలామంది మత్స్యకారులు ప్రాణాలు  కోల్పోవడం  జరుగుతోంది .  అందువలన  వి . హెచ్ . ఎఫ్  కమ్యూనికేషన్  సెట్  మంజూరు కోసం  అనేకమంది దరఖాస్తు  చేసుకుని  ఎదురు  చూస్తున్నారు .  కాబట్టి వెంటనే  ఇవి మంజూరు చేసి  రాబోయే రోజులలో ప్రాణభయం లేకుండా చర్యలు తీసుకోవాలని  మీద్వారా  కోరుతున్నాను .

శ్రీ ఎన్ నరసింహా  రావు ః  గౌరవసభ్యులు  హరిబాబు గారు  చెప్పిన విషయం  నోట్  చేసుకోవడం జరిగింది .  అవి పరిశీలనలో వున్నాయి .

جناب سید سجاد – محترمہ اسپیکر صاحبہ یہ مسئلہ وزیر داخلہ سے تعلق رکھتا ہے شہر حیدرآباد .........

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, it is an important issue. Let the Hon'ble Minister for Home respond to it. Otherwise, let the Minister say whether it is 'Yes' or 'No'. Being a Minister in the Government, he knows everything.

**جناب سید سجاد۔** ہوم منسٹر صاحب کو معلوم تھا یہ مسئلہ آئیگا اس لئے وہ عین وقت چلے گئے ہیں۔ آج شہر حیدرآباد میں پولیس راتوں کے وقت مساجد میں گھس کر مساجد کے تقدس کی بے حرمتی کررہی ہے۔ پرسوں رات میں مسجد چوک میں پولیس رات کے وقت گھس کر چیکنگ کے نام پر بے حرمتی کی ہے۔ یہ ایک تاریخی مسجد ہے۔ ڈی۔سی۔پی۔ انٹلیجنس مسٹر سرینواسلو جو مخالف مسلم ذہین رکھتے ہیں وہ چن چن کر مسلمانوں کو نشانہ بنارہے ہیں۔ میں حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ مسلمانوں کو عبادت کرنے نہیں دیا جارہا ہے۔ مخالف مسلم ذہین رکھنے والے پولیس آفیسرس مساجد میں گھس رہے ہیں اور بے حرمتی کررہے ہیں۔ کیا آندھراپردیش میں کلیان سنگھ کی حکومت ہے۔ اگر کلیان سنگھ کی حکومت ہے تو آپ کو سونچنا پڑیگا۔ تھوڑے ہی دنوں کے اندر آپ کو بھی ادھر( opposition ) بیٹھنا پڑیگا۔ اقلیتوں پر ایسے ظلم کرتے جارہے ہیں۔ آپ کو کل کے نتائج پر سبق سیکھنا چاہیئے مسجد معراج زنجن کالونی نواب صاحب کنٹہ میں واقع ہے اس مسجد کے تحت دو کمرے ہیں' اس دوکمروں میں اساتذہ رہتے ہیں۔ ان کو خالی کرنے کیلئے پولس ظلم کررہی ہے۔ شہر حیدرآباد میں مساجد کے انتظامی کمیٹیوں کو پریشان کیا جارہا ہے۔ پولیس کمشنر نے مساجد کے کمیٹیوں کی ایک میٹنگ طلب کی تھی۔ ان کمیٹیوں پر نئی نئی پابندیاں لگائی جارہی ہیں جیسا کہ کون مسجد کو نماز پڑھنے کیلئے آرہا ہے اور کون جارہا ہے اس کی نگرانی کرنا۔ میں حکومت سے پوچھنا چاہتا ہوں کہ کیا آپ فرقہ پرست ذہین رکھنے والے سنگھ پریوار ، وی۔ایچ۔پی۔ جماعتوں کی دوستی کو نبھانا چاہتے ہیں۔ شہر حیدرآباد سے جو لوگ بابری مسجد کے پاس پوجا کرنے کیلئے جارہے ہیں انھیں تو نہیں روکا جارہا ہے۔ جو لوگ لٹھ اور تلوار چلانے والے ہیں جیسے آر۔ایس۔ایس۔ اور بی۔جے۔پی۔ پر کوئی پابندی نہیں لگائی جاتی ہے۔ لیکن ہمارے مساجد کے انتظامی کمیٹیوں پرپابندیاں لگانے کی کوششیں کی جارہی ہیں۔ وزیر داخلہ سے میں اور ہماری پارٹی مطالبہ کرنا چاہتی ہے کہ اگر ایسے واقعات آئندہ رونما ہونگے تو شہر حیدرآباد کے اندر ہم احتجاج کرینگے.......

---

:Interruption:

اقلیتی لوگوں کے ساتھ دشمنی کی جارہی ہے -آپ کی حکومت بھی باقی رہنے والی نہیں ہے آپ کو بھی ادھر اپوزیشن میں بیٹھنا پڑیگا - اترپردیش، اترانچل اور پنجاب کے نتیجوں سے سبق سیکھنا چاہیے - مسلمانوں کے ساتھ دشمنی کرنے سے کیا نتیجہ نکلا -مسلمانوں پر ظلم نہ کریں ورنہ مجلس اتحادالمسلمین احتجاج کریگی -

---

మేడమ్ స్పీకర్ ః సయ్యద్ సజ్జాద్‌గారు మాట్లాడినదాంట్లో అభ్యంతరకరమైన కామెంట్స్ ఉంటే వాటిని రికార్డుల నుండి తొలగిస్తున్నాను .

مسٹر ٹی دیویندر گوڑ-زیرو اوور میں اتنی بڑی تقریر کرینگے تو میں کیا جواب دونگا-آپ کبھی کلیان سنگھ بول رہے ہیں کبھی کچھ بول رہے ہیں-آپ سیدھا سوال کیجئے میں اس کا جواب دونگا - یہاں پر بلکل امن ہے کسی بھی قسم کی کوئی گڑبڑی نہیں ہے اور نہ کسی کو بھی گڑبڑی کرنے کی اجازت دی جائیگی -

---

మేడమ్ స్పీకర్ ః జీరో అవర్లో ఆన్సర్ వస్తుందా ? Please resume your seat.

శ్రీ సున్నం రాజయ్యః అధ్యక్షా, ఇది ఉన్నత విద్యాశాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం .

MADAM SPEAKER: You please come in another form.

SRI ASADUDDIN OWAISI: Managing Committees are being called over here. It is a very important issue. Already to-day morning we have given an Adjourment Motion. Now, it is only a matter of clarification.

SRI T. DEVENDER GOUD: If the Hon'ble Member comes in another form, I will definitely give reply. The Government is prepared to answer to anything that poses to it. As it is Zero Hour, we cannot give immediate reply. It requires some time to get the factual information. It is left to the Hon'ble Speaker. If the Chair directs me and gives me some time, I will definitely answer to the Member.
ఉ.10.20

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఇది ఉన్నత విద్యాశాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం . వారు సభలో లేరు. రాష్ట్రంలోని ఎయిడెడ్ కళాశాలల నిర్వహణ కోసం, ఇతర అవసరాల కోసం నిధులను యాజమాన్యమే సమకూర్చుకుంటుంది. కానీ ఆ రకంగా చేయకుండా, యస్‌సి, యస్‌టి విద్యార్థుల నుండి కూడా నిర్వహణ వ్యయం క్రింద రు. 5000 నుండి రు. 6000 దాకా నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. పరీక్షల సమయంలో ఈ డబ్బు కట్టకపోతే హాల్ టికెట్ యివ్వము అని యిబ్బందిపెడుతున్న పరిస్థితి వుంది. ఉదాహరణకు హైదరాబాదు నగరంలోని గన్‌ఫౌండ్రీ దగ్గరున్న కళాశాలలో రు. 5000 నుండి రు. 6000వరకు కడితే గాని యస్‌సి, యస్‌టి విద్యార్థులను కళాకశాలలో ప్రవేశించనివ్వడం లేదు. ప్రభుత్వం యస్‌సి, యసేటి విద్యార్థులకు ఉచిత విద్యాసౌకర్యాలను కల్పిస్తున్నప్పటికి, మరొక వైపు ఈ రకంగా యిబ్బందిపెట్టే పరిస్థితి వుంది. అందువల్ల ఈ విద్యార్థుల విషయంలో ఈ రకంగా డబ్బు వసూలు చేయకుండా పరీక్షల్లో పాల్గొనే విధంగా , కళాశాలకు వెళ్లే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ రకమైన విధానాన్ని అదుపు చేయవలసిందిగా కోరుతున్నాను. ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు సభలో లేరు. ఎవరు నోట్ చేసుకున్నారో తెలియదు. జవాబు యిప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: గౌరవసభ్యులు రాజయ్యగారు చెప్పింది సవివరంగా నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారితో చెప్పి చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి సిహెచ్. జగదీశ్వరి(అల్లవరం): అధ్యక్షా, అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు . తూర్పుగోదావరి జిల్లా అల్లవరం నియోజకవర్గంలోని అల్లవరం మండలంలోని కోడి గ్రామంలో బాలుర రెసిడెన్షియల్ పాఠశాలకు గౌరవముఖ్యమంత్రిగారు, వారు ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలను చేపట్టిన తరువాత శంఖుస్థాపన చేయడం జరిగింది. కానీ యింతవరకు నూతన భవన నిర్మాణం చేయడం జరగలేదు. వెంటనే అక్కడ భవన నిర్మాణం చేపట్టవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు: గౌరవసభ్యురాలు చెప్పింది సంబంధిత మంత్రిగారికి తెలియజేసి, చర్యలు తీసుకోవలసిందిగా తెలియజేయడం జరుగుతుంది.

శ్రీమతి జోహార్ మోచర్ల(ఆచంట): అధ్యక్షా, మొదటిసారిగా అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు. ఇది మేజర్ యిరిగేషన్‌కు సంబంధించిన యిష్యూ. పశ్చిమగోదావరి జిల్లాలోని ఆచంట నా నియోజకవర్గం . ఆచంట డ్రెయిన్ విషయమై

గతంలో కూడా శాసనసభలో చెప్పడం జరిగింది. అక్కడ చాలామంది పైలేరియా తదితర వ్యాధులతో బాధపడుతున్నారు. ఆచంట పడమట డ్రెయిన్ 0. 00 నుండి 2 కిలోమీటర్స్ వరకు, దక్షిణ డ్రెయిన్ 0. 00 నుండి 1.5 కిలోమీటర్స్ వుంది. దీని విషయమై యస్ఇ, / ఇయల్ఆర్ / డిడబ్ల్యుయస్/యస్ఎల్ఎక్యు/ యస్యన్ఒ/843 సిఇ, తేది 8.9.2001 ని సూపరింటెండింగ్ ఇంజనీర్, భీమవరం వారు జారీ చేయడం జరిగింది. దీనికి మరమ్మత్తుల నిమిత్తం ఒక లక్షా 60 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అదేరకంగా 0.5 కిలోమీటర్స్‌కు ఒక లక్షా 10 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. కానీ పనులు మాత్రం చేపట్టడం జరగలేదు. ఫైల్ క్లోజ్ అయినట్లు తెలిసింది. మేము ఎర్రమంజిల్ ఆఫీస్‌కు లెటర్ వ్రాశాము. త్వరలో ఈ పనులు చేపట్టవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: గౌరవసభ్యురాలు రెయిజ్ చేసిన యిస్యూ నోట్ చేసుకున్నాము. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

## అర్జీల సమర్పణ

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి): అధ్యక్షా, రాష్ట్రంలోని నిరుద్యోగులైన 2500 మంది హెల్త్ అసిస్టెంట్స్ యిచ్చిన పిటిషన్ యిది. జీవో నం . 345, తేదీ 3.11. 2000 యిచ్చారు. పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ సున్నం రాజయ్య: రంగారెడ్డి జిల్లాలోని అనియత విద్యా బోధకులు పెట్టుకున్న పిటిషన్ తమకు పంపుతున్నాను.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

మేడమ్ స్పీకర్: టీ విరామం కొరకు సభను 10 నిమిషాలు వాయిదా వేస్తున్నాను.

( సభ ఉదయం 10. 27 గంటలకు టీ విరామం కొరకు వాయిదాపడింది. )

(టీ విరామనంతరం సభ తిరిగి ఉదయం 10.47 నిమిషాలకు సమావేశమయింది)

(గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## ప్రకటన

## 2002-2003వ సంవత్సరపు బడ్జెట్‌పై కోత తీర్మానములు ప్రతిపాదించుట

"I am to announce to the House that the Cut Motions to the Demands for Grants for Budget for 2002-2003 will be received upto 5.00 p.m. on Thursday, the 28th February, 2002."

## ప్రభుత్వం దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయములు

### 1. అక్షర సంక్రాంతి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి తీసుకున్న చర్యలను గురించి

శ్రీ మండవ వేంకటేశ్వరరావు :-అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ప్రణాళికలో అంతర్భాగంగా నిరక్షరాస్యతా నిర్మూలన అతి ముఖ్యమైన అంశంగా భావించడమైనది. విధాన రూపకల్పనకు, అమలు ప్రక్రియకు మార్గదర్శకంగా ఉండటానికి రాష్ట్ర ప్రభుత్వం 'అందరికీ విద్య ' అనే మిషన్ ఏర్పాటు చేసింది. దీనిలో ప్రముఖ విద్యావేత్తలు, ప్రముఖ పండితులు, ప్రజాప్రతినిధులు, పరిపాలకులు, సమాజ కార్యకర్తలు, ప్రభుత్వేర సంస్థల ప్రతినిధులుంటారు. రాష్ట్ర ప్రభుత్వం, వయోజన అక్షరాసత్యను నిరంతర సంస్థల ప్రతినిధులుంటారు. రాష్ట్ర ప్రభుత్వం, వయోజన అక్షరాస్యతనుస నిరంతర విద్య నేర్చుకునే ప్రక్రియలో ఒక భాగంగా ఉద్దేశిస్తున్నది. 5-15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అందించే మార్గాన్ని

మెరుగుపరుస్తూ, 15-35 సంవత్సరాల వయస్సు గల వయోజనులైన నిరక్షరాస్యుల అభ్యసన అనుగుణంగా అక్షర సంక్రాంతి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ రెండు కార్యక్రమాలు మిషన్ పరిధిలో రెండు ప్రధాన అంశాలు.

2001వ సంవత్సరంలో నిర్వహించిన తాజా జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 7 సంవత్సరాలు, అంతకు మించిన వయస్సు గల జనాభాలో అక్షరాస్యత 61.11 శాతంగా ఉంది. 1991 సంవత్సరంలో ఈ అక్షరాస్యతా శాతం 44.09 మాత్రమే ఉంటే ఈ దశాబ్దంలో 17 శాతం పెరిగింది. గత దశాబ్దాలలో ఎన్నడూ లేని పెరుగుదుల ఈ దశాబ్దంలో కనిపిస్తున్నది. నిరక్షరాస్యతా శాతం ముఖ్యంగా మహిళలలో గణనీయంగా తగ్గింది. 1991 వ సంవత్సరంలో 20 శాతం కంటె తక్కువ అక్షరాస్యతతో 41 మండలాలు ఉండగా, 2001 సంవత్సరంలో ఒకే ఒక మండలం ఉంది. ఈ రోజు 20 శాతం కంటే తక్కువ పురుషుల అక్షరాస్యత ఉన్న మండలం ఏదీ లేదు. మహిళలలో నిరక్షరాస్యత చాల తగ్గుతోంది. 1991లో మహిళాఅక్షరాస్యత 20 శాతం కంటె తక్కువుగా ఉన్న మండలాలు 448 ఉండగా, 2001లో 14 మండలాలు మాత్రమే ఉన్నాయి. వయోజన విద్యా కార్యక్రమాలకు ముఖ్యంగా సంపూర్ణ అక్షరాస్యతా ఉద్యమాలు, ఇటీవలనే ప్రారంభించిన అక్షర సంక్రాంతి కార్యక్రమాలకు ఇచ్చిన ప్రాధాన్యత వల్లనే ఇది సాధ్యపడింది. మొదట్లో కొన్ని కేంద్రాలకు పరిమితమై ప్రారంభింపబడి 1990-1997 మధ్యకాలంలో ఒక ఉద్యమ స్ఫూర్తితో అమలుచేయడమయింది. ఈ కాలంలో సుమారు 80 లక్షల మంది నిరక్షరాస్యులు అక్షర జ్ఞానం సంపాదించారు.

అక్టోబరు ,2000 నుండి ఏప్రిల్ 2001 వరకు నిర్వహించిన అక్షర సంక్రాంతి మొదటి దశ నిర్దేశించిన రెండు ప్రాథమిక వాచకాలను సుమారు 29 లక్షల మంది పూర్తి చేశారు. మరల ఈ సంవత్సరంలో మరోసారి అక్షర సంక్రాంతి కార్యక్ర మాన్ని చేపట్టడం జరిగింది. 2001వ సంవత్సరం అక్టోబరు 2వ తేదీ నుండి 2,66,757 కేంద్రాలలో 34.40 లక్షల మంది చదువుకుంటున్నారు. ప్రస్తుతం 25.16 లక్షల మంది హాజరవుతున్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ కార్యక్రమం ఏప్రిల్ వరకు కొనసాగుతుంది. అక్షర సాధనను అంచనా వేయటానికి ఏప్రిల్ మొదటి వారంలో ఒక పరీక్ష నిర్వహించాలని ప్రతిపాదించడమయినది.

క్రొత్తగా అక్షరాస్యులైన వారు తమ అక్షరాస్యత నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవడానికి నిరంతర విద్యా కేంద్రాలను స్థాపించే పనిని ప్రభుత్వం చేపట్టింది. నేటి వరకు 19 జిల్లాల్లో 13,840 కేంద్రాలు పనిచేస్తున్నాయి. మధ్యలో చదువు మానేసిన వారికి విషయ జ్ఞానం పెంపొందించుకోవడానికి, నూతన అక్షరాస్యులకు దోహదపడే విధంగా గ్రంథాలయాలను, నిరంతర విద్యా కేంద్రాలను , ఓపెన్ స్కూల్స్‌ను ఒకే చోట కేంద్రీకరించి సామాజిక విద్యా కేంద్రాలుగా రూపొందించాలని ప్రతిపాదించడమైనది.

అక్షరాస్యత రంగంలో గణనీయమైన ప్రగతిని సాధించాం . కాని ఇంకా 80 లక్షల మంది వయోజన నిరక్షరాస్యులున్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో వీరిని అందరిని అక్షరాస్యులుగా మార్చడానికి కృషి చేయాలన్నది రాష్ట్ర సంకల్పం. శాసనసభ్యులు, అక్షరాస్యత కార్యకర్తలు, పంచాయితీ రాజ్ సంస్థలు, కార్పోరేటు సంస్థలతో సహా పెద్ద ఎత్తున విభిన్న వర్గాల ప్రజలను భాగస్వాములుగా చేసి ఈ కార్యక్రమాన్ని అతి త్వరగా అమలుపరచడం భవిష్యత్ కార్యక్రమంలోని కీలకాంశాలు .

అక్షరాస్యత ఉద్యమంలో పౌర సమాజ సభ్యులందరి క్రియాశీలక ప్రమేయం అవసరమన్న వాస్తవాన్ని గుర్తించి, జిల్లా, నియోజక వర్గం , గ్రామ స్థాయిలో అనేక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో శాసనసభ్యులు, స్థానిక సంస్థల ప్రతినిధులు క్రియాశీలక భాగస్వాములుగా వుంటారు. 2002 జనవరిలో జరిపిన 16వ విడత జన్మభూమి కార్యక్రమంలో అక్షరాస్యత ప్రగతిని గ్రామ స్థాయిలో సమీక్షించడం జరిగింది.

అంకిత భావం గల వాలంటీర్ల సహాయంతో, ఉద్యమ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టేందుకు అనేక జిల్లాలు అత్యంత అనుకూల వాతావరణాన్ని కల్పించాయి. ఈ ఉత్తేజం రాష్ట్రమంతటా వ్యాపించవలసి ఉంది.

ఈ నిరక్షరాస్యతా నిర్మూలన కార్యక్రమాన్ని ఒక పవిత్ర ఉద్యమంగా చేపట్టి సామాజిక పరివర్తనకు దారితీసే విద్యా బోధన మహత్తర ప్రక్రియలో రాష్ట్రంలోని పౌరులందరూ క్రియాశీలక భాగస్వాములు కావాలని ప్రభుత్వం ఆహ్వానిస్తోంది.
ఉ.10.50

శ్రీ కొండబాల కోటేశ్వరరావు :- అధ్యక్షా, అన్నిటికంటే ప్రధానమైనది అక్షరాస్యత అని, చదువు లేకపోతే అక్షర జ్ఞానం లేకపోతే ఆ ప్రాంతం గానీ, ఏ వ్యక్తి గానీ అభివృద్ధిపథంలో నడవడానికి వీలు లేదని అనుభవంలో మనం చూసిన సత్యాలని మనవి చేస్తున్నాను. ఒకసారి మనం చూస్తే, ఏ ప్రాంతం అభివృద్ధి అయినా ప్రపంచంలో గాని, ఏ దేశంలో గాని అందరి కంటే అభివృద్ధి పథంలో ముందడుగులో ఉన్న వారు దానికి కారణం సంపూర్ణ అక్షరాస్యతను సాధించడమేనని మనం గుర్తుంచుకోవాలి. అందుకనే 54 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ఇంకా మనం అక్షరాస్యతా కార్యక్రమాన్ని ఒక ప్రత్యేక కార్యక్రమంగా తీసుకుని, అందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని, అప్పుడే మన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయనే అభిప్రాయంతో ఆ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నాం. అందుకే దీనికి దోహదం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని మన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో తీసుకోవడం చాలా ముదావహమని నేను భావిస్తున్నాను. అభివృద్ధికి ఆలవాలం కావాలంటే, అభివృద్ధి జరగాలంటే అక్షరాస్యత మనం సంపూర్ణంగా సాధించుకోవాలి. జ్ఞానాన్ని పెంపొందించుకుంటూ, విజ్ఞానాన్ని సమకూర్చుకోవాలని, అక్కడే అభివృద్ధి ఉంటుందని దానికి నాందిగా ఈ కార్యక్రమం తీసుకున్నాం.

ఎప్పుడో పూజ్య బాపూజీ చెప్పినది మనం గుర్తు చేసుకుంటే, "" Each one teach one " అని ప్రతి ఒక్కరూ విద్యావంతులైన వారు అక్షర జ్ఞానాన్ని ఇంకొకరికి కల్పించే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకుంటే, ఈ భారతదేశంలో ఏనాడో నిరక్షరాస్యత సంపూర్ణంగా నిర్మూలించబడేది అనడానికి ఎటువంటి సందేహమూ లేదు. సామాజిక కార్యక్రమమైన ఈ బృహత్తర కార్యక్రమాన్ని మనందరం నిర్లక్ష్యం చేయడం వల్లనే ఇది ఒక ప్రభుత్వ కార్యక్రమంగా తిరిగి రూపుదిద్దుకోవలసిన ప్రత్యేక పరిస్థితులు వచ్చాయి. అందుకనే సామాజిక కార్యక్రమంగా అక్షరాస్యులైన ప్రతి ఒక్కరూ ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా, మన నైతిక బాధ్యతగా తీసుకుని, మన ప్రక్కవారికి, పొరుగువారికి నిరక్షరాస్యులకు అక్షర జ్ఞానాన్ని నేర్పించే కార్యక్రమంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని నేను గుర్తు చేస్తున్నాను.

మనం ఈ కార్యక్రమాన్ని తీసుకుని రెండు సంవత్సరాలు దీని మీద ప్రత్యేక దృష్టిని పెట్టడం వల్ల ప్రభుత్వానికి నిర్దిష్టమైన, ప్రత్యేకమైన లక్ష్యం ఉండటం వల్ల 2005 సంవత్సరం నాటికి రాష్ట్రంలో ఉండే నిరక్షరాస్యులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే కార్యక్రమంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకోవడం వల్ల అందరినీ ఇన్‌వాల్వు చేయడం వల్ల, ఈ కార్యక్రమం ఒకటి రెండు సంవత్సరాలలోనే పూర్తి అవుతుంది. దశాబ్దం మొదట్లో 44 శాతం ఉన్న అక్షరాస్యతా శాతం ఈ నాడు 61 శాతానికి పెరిగి, 17 శాతానికి అక్షరాస్యతను పెంచుకోగలిగాము. అందుకని ఇది ఈనాడు మనందరి బాధ్యత.

ఈనాడు కొత్తగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రతి చోట ప్రజా ప్రతినిధులున్నారు. పంచాయతీలలో కార్యదర్శుల వ్యవస్థ అమలులోకి వచ్చింది. గ్రామ పరిపాలన చేపట్టడానికి, సహాయ పడటానికి కార్యదర్శులున్నారు. గ్రామం ఒక యూనిట్‌గా అనేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. మండల స్థాయిలో కమిటీలున్నాయి. అట్లాగే నియోజకవర్గ స్థాయిలో శాసనసభ్యుల నేతృత్వంలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలు ఒక సామాజిక బాధ్యతగా మనందరం

తీసుకుంటే 2005 కంటే ముందుగానే మనం సంపూర్ణ అక్షరాస్యతను సాధించుకోగలుగుతామని మనవి చేస్తున్నాను. అందుకని, మనందరం ఈ కార్యక్రమాన్ని తీసుకోవాలి. అక్షరాస్యత 17 శాతం పెరగడంతో సరిపోదు, ఇంకా ఉన్న నిరక్షరాస్యతను గుర్తించడం జరిగింది. ఇందులో మొదటి దశ పూర్తయింది. రెండవ దశ తీసుకుంటున్నాము. దీనిని కూడా సమర్థవంతం గా అమలు చేసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకని ఈ కార్యక్రమంపై మనందరం గ్రామ పంచాయతీ స్థాయిలో దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. నిరంతర విద్యా కేంద్రాలు, గ్రంథాలయాలు అనేకం స్థాపించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందని చెప్పారు. అక్షరజ్ఞానం కలిగిన వారు కేవలం అక్షర జ్ఞానంతో సంతృప్తి పడాల్సిన పరిస్థితులు లేవు. ఆ జ్ఞానాన్ని ఇంకా పెంపొందించుకోవడానికి, ఉన్నత విద్యావంతులు కావడానికి నిరంతర విద్యా కేంద్రాలు, గ్రంథాలయాల ద్వారా ఇంకా ఈ వ్యవస్థను ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉంది. అన్నిటి కంటే ముందు మనం రిసోర్స్ పర్సన్సు, చదువుకున్న వారి ద్వారా అక్షరాస్యతను సంపూర్ణంగా సాధించే దిశగా ఆ కార్యక్రమాన్ని చేపట్టి, త్వరలోనే మనం ఆశించిన ఫలితాలను సాధించుకోగలుగుతామని మనవి చేస్తున్నాను. దీనిని ఒక సామాజిక బాధ్యతగా తీసుకుంటున్నాము. ఈ లక్ష్యాన్ని సాధించుకోడానికి అందరూ బాధ్యతాయుతంగా ముందుకు పోవాలని, ప్రజాప్రతినిధులమైన మనం, అట్లాగే స్థానిక సంస్థలుంటే ఆ ప్రజాప్రతినిధులు, అట్లాగే చాలా మంచి కార్యక్రమాలను చేపడుతున్న టీచర్సు , రిసోర్స్ పర్సన్సు ప్రతి ఒక్క గ్రామంలో అందరూ ఇన్‌వాల్వు కావాలని కోరుతున్నాను. నేను ఈ మధ్య రెండు మూడు మం డలాలను రెవ్యూ చేశాను. అట్లాగే అధికారులు కూడా ఇందులో భాగస్వాములు కావాలి. ప్రతి వారం మండలంలో ఉండే అధికారులు, నోడల్ ఆఫీసర్సు ఆ గ్రామాలను సందర్శించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అనేక మంది మంచి సలహాలు చెప్పారు.

ఉ 11 . 00

అలాగే ప్రతివ్యక్తి డివిజన్‌ను 4, 5 యూనిట్లు పెట్టుకుని , ఆ యూనిట్ల బాధ్యత అందరూ తీసుకుని అప్రతిహతంగా వ్యవస్థను ముందుకు తీసుకుపోవాలనీ, నిరంతరం సాగే కార్యక్రమాన్ని కొనసాగించాలనీ, లక్ష్యాన్ని మనం ముందుగానే సాధించడానికి అందరూ కృషి చేయాలని మరొకసారి మనవి చేసుకుంటూ మంచి సామాజిక కార్యక్రమం తీసుకున్నందుకు, ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ మండవ వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు అందరికీ మనవి చేస్తున్నాను . మంత్రిగారు చెప్పేది ఏమీలేదని అనడం వాస్తవం . ఇక్కడ ఉన్న సభ్యులు చేయాల్సింది చాలా ఉందని నేను వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను . ఇది ప్రభుత్వ బాధ్యతనీ, లేక ఇది ఇలాగే జరిగిపోతుంది , ఇది ఒక సంప్రదాయం అని కాకుండా ఈ కార్యక్రమం మనమందరం తీసుకోవాలని కోరుతూ, ఇప్పుడు దేశంలో 65 శాతం లిటరసీ ఉంది . మన రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో 17 శాతం ఈ దశాబ్ద కాలంలో పెంచుకున్నా, ఇంకా 61 శాతం ఉంది కాబట్టి ఈ కార్యక్రమాన్ని ఒక మహా ఉద్యమంగా తీసుకుని వెళ్లాలనే ఉద్దేశ్యంతో ప్రతిజిల్లాలో నియోజకవర్గం వారీగా కమిటీ మీటింగులు పెట్టుకున్నాము . మిమ్ములను అధ్యక్షులను చేశాము . మంచి ఉద్దేశ్యంతో చేశాము కాబట్టి మీరు కూడా బాధ్యత తీసుకుని వచ్చేసారి మంచి ప్రణాళిక, సలహాలతో పాట్లు ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకునివెళ్లే విధంగా కృషిచేయాలని కోరుకుంటూ, గౌరవసభ్యులు చెప్పినట్లు ఈ 2, 3 నెలల్లో కార్యక్రమం ఏర్పాటుచేసి అందరు ప్రజాప్రతినిధులను భాగస్వాములు అయ్యేవిధంగా గ్రామపంచాయతీలలో ఏవిధంగా డెవలప్‌మెంటు కార్యక్రమాలు రెవ్యూ చేసుకుంటున్నాయో, ఆ గ్రామాలలో ఉండే స్కూల్ ఎడ్యుకేషన్, నిరంతర విద్యా కేంద్రాలు గానీ సంపూర్ణ అక్షరాస్యతను రెవ్యూ చేసుకుని గ్రామాలలో మిగిలిపోయిన 15 సంవత్సరాలలోపు పిల్లలకు స్కూలుకు తెచ్చే బాధ్యత మీ ఆధ్వర్యంలో జరగాలని, మిగిలిన పెద్దలు ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛంద కార్యక్రమంగా ఎంకరేజ్ చేసి ఉద్యమాన్ని బలపరచాలని కోరుకుంటూ అందరూ దీనిని గుర్తించినందుకు సభ్యులందరికీ మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

## 2. సహకార బ్యాంకులు రైతుల ఋణములను ఒకేసారి పరిష్కరించుట గురించి

శ్రీ చిక్కాల రామచంద్రరావు : అధ్యక్షా,ఆప్కాబ్స్/జిల్లా సహకార కేంద్రబ్యాంకులు ఇచ్చిన రుణాలు, అడ్వాన్సులను నాబార్డ్ మార్గదర్శక సూత్రాల ప్రకారం ఒకే పర్యాయం పరిష్కారం చేయడం కోసం ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో అపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ ( ఆప్కాబ్ ) ఒక పథకాన్ని రూపొందించింది . ఈ పథకాన్ని ప్రభుత్వం ఆమోదించి, ఉత్తరువులు జారీ చేసింది . వ్యాపారం/కార్యకలాపాలు/ప్రయోజన స్వభావాలతో సంబంధంలేకుండా, 31 3 . 1998 తీదీనాటికి నష్టానికి గురి అయ్యాయని అనుమానంగా వున్న లేదా నష్టానికి గురి అయినట్టి అన్ని రంగాలలోని నిరుపయోగంగా పడివున్న, 31 . 3 . 1998 తేదీనాటికి నాశిరకంగా వర్గీకరించబడి వున్నట్టి నిరుపయోగంగా పడివున్నట్టి, దరిమిలా నష్టానికి గురి అయ్యాయని అనుమానంగా వున్న లేదా నష్టానికి గురి అయిన కేటగిరీల ఆప్‌కాబ్, డి . సి . సి . బిల ఆస్థులు, పరిష్కారానికి అర్హమవుతాయన్నది ఈ పథకం ముఖ్యాంశాలు . తిరిగి వసూలు కాదని అనుమానంగా వున్న 31 . 3 . 1998 తేదీనాటికి మూడు సంవత్సరాలు అంతకుపైబడి నుండి వున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పి ఎ సి ఎస్ ) స్థాయి బకాయిలను ఈ పథకం క్రిందకి తీసుకు రావడమవుతుంది .

వ్యక్తిగత రుణ గ్రహీత ఒక్కొక్కరికీ రు . 5 . 00 లక్షలు, సంస్థాగత రుణ గ్రహీత ఒక్కింటికీ రు 500 .00 లక్షలకు మించని మొత్తంలో మిగిలివున్న బకాయిలను ఈ పథకం క్రిందికి తీసుకు రావడమవుతుంది .

మోసం, దుర్మార్గానికి సంబంధించిన కేసులు, ఉద్దేశ్యపూర్వకంగా ఎగవేతదారుల కేసులు, వసూలు ఏర్పాట్లకు టైఅప్ అవుతున్న రుణాలు, ప్రభుత్వం పూచీ ఇచ్చిన రుణాలు మొదలైనవాటి పరిష్కారం కోసం ఈ పథకాన్ని వర్తింపజేయడం జరగదు .

పరిష్కారం పథకాన్ని కూడా రూపొందించడం జరిగింది . దీనిక్రింద నష్టానికి గురి అయింది అనుమానం కలిగన లేదా నష్టానికి గురి అయిన తేదీనాటికి వడ్డీతో సహా అకౌంటులో మిగిలివున్న మొత్తం బకాయిలకు, ఈ పథకాన్ని వర్తింప చేయడమవుతుంది . అపరాధపు వడ్డీ, న్యాయ, తదితర చార్జీలను మాఫీ చేయడమవుతుంది .

పరిష్కారంలో తేలిన మొత్తాన్ని ఒకేసారి వసూలు చేయడమవుతుంది . అయితే, రుణగ్రహీతలు ఒకేసారి మొత్తాన్ని చెల్లించలేకపోయినప్పుడు, 25 శాతం పరిష్కార మొత్తాన్ని అప్పటికప్పుడు చెల్లించాలి . మిగిలిన మొత్తాన్ని ఒక సంవత్సరం కాలంలోపల వాయిదాలలో చెల్లించవచ్చును . దీనిపై 12 శాతం చొప్పున వడ్డీ విధించడమవుతుంది .

ఒకే పర్యాయం పరిష్కారం క్రింద ఇచ్చిన సహాయాన్ని, ఆప్కాబ్, డిసిసిబిలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు భరిస్తాయి .

నిర్వాహక మార్గదర్శక సూత్రాలను రూపొందించడం జరిగింది . నిర్ణయాలు తీసుకోవడం కోసం 3 అంచెల స్థాయిలో కమిటీలను ఏర్పాటుచేయడమవుతుంది . ఈ పథకం విచేచన రహితంగా, విచక్షణా రహితంగా వుంటుంది . మార్గదర్శక సూత్రాల ప్రకారం దీనిని ఖచ్చితంగా అమలు పరచడమవుతుంది . ఈ సదుపాయాన్ని కోరుతున్న రుణగ్రహీతల నుండి అందిన దరఖాస్తుల ద్వారా మాత్రమే పరిష్కారం కోసం కేసులనన్నింటినీ పరిశీలించడమవుతుంది . కేసులను ఆకర్షించడం కోసం ఈ పథకాన్ని 31 . 3 . 2002 తేది వరకు అమలులో వుంచడమవుతుంది . పరిష్కారాలన్నింటినీ 30 . 6 . 2002 తేదీకి ముందే పూర్తి చేయడమవుతుంది . ఇచ్చిన సమయాన్ని పొడిగించవలసిందని నాబార్డును కోరడమవుతుంది . వారు దీనిని అంగీకరించినట్లయితే, పథకాన్ని 2002 సెప్టెంబరు వరకు అమలు చేయడమవుతుంది .

ఈ పథకం రుణాలు తీసుకున్న రైతులు అలాగే సహకార పరపతి సంస్థలకు ప్రయోజనంగా వుంటుంది . దీనిని వాణిజ్య, జాతీయ బ్యాంకులు ఒకే పర్యాయం పరిష్కార పథకంతో పోల్చవచ్చును .

డా. జి చిన్నా రెడ్డి ః అధ్యక్షా, కోపరేటివ్ బ్యాంకులలో ఒన్ టైం సెటిల్‌మెంట్ ఫెసిలిటీ ఇవ్వాలని ఇదే అసెంబ్లీ ఫ్లోర్ పైనుండి గత సంవత్సరం నుండి ఈ పక్షం నుండి పోరాడుతున్నాను . గతంలో క్యాబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేశాము . ఈ విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది . కనీసం ఈ రోజయనా దీనికి మోక్షం వచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . దీనిపై నిర్ణయం తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ నాన్ పెర్‌ఫామింగ్ ఎసెట్స్ అని గౌరవ మంత్రివర్యులు మనవిచేశారు . వన్ టైం సెటిల్‌మెంట్ ఫెసిలిటీ మార్చి 31 95 వరకే ఈ ఫెసిలిటి వర్తింపజేయడం జరిగింది . మీ ఎకౌంట్ల ప్రకారం మార్చి 31, 1995 వరకు ఎన్ని నాన్ పెర్‌ఫామింగ్ ఎసెట్స్ ఉన్నాయి ? గత సంవత్సరం పోయిన ఖరీఫ్‌లో వర్షాలు చాలా తక్కువగా ఉండడం వలన రాష్ట్రంలోని 1104 మండలాల్లో 911 మండలాలు కరువు మండలాలుగా రాష్ట్రం ప్రకటించింది . అందువలన ఈ సందర్భంగా రైతు అప్పు కట్టిన పరిస్థితి లేదు కాబట్టి నాన్ పెర్‌ఫామింగ్ ఎసెట్స్ ఎన్ని ఉన్నాయి తెలియజేయాలి . 31 . 3 . 1995 వరకు ఇచ్చిన ఈ అవకాశాన్ని ఈ రోజువరకు ఎక్స్‌టెండ్ చేయడానికి అవకాశం ఉందా ? పరిశీలించాలని కోరుతున్నాను . మెట్టప్రాంత రైతులు పత్తి, వేరుశెనగ పండించే రైతులు చేసిన అప్పులు తీర్చలేని బాధతో, కుటుంబాన్ని పోషించుకోలేక ఆత్మహత్యలకు పాల్పడడం జరిగింది .

ఉ.11.10

అటువంటి సందర్భంలో ఆ కుటుంబానికి వెసులుబాటు కల్పించే విషయాన్ని దయచేసి పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కేవలం ప్రిన్సిపాల్ అమౌంట్‌ను, ఇంటరెస్ట్ అమౌంట్‌ను వేరు చేయడం లేకపోతే ఆ రైతు ఎంత కట్టడానికి వీలు వుందో, ఆ మొత్తాన్ని కట్టించుకుని 'వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఫెసిలిటీ' ని వర్తింపజేస్తే బాగుంటుంది. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు, కరువు ప్రాంతాలలో వుండే రైతులకు జీవితం దిన దిన గండంగా గడుస్తోంది కాబట్టి పూర్తిగా ఇంటరెస్ట్ వెయివ్ చేస్తే బాగుంటుంది. అదే విధంగా మంత్రిగారు ఇప్పుడే చెప్పారు., ఏవైతే అప్పులకు గవర్నమెంట్ గ్యారంటీ ఇస్తుందో, అటువంటి వాటికి ఈ స్కీమ్ వర్తించదని చెప్పారు.

నేను వారిని కోరుతున్నాను. ప్రైమరీ కోపరేటివ్ అగ్రికల్చర్ సొసైటీ నుంచి రైతుకు వచ్చే ప్రతి లాంగ్ టెర్మ్ లోన్‌కు కనీసం 10 శాతం గవర్నమెంట్ గ్యారంటీ ఇస్తోంది. ఆ విధంగా గవర్నమెంట్ గ్యారంటీ ఇస్తోందనే పేరుతో ఇక్కడ అడ్డం పడే ప్రయత్నాలు చేయవద్దని కోరుతున్నాను. కేవలం 10 శాతం మాత్రమే ఈనాడు వారికి గ్యారంటీ ఇస్తోంది కాబట్టి గ్యారంటీ పేరుతో లాంగ్ టెర్మ్ లోన్ రైతులకు ఇస్తోంది కాబట్టి వారికి ఈ ఫెసిలిటీని ఎక్స్‌టెండ్ చేయము అని చెప్పవద్దని కోరుతున్నాను.

ఈ రోజు నాబార్డ్ నుంచి కోపరేటివ్ వ్యవస్థకు అప్పు తీసుకుంటున్నాము. నాబార్డ్, ఆప్కాబ్‌కు 5 శాతం వడ్డీకి అప్పు ఇస్తారు. ఆప్కాబ్ నుంచి డి.సి.సి.బి.కు ఇచ్చేటపుడు 8 శాతం వసూలు చేస్తోంది ఆప్కాబ్. డి.సి.సి.బి.లు ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీలకు అప్పు ఇచ్చేటపుడు 12 నుంచి 13 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. పి.ఎ.సి.ఎస్.లు రైతుకు అప్పు ఇచ్చేటపుడు దాదాపు 15 % వసూలు చేస్తున్నాయి. నాబార్డు 5 శాతం వడ్డీకి ఇస్తున్న అప్పులు రైతులకు చేరేసరికి అది 15 శాతం అవుతోంది. కేవలం ఈ ఉద్యోగస్తుల జీత భత్యాలు, కోపరేటివ్ వ్యవస్థ నడపడానికి అయ్యే పరిపాలనా ఖర్చులు రైతు పైన పడి, మొత్తం రైతునుంచే వసూలు చేస్తున్నాము. కాబట్టి ప్రభుత్వమే ఈ నిర్వహణ వ్యయాన్ని భరించి నాబార్డ్ ఇచ్చే 5 శాతం వడ్డీకే రైతులకు రుణాలను భవిష్యత్తులో ఇచ్చినట్లయితే బాగుంటుందని కోరుతున్నాను.

తరువాత నేషనలైజ్డ్ బాంక్స్ చాలా కాలం క్రితమే 'వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఫెసిలిటీ' ను తీసుకురావడం జరిగింది. కోపరేటివ్ బ్యాంకులు వారి కంటే ముందే తీసుకురావలసి వుంది. కాని కనీసం ఈనాటికైనా ఈ స్కీమ్‌ను తీసుకురావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను. మీరు అప్లయ్ చేసుకోవడానికి 31.3.2002 తేదీని నిర్ణయిస్తూ, స్కీమ్ 30-6-2002కు పూర్తవుతుందని, నాబార్డ్ అంగీకరిస్తే సెప్టెంబర్ 2002 వరకు ఎక్స్‌టెండ్ చేస్తామని చెబుతున్నారు. దానిని డిసెంబరు వరకు పొడిగించమని కోరుతున్నాను. మనకు వచ్చే ఖరీఫ్ పంట అక్టోబరు, నవంబరు మాసాలలో వస్తుంది కాబట్టి రైతుకు 'వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఫెసిలిటీ' లో తన పంట అమ్ముకుని డబ్బు కట్టడానికి వీలుంటుంది కాబట్టి డిసెంబరు 2002 వరకు ఈ స్కీమ్‌ను ఎక్స్‌టెండ్ చేయమని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి : అధ్యక్షా, ఇది రాష్ట్రంలోని లక్షలాది రైతు కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్య. గడచిన సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఈ శాసన సభ ద్వారాను, ఇతరత్రా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా కూడా స్పందన కనపడ లేదు. Somehow it is fortunate that ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం 'వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఫెసిలిటీ'కి సంబంధించి బాంకులలో లాగా ఒక స్కీమ్‌ను తయారు చేసిందని ప్రకటించింది. ఒక వైపు 'వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఫెసిలిటీ'ని జాతీయ బ్యాంకులలో ఏ విధంగా అమలు చేస్తున్నారో, దానితో దీనిని పోల్చవచ్చునని మంత్రిగారు చివరలో చెప్పారు. కాని జాతీయ బ్యాంకులు అమలు చేస్తున్న 'వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఫెసిలిటీ' కి, ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 'వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఫెసిలిటీ'కి పోలిక కనపడడం లేదు. గౌరవ మంత్రిగారు ఒక వైపు 1998 మార్చి వరకు పేరుకుపోయిన బకాయిలకు వర్తిస్తుందని చెబుతూ, వారి జవాబులో 1998 మార్చి వరకు కేవలం ఆప్కాబ్ మరియు డి.సి.సి.బి.లకు వర్తించే విధంగా పి.ఎ.సి.ఎస్. ల ద్వారా ఎవరైతే ఇండివిడ్యువల్స్ అప్పు పొందడం జరుగుతుందో, వారికి 1998 మార్చి కంటే 3 సంవత్సరాల ముందు వరకు బకాయిలు పడ్డట్టయితే వారికి మాత్రమే వర్తించే విధంగా వుంటుందని జవాబులో పెట్టుకున్నారు.

1998 మార్చి కంటె 3 సంవత్సరాల ముందే బకాయిలు లేకుండా వుండాలంటే, 1995 మార్చి కంటే ముందరే అప్పులు పెట్టుకుని, కట్టకుండా బకాయిలు పేరుకుపోతే మాత్రమే వారికి వర్తిస్తుంది. వాస్తవంగా జాతీయ బ్యాంకులలో 1998 మార్చి వరకు ఎవరైతే అప్పులు పేరుకుపోతాయో వారికందరికీ వర్తించే విధంగా వారు అమలు చేస్తున్నారు. ఇంకొక ప్రధాన సమస్య, ఇండివిడ్యువల్ లోన్స్ పేరుకుపోయినా, వడ్డీతో సహా రు.5.00 లక్షలు మించకూడదని చెబుతున్నారు. జాతీయ బ్యాంకులలో వారు పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలకు కోట్ల కొలది రూపాయల బాకీలు పేరుకుపోతే, వారికి అవకాశం కల్పిస్తున్నారు. మీరు రైతుల వద్దకు వచ్చేసరికి పేరుకుపోయిన అప్పు రు.5.00 లక్షలు మించకూడదని ఆంక్ష పెట్టడం సమంజసం కాదు.

ఇంకొక ప్రధానమైన సమస్య, మంత్రిగారి జవాబులో కేవలం పీనల్ ఇంటరెస్ట్ మరియు లీగల్ ఛార్జెస్ మాత్రమే వెయివ్ చేస్తున్నామని అన్నారు. It is not correct. జాతీయ బ్యాంకులలో పీనల్ ఇంటరెస్టే కాకుండా సాధారణ వడ్డీతో సహా ఏక మొత్తంగా అప్పు చెల్లిస్తున్నట్లయితే బకాయిలు ఎవరైనా పారిశ్రామిక వేత్త కాని, వ్యవసాయ దారుడు కాని, 1998 మార్చి వరకు అప్పు వున్నట్లయితే, వారికి అప్పును వడ్డీతోసహా సాధారణ వడ్డీ, తదితర లీగల్ ఛార్జెస్ కూడా మాఫీ చేసి, కేవలం ప్రిన్సిపాల్ అమౌంట్ తీర్చే అవకాశం కల్పిస్తున్నారు. మీరు ఇన్ని వ్యత్యాసాలు పెట్టడం సమంజసం కాదు.

మీరు మీ జవాబులోనే ఎవరైతే మార్చి 31 లోగా ఏక మొత్తంగా అప్పు తీర్చడానికి దరఖాస్తు చేసుకున్నారో, వారి దరఖాస్తులు పరిశీలించి, 25 % కట్టినట్లయితే, మిగిలిన 75 శాతం కట్టడానికి 12 శాతం ఇంటరెస్ట్‌తో సంవత్సరం వరకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. అలాగే మీ జవాబులో జూన్ 30, 2002 వరకు ఈ స్కీమ్ వుంటుందని, అది చివరి తేదీ అని అంటున్నారు. మొట్టమొదటిసారిగా ఈ ప్రభుత్వం 'వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఫెసిలిటీ' స్కీమ్‌ను ప్రవేశపెడుతోందని ఇప్పుడే రాష్ట్ర ప్రజలకు

తెలుస్తోంది కాబట్టి వారికి ఒక్క మాసం కూడా అకాశం కల్పించకుండా జూన్ 2002లో పూర్తి చేసుకోవాలనడం సమంజసంగా లేదు.

గౌరవ మంత్రిగారిని, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. జాతీయ బ్యాంకులు పారిశ్రామిక వేత్తలకు కాని, వ్యవసాయదారులకు కాని పేరుకుపోయిన రుణాలను వసూలు చేయడానికి రుణ గ్రహీతలకు సౌకర్యం కల్పించడానికి అప్పులను వడ్డీతో సహా 1998 మార్చి వరకు బకాయిలు పడ్డ రుణ గ్రహీతలకు అవకాశం కల్పించిన విధంగానే మీరుకూడా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

అలాగే, నాబార్డ్ 5 శాతానికి మొట్టమొదట రుణాలను ఇస్తోంటే, అది పి.ఎ.సి.ఎస్.ల వద్దకు వచ్చేసరికి 16 శాతానికి ఖాతాదారులకు ఇస్తున్నాయి. అంటే 11 శాతం ఎక్కువ వుంది. కాని నేషనలైజ్డ్ బ్యాంకులు 12 శాతానికే ఇస్తున్నాయి. జాతీయ బ్యాంకులు వాణిజ్యపరంగా నెలకొల్పబడ్డ బ్యాంకులు, వారే 12 శాతానికి వ్యవసాయదారులకు అప్పులు ఇస్తుంటే, రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేయబడి, ఎటువంటి లాభాన్ని ఆశించకుండా పనిచేయవలసిన సహకార బ్యాంకుల ద్వారా 16 శాతం వడ్డీని వసూలు చేయడం సమంజసంగా లేదు. సర్వీసు ఛార్జెస్, అన్నీ కలిపితే 22 శాతం అవుతుంది. నేను మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది, జాతీయ బ్యాంకులతో సమానంగా 'వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఫెసిలిటీ' పథకాన్ని అమలు చేసి, ఆంధ్ర రాష్ట్ర రైతాంగం ఆత్మహత్యలకు పాల్పడకుండా కాపాడాలని కోరుతున్నాను.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : స్పీకర్ సర్, మంత్రిగారు సమాధానం చెబుతూ, నాన్ పెర్‌ఫార్మింగ్ అసెట్స్ కోపరేటివ్ బ్యాంకులలోనూ, పి.ఎ.సి.ఎస్.లలోనూ ఎక్కడైతే వున్నాయో, వారు 'వన్ టైమ్ సెటిల్‌మెంట్' చేసుకోవడానికి ప్రభుత్వం జి.ఒ. ఇష్యూ చేసిందని అన్నారు, చాలా సంతోషం. కాని మీరు గత బడ్జెట్ సెషన్‌లో ఒకసారి ఆల్ పార్టీ మీటింగ్ కూడా ఏర్పాటు చేసారు. ఆ సమావేశంలో మంత్రిగారు హామీ ఇచ్చారు. నాబార్డ్ నుంచి మాకు గైడ్‌లైన్స్ వస్తూనే ఈ స్కీమ్‌ను చేపడతాము, గైడ్‌లైన్స్ కోసం వెయిట్ చేస్తున్నామని చెప్పారు. నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ రోజు రిప్లయ్ చెబుతూ, 31-03-2002 వరకు ఈ స్కీమ్ అప్లయ్ అవుతుందని, ఈ లోపల 'వన్ టైమ్ సెటిల్‌మెంట్' All cases for settlement will be considered only through application from borrower seeking the facility. The scheme is made operative up to 31.3.2002.
ము.11.20

అంటే ఎవరయితే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కావాలంటారో వారు మార్చ్31లోపల అప్లయి చెసుకోవలసి ఉంటుంది.ఈ సెటిల్‌మెంట్ క్లెయిమ్స్‌ని జూన్ 30 లోపల చేస్తామన్నారు. నేను అడిగేదేమంటే, ఇప్పుడు నాబార్డ్‌ని రిక్వెస్ట్ చేస్తాము, టైమ్ ఎక్స్‌టెన్షన్ కోసంఅని రిప్లయిలో మంత్రిగారు చెప్పారు. వాస్తవానికి జి.వో ఇష్యూ చేసింది 21.2.2002న. దాదాపు ఒక్క మాసం మాత్రమే రైతులకు గడువు ఉంది. అప్లికేషన్ పెట్టుకోవడానికి ఒక్క నెల మాత్రమే ఉంది. అసలు ఎంత మందికి తెలుస్తుంది, ఎంత మంది పెట్టుకుంటారు. ఉత్తర్వు విడుదల చేయడంలో ఎందుకు ఆలస్యం అయింది? తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తెచ్చేదేమంటే, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్, నాబార్డ్‌వారు సర్క్యులర్ నెంపిసిబి 07/2001.02, 26.4.2001వ సంవత్సరం అంటే బడ్జెట్ సెషన్ అయిన 25 రోజులకు వీరికి సర్క్యులర్ ఇచ్చారు. Guide lines for recovery of dues relating to non formal assets ఏవయితే నాన్‌ఫార్మింగ్ అసెట్స్ ఉన్నాయో, వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయడానికి కొన్ని గైడ్‌లైన్స్ ఇచ్చారు. దాని ప్రకారంగా ఆప్కాబ్‌ని సెటిల్ చేయమని మేనేజింగ్ డైరెక్టర్, జనరల్ మేనేజర్, ఏపి స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్స్‌వారికి సర్క్యులర్‌గా ఇచ్చారు. 26.4.01 వరకు ఈ గైడ్‌లైన్స్ వస్తే, ప్రభుత్వం ఇన్ని రోజులు నిద్రపోయిందా? మేము కాల్‌అటెన్షన్ ఇచ్చిన తరువాత 22వ తేదీన జివో ఇష్యూ చేశారంటే రైతులపట్ల ఏ మాత్రం ప్రేమాభిమానాలు ఉన్నాయో, ఒక్కసారి మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఒక నెల టైమ్ పెట్టారు. రైతుకు ఏ విధంగా ఈ మాసంలో సెటిల్ చేయడానికి

అవుతుంది. ఏమి చర్యలు తీసుకుంటారు. ఇందులో నూటికి నూరుపాళ్లూ ప్రభుత్వ తప్పు ఉంది. 26.4.01న గైడ్‌లైన్స్ వస్తే దాదాపు సంవత్సరం నిద్రపోయారు. దీని మీద 22.2.2002న ఉత్తర్వు జారీ చేశారు. ఇంత అన్యాయమా? అది కూడా కాల్‌అటెన్షన్ ఇచ్చిన తరువాత వారు చేశారు. ఇది చాలా అన్యాయం.22 నుండి 31వ తేదీ వరకు కనీసం ఒక్క నెల మాత్రమే ఉంది. వారు అప్లికేషన్ ఎలా పెట్టుకోవాలి. ఎంత మందికి తెలుస్తుంది. ఏ విధంగా చేయాలి. ఏ విధంగా వారు ఓవర్‌కమ్ అవుతారు. ఈ తప్పిదానికి ఏమి శిక్ష విధిస్తారు. ఏమి చర్యలు తీసుకుంటారు.

శ్రీ చిక్కాల రామచంద్రారావు: గౌరవసభ్యులు చిన్నారెడ్డిగారు, మైసూరారెడ్డిగారు, జీవన్‌రెడ్డిగారు ఈ పథకాన్ని అమలుపరుస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. వారికి ప్రత్యేకమయిన ధన్యవాదాలు తెలియచేసన్నాను. చిన్నారెడ్డిగారు చాలా ప్రశ్నలు వేశారు. ఈ స్కీమ్ ఎంత మందికి అప్లయి అవుతుందని అన్నారు. ఇది రాష్ట్రంలో ఎస్.టి లోన్స్‌కి 15,000 మందికి, ఎల్.టి లోన్స్‌కి 26,000 మందికి మొత్తం 35,000 మంది రైతులకు ఉపయోగపడుతుంది. కటాఫ్ డేట్ 1999 తరువాత డౌట్‌ఫుల్ అసెట్స్ ఏమయితే ఉన్నాయో, 31.3.95కి ముందున్న లోన్స్ అన్నింటిని ఎన్‌పిఏ క్రింద మొత్తం రు. 462 కోట్లు రావడం జరిగింది. ఇందులో కలక్షన్ వచ్చింది రు.302 కోట్లు మాత్రమే. రు.160 కోట్లు వడ్డీ రాయితీగా మాఫీ చేసి కట్టకుండా చూస్తున్నాము. 1995 మార్చ్‌కి ముందు అసలు రు. 202 కోట్లు, వడ్డీ రు.260 కోట్లు. మొత్తం రు.462 కోట్లు. అందులోరు.160కోట్లు మనకు వడ్డీ క్రింద పోతుంది. రు.100 కోట్లు పే చేస్తున్నారు. మొత్తం మూడవ వంతు యావరేజ్‌గా చూస్తే సరిపోతుంది. రు.160 కోట్లు మనం రాయితీలు ఇస్తున్నాముమొత్తం రు.260 కోట్లు ఉంది.

డా.యం.వి. మైసూరారెడ్డి: రు.260 కోట్లు వడ్డీ అంటున్నారు. కలెక్షన్ రాబోతుందని ఊహించుకుంది రు.200 కోట్ల అసలులోనా?

శ్రీ చిక్కాల రామచంద్రారావు: వడ్డీలో హైఎస్ట్ అమౌంట్ రు.160 కోట్లు....

డా.యం.వి. మైసూరారెడ్డి: అసలే రాకుండా ఉంటే ఇది ఏమిటి?

శ్రీ చిక్కాల రామచంద్రారావు: అసలు పోదుకదా. రు.160 కోట్లు వడ్డీ క్రింద మాఫీ అయితే రు.100 కోట్లు మాత్రమే కలెక్ట్ చేస్తున్నాము. మొత్తం అంతా కలిపి రు.302 కోట్లు కలెక్ట్ చేస్తున్నాము. చిన్నారెడ్డిగారు చాలా అడిగారు. స్మాల్, మార్జిన్ ఫార్మర్స్ గురించి అన్నారు.రీఫైనాన్స్ ఏజెన్సీ నాబార్డ్ గైడ్‌లైన్స్ ప్రకారంగా చేయాలి. అలా చేయడం జరిగింది. అన్నీ క్షుణ్ణంగా పరిశీలించి నాబార్డ్ గైడ్‌లైన్స్ ప్రకారంగా చేయడం జరిగింది. ప్రభుత్వం ఏ విధంగా గ్యారంటీ ఇచ్చిందని అన్నారు. ఆప్కాబ్ గ్యారంటి ఇచ్చిందికానీ మెంబర్ క్రింద గ్యారంటి ఇవ్వలేదు. మెంబర్స్‌కి ఇబ్బంది లేదు. మెంబర్స్ అందరూ ఎలిజిబుల్ అవుతారు. ఇందులో సమస్యలేమీ లేవు. నాబార్డ్ ఇచ్చే లోన్స్ అన్నీ పిరియడ్ సిస్టంవల్ల అంటే నాబార్డ్ 5.6శాతం ఇచ్చినా, ఆప్కాబ్ 8 శాతం ఇచ్చినా, సెంట్రల్ బ్యాంక్ 20 శాతం ఇచ్చినా, ప్యాక్స్ 12 శాతం ఇచ్చినా, మెంబర్‌కి 15 శాతం ఇవ్వడం వల్ల మొత్తం ఈమార్జిన్ ఎక్కువగా ఇవ్వడంవల్ల ఎక్కువ వ్యత్యాసం ఉంది. దీని కోసం ఏమి చేయాలోఅని క్యాబినెట్ సబ్ కమిటిలో పరిశీలించడం జరుగుతుంది. అలా రేట్ తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. జాతీయ బ్యాంకులకు, కమర్షియల్ బ్యాంకులకు ఆర్‌బిఐ గైడ్‌లైన్స్ ఇస్తుంది. మేము నాబార్డ్ ఇచ్చేది అమలుచేయాలి . కమర్షియల్ బ్యాంక్స్, మాకు రెండిటికి కలిపి ఒకే గైడ్‌లైన్స్‌రావు. కొన్ని కొన్ని కామన్‌గా ఉన్నాయి. కొన్ని వేరుగా ఉన్నాయి. వారికి వేరు, మాకు వేరు. మైసూరారెడ్డిగారు జూన్‌వరకు సమయం చాలదని అన్నారు. సెప్టెంబరు వరకు కావాలని నాబార్డ్‌ని కోరాలని వారికిప్రత్యేకంగా లేఖ వ్రాస్తున్నాము. సంవత్సరమో, అవసరాన్నిబట్టి ఇంకా ఎక్కువ సమయం కొరకు ఎక్స్‌టెన్షన్ చేయమని చెబుతాము. జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లు ఇండివిడ్యుయల్ బారోవర్‌కి 98 నుండి అప్పులు ఇవ్వడం లేదన్నారు కమర్షియల్ బ్యాంక్స్ గురించి చెప్పారు. సంఘాలకు అప్పులు ఇస్తాము,

మెంబర్స్‌కి డైరెక్ట్‌గా బ్యాంకులుఇవ్వవు. కమర్షియల్ బ్యాంక్స్‌డైరెక్ట్‌గా మెంబర్స్‌కి ఇస్తుంది. ఇండివిడ్యుయల్ మెంబర్ అవుతారు. ఇక్కడ సంఘం మెంబర్ కాబట్టి 95.98 వరకూ కమర్షియల్ బ్యాంక్స్ మాదిరిగా మనం అప్పులు ఇవ్వడం లేదు. స్టేట్‌కి ఇచ్చింది నాబార్డ్ గైడ్‌లైన్స్. ఇండివిడ్యుయల్ బారోవర్స్‌కి డైరెక్ట్‌గా బ్యాంక్ ఇస్తుంది. మనం ప్యాక్స్‌కి ఇస్తున్నాముతప్ప డైరెక్ట్‌గా బ్యాంక్ ఇవ్వడం లేదు. ప్యాక్‌కి సంబంధం ఉంది కాబట్టి ప్యాక్ అప్పు ఇస్తుంది. స్టేట్ బ్యాంక్, కమర్షియల్ బ్యాంక్, నేషనల్ బ్యాంక్ మెంబర్‌కి డైరెక్ట్‌గా ఇస్తారు. మెంబర్‌కి అప్లయి అవుతుంది, మనకు అప్లయి కాదు. 95.98కి మధ్య ఇన్‌స్ట్యూషన్స్‌కి 12 శాతం వడ్డీఅని అన్నారు. పీనల్ ఇంట్రస్ట్ ఏమీ లేకుండా 12 శాతం వడ్డీకి మాత్రమే ఇచ్చారు. మొట్టమొదట అప్లికేషన్ పెట్టడంలో మార్చ్, 31,2002 వరకూ టైమ్ ఉంది. ఉత్తర్వు మొన్ననే ఇచ్చాము. అనేక తర్జనభర్జనలు జరిగాయి. గతంలో నాబార్డ్ క్రింద వచ్చిన తరువాత ఆప్కాబ్ వారు రెకమెండ్ చేసి మే నెలలో పంపించారు. రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ నుండి జూన్‌లో ప్రభుత్వానికి వచ్చింది. చంద్రబాబునాయుడుగారు క్యాబినెట్ సబ్ కమిటి వేశారు. క్షుణ్ణంగాపరిశీలించాలని చెప్పారు. ఆ రిపోర్ట్ ఫిబ్రవరిలో ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. దానిని ఆధారం చేసుకొని ఉత్తర్వు జారీ చేయడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. 25 శాతం గురించి జీవన్‌రెడ్డిగారు చెప్పారు. జూన్‌లోపల కట్టవచ్చు. మొత్తం కట్టవచ్చు. 25 శాతమయినా కట్టవచ్చు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ వస్తుంది. అక్కడి నుండి ఒక సంవత్సరం లోపల మొత్తం కట్టవచ్చు. 25 శాతం జూన్ లోపల, మిగతాది 75 శాతం ఒక సంవత్సరం లోపల కట్టవచ్చు. జూన్ వరకూ కోరుతామని గౌరవసభ్యులకు తెలుపుతున్నాను.
ఉ.11.30

ఈనాడు రైతులకు మేలు చేయాలని ప్రభుత్వం పని చేస్తున్నది. వన్‌టైమ్ సెటిల్‌మెంటు నిమిత్తం రూ.160 కోట్లు ప్రభుత్వంపై భార పడుతున్నా, రైతులను ఆదుకోడానికి ప్రయత్నం చేస్తోందని తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి):- అధ్యక్షా, 26.1.2001 సంవత్సరంలో మేము నోటీసు ఇస్తే నేడు ఈ సభలో ఈ విషయాన్ని తీసుకువచ్చారు. కేవలం ఒక నెల మాత్రమే టైమ్ ఉంది. ప్రభుత్వం 11 మాసాల కాలం నిద్రపోయి, 31వ తేదీ లోపు అప్లికేషన్స్ పెట్టుకోవాలంటే, రైతులకు ఎట్లా తెలుస్తుందో అర్థం కావడం లేదు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేస్తే, ఏ రైతుకు ఎంత బెనిఫిట్ వస్తుందో మీరే నోటీసులు వారికి పంపి 31వ తేదీ లోపు రండి అని ప్రముఖ పత్రికల ద్వారా వారికి తెలియజేస్తే ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను. ప్రభుత్వాన్ని ఏదడిగినా ఖజానా ఖాళీగా ఉందని అంటున్నారు. అనంతపూర్‌లో రైతులు ఆత్మహత్యలు చేసుకొంటే, వారికి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా అడిగి, కనీసం 50వేల రూపాయలైనా ఇవ్వమంటే దానికి ఒప్పుకోలేదు. It says "Outstanding balance not exceeding Rs.5.00 lakhs per individual borrower and Rs. 500.00 lakhs per institutional borrower will be covered." అంటే ఇది ఎవరికి ఉపయోగపడుతుంది. పెద్ద వారికి తప్ప చిన్న రైతాంగానికి ఉపయోగపడదు. ఈ 5కోట్ల అన్న దాని విషయమై మన వ్యతిరేకతను ప్రభుత్వానికి చెప్పాలి. 5 కోట్ల రూపాయలు ఏ రైతుకి ఇచ్చారు? పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ పెట్టుకొన్న వారికి ఇచ్చారు. అది ఇక్కడ రావడమేమిటని అడుగుతున్నాను. ఇంట్రస్ట్ విషయానికి వస్తే, వన్ టైమ్ సెటిల్‌మెంట్ వస్తున్నా, మళ్లీ 12% ఇంట్రస్ట్ అని అంటున్నారు. అసలు కట్టలేని వాడికి రిలీఫ్ ఇవ్వాలని ప్రయత్నం చేస్తూ, మళ్లీ 12% ఇంట్రస్ట్ కట్టమంటే అది దారుణమైన విషయం. ఇది మాఫీ చేయాలి. కో-ఆపరేటివ్ బ్యాంకుల్లో అప్పు తీసుకొనే కంటే కమర్షియల్ బ్యాంకులో అప్పు తీసుకోవడమనేది చాలా మంచిదనే భావన వారిలో ఏర్పడుతోంది. కో-ఆపరేటివ్ బ్యాంకులో అప్పు తీసుకొంటే 22 శాతం వరకు ఇంట్రస్టు పడుతోంది. బయటి వ్యక్తుల నుండి అప్పు తెచ్చుకొన్నా 18 నుండి 19 శాతం మధ్యలో వస్తోంది. మనకు ఇచ్చే అప్పు పైన ప్రభుత్వం వసూలు చేస్తోంది. రైతులు డిపాజిట్ చేసే షేర్ క్యాపిటల్‌పై వడ్డీ రావడం లేదు. అది రావడానికి ప్రయత్నం చేస్తే, రేటాఫ్ ఇంట్రస్ట్ భారం తగ్గే పరిస్థితి ఉంటుంది. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఈ 5కోట్ల రూపాయల వల్ల ఎవరెవరికి బెనిఫిట్ వస్తుందో సభా ముఖంగా తెలియజేయాలి. షేర్ క్యాపిటల్‌పైన ఇంట్రస్ట్ ఇవ్వాలి. 12 శాతం ఇంట్రస్ట్‌ని మాఫీ చేయాలి. బారోయర్స్ అందరికి

నోటీసులు పంపి, వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేయడం వల్ల, మీకింత బెనిఫిట్ వస్తుందనేది స్పష్టముగా రైతులకు తెలియజేయాలని, ఆ ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- అధ్యక్షా, జీవన్‌రెడ్డి గారు చెప్పినట్లు 1998 నాటికి అని క్లియర్‌గా ఉంటే బాగుంటుంది. 1998కి ముందు మూడు సంవత్సరాలంటే, రైతులకు లాభం చేకూరేదేమీ లేదు. మీరు నాబార్డు కండీషన్స్ అని చెప్పారు. ఆ కండీషన్స్ ద్వారా నష్టం వచ్చేట్లుంటే, వాటిని ప్రభుత్వం భరించాలి. నాబార్డు కండీషన్స్ అని చెప్పి రైతులకు లాభం లేకుండా చేయవద్దు. గత రెండు సంవత్సరాల నుండి రైతుల పరిస్థితి దుర్భరంగా ఉందనీ, ఇంట్రస్ట్ కట్టలేరని చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతో ఫైట్ చేస్తోంది. మీకు కనీసం చీమ కుట్టినట్లైనా లేదు. కమర్షియల్ బ్యాంకులు ఇస్తున్నాయనే మీరు ముందుకు వచ్చారే తప్ప వారిపై ప్రేమతో కాదని మనవి చేస్తున్నాను. రైతులకి కో-ఆపరేటివ్ బ్యాంకు నుండి ఇన్స్యూరెన్స్ ప్రీమియమ్ కలెక్ట్ చేస్తున్నారు. మంచిదే. మేమూ ఇన్స్యూరెన్స్ కావాలనే కోరుతున్నాము. కానీ, కమర్షియల్ బ్యాంకుల్లో ఇన్స్యూరెన్స్ ప్రీమియం నిమిత్తం కోర్టుకి వెళ్లడం వల్ల అక్కడ రైతులు కట్టడం లేదు. కో-ఆపరేటివ్ బ్యాంకుల్లో కంపల్సరీగా ప్రీమియం కట్టాల్సిన పరిస్థితి వస్తోంది. 16% వడ్డీ, అపరాధ వడ్డీ 8 శాతం కలిపి ఇన్స్యూరెన్స్ కడుతున్నారు. కో-ఆపరేటివ్ బ్యాంకుల్లో ఋణం తీసుకొన్న వారు మాత్రమే ఇది కడుతున్నారు. కమర్షియల్ బ్యాంకుల్లో ఋణం తీసుకొన్న రైతులు కట్టే ఇంట్రస్ట్ తక్కువ ఔతోంది. వారు ఇన్స్యూరెన్స్‌ని ఇన్‌సిస్ట్ చేయడం లేదు. మీరు ఇన్స్యూరెన్స్ తగ్గించే విషయమై కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడండి. ఎందుకంటే కేంద్రప్రభుత్వాన్ని కూడా మీరే మోస్తున్నారు. ఇన్స్యూరెన్స్ కమర్షియల్ క్రాప్స్‌కి కట్టినా రైతులకు లాభం లేకుండా పోతోంది. ఎందుకంటే They are taking mandal as a unit. జిల్లాని యూనిట్‌గా తీసుకోవాలని అన్నారు. ఇన్యూరెన్స్ ప్రీమియమ్ ఉరికే ప్రభుత్వానికి కడుతున్నామన్న ఫీలింగ్ వారిలో ఉంది. కాబట్టి, విలేజ్‌ని యూనిట్‌గా తీసుకొని ఇన్స్యూరెన్స్ పర్సంటేజీ రేటు తగ్గించే విధంగా కో-ఆపరేటివ్ బ్యాంకులో ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. క్రాప్ లోన్స్ మాత్రమే చాలా పర్సంటేజీ ఖర్చులు పెరిగిపోయాయి. పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. ప్రత్తి, మిరప పంటలకు గాను ఎకరానికి రూ. 25 నుండి 35వేలు రైతులకు పెట్టుబడి పెరిగిపోయింది. మీరు ఇచ్చే లోన్ చాలా తక్కువగా ఉంది. Minimum of 25 thousand per acre చేయాలని మంత్రి గార్ని కోరుతున్నాను. ఇన్స్యూరెన్స్ ప్రీమియం క్రింద క్లియర్‌గా ఇవ్వాలని కోరుతున్నాను. శ్రీ జీవన్ రెడ్డి గారుచెప్పనట్లు 1998 నాటికి అనేది చాలా క్లియర్‌గా ఉండాలని కోరుతున్నాను. ఇంట్రస్ట్‌న మాఫీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఒకవైపు The Scheme is with regard to " One time settlement to farmers' loans by Co-operative Banks." అని చెప్పారు. సంతోషం. మరోవైపు ఏమంటున్నారంటే, జాతీయ బ్యాంకుల్లో ఋణ గ్రహీత డైరెక్టుగా అప్పు వస్తుంది, కాబట్టి 1998 వరకు ఆయన చేయవచ్చు. అదే వ్యవసాయ సహకార బ్యాంకులకు వచ్చే సరికి నాబార్డే, ఆప్కాబ్ ద్వారా డి.సి.సి.బి.లకు ఈనాడు పి.ఎ.సి.లకు డెరెక్టుగా ఋణగ్రస్తులకు ఇస్తుంది. కాబట్టి 1995 మార్చి కంటే మూడు సంవత్సరాల ముందు బకాయి పడిన ఋణ గ్రహీతలకు మాత్రమ వర్తిస్తుందని చెప్పడం మంచిది కాదు. సమంజసంగా లేదు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు చెప్పినటు, అవసరమైతే ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించైనా 1998 మార్చి వరకు బకాయి పడ్డ ఋణగ్రహీతలకు వర్తింపజేస్తేనే ఈ సహాయం యొక్క లాభం వ్యవసాయదారులకు అందుతుంది. కేవలం పీనల్ ఇంట్రస్ట్ మరియు లీగల్ ఛార్జీలు మాత్రమే మాఫీ చేస్తామంటే అది కరెక్టు కాదు. జాతీయ బ్యాంకులో ఏదైతే పీనల్ ఇంట్రస్టు ఉందో అది, లీగల్ ఛార్జీలు సాధారణ వడ్డీ కూడా మాఫీ చేస్తున్నారు. సాధారణ వడ్డీ మాఫీ చేయకుండా, పీనల్ ఇంట్రస్ట్ మాఫీ చేయడం సమంజసంగా లేదు. జాతీయ బ్యాంకులు అమలు చేసే వన్‌టైమ్ సెటిల్ మెంట్ తో పోల్చవచ్చని మంత్రి గారు అన్నారు కాబట్టి మీ ద్వారా కోరేదేమంటే, రాష్ట్రములో దేశములో, లక్షలాది కుటుంబాలకు వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని జాతీయ బ్యాంకులు వర్తింప జేస్తున్నారు కాబట్టి, అ విధంగానే వర్తింప జేసి అమలు చేయాలి. రైతాంగానికి అప్పుడే లాభం చేకూరుతుంది. లేకపోతే లాభం చేకూరదని తెలియజేస్తున్నాను.

ఉ.11.40

శ్రీ చిక్కాల రామచంద్రరావు :-  అధ్యక్షా, గౌరవ సభ్యులు దివాకరరెడ్డి గారు చెపుతూ  అప్లికేషన్ టైము 31.3.2002 తేదీ వరకూ అంటే టైము సరిపోదని అన్నారు.  వారు చెప్పినట్లుగా లిస్టులన్నీ తయారు చేసి ఇస్తాము.  మొత్తం 35 వేల మంది పేర్ల లిస్టులను తయారు చేసి, వారికి తెలియజేస్తాము.  ప్రతి గ్రామంలోనూ  టాంటాం వేయిస్తాము. పబ్లిసిటీ చేస్తాము.  అన్నీ చేయించి వారికిస్తాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- రాత పూర్వకంగా నోటీసులను ఇప్పించే ఏర్పాటు చేయండి.

శ్రీ చిక్కాల రామచంద్రరావు :- తప్పకుండా అలాగే ప్రతి ఊరికీ చేస్తాము.  ప్రతి వారికీ కూడా ఈ విషయమై తెలియజేస్తాము.  మేము అల్‌రెడీ ఈ విషయమై ముందే మీటింగులు పెట్టాము. నిన్ననే లిస్టులు తయారు చేయమని చెప్పాము. ప్రతి ప్యాక్‌వైజ్, ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ వైజ్ ఎన్ని లిస్టులు ఉంటే అంతమంది పేర్లను, లిస్టులు తయారుచేసి, వారికి తెలియజేయమన్నాం .  మార్చి 31 లాస్ట్ కాబట్టి అందరూ ఉపయోగించుకోండని, ఇది వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అని చెప్పడం జరుగుతుంది. తప్పకుండా లిస్టులు తయారు చేస్తాము.

తర్వాత, జీవన్‌రెడ్డి గారు రూ.5 లక్షలు సరిపోవంటున్నారు.  దివాకర రెడ్డి గారు రూ.5 కోట్లు ఎందుకంటున్నారు.  అది రెండు రకాలుగా ఉంది.  గౌరవ సభ్యులు దివాకరరెడ్డి గారు ఒక పక్క రూ.5 లక్షలు ఎక్కువంటున్నారు.

( అంతరాయం)

ఓ.కె.  అలాగే మేము నాబార్డు గైడ్‌లైన్సు ప్రకారం ఇండివిడ్యువల్ బారోయర్సుకు రూ.5 లక్షల వరకూ మాగ్జిమం లిమిట్ ఇవ్వడం జరిగింది.  ఇన్‌స్టిట్యూషన్సుకు రూ.5 కోట్ల వరకూ ఇవ్వడం జరిగింది.  ఈ విధంగా నాబార్డు గైడ్‌లైన్సు ఫాలో అయ్యాం తప్ప, ప్రత్యేకంగా గవర్నమెంటు ఇచ్చింది ఇందులో ఏమీ లేదని తెలియజేస్తున్నాను.  తర్వాత, ఇంట్రెస్టు రిబేటు కూడా మేము ఆల్‌రెడీ 5 శాతం ఇచ్చాము.

( శ్రీ టి. జీవన్‌రెడ్డి నుంచి అంతరాయం)

గౌ. సభ్యులు అర్థం చేసుకోలేదు.  1995కు ముందు ఏదయితే వుందో  అదే కడతారు. ఆ 3 సంవత్సరాలకు 12 శాతం ఇంట్రెస్టు మాత్రమే కడతారు.  పీనల్ ఇంట్రెస్టు అపరాధవడ్డీ ఇంక ఏదీ కలిసి ఉండదు.  ఉదాహరణకి, రైతు 1990వ సంవత్సరంలో రూ.15 వేలు అప్పు తీసుకుని వుంటే అతడు ఈరోజు వరకూ రూ.29,200 చెల్లించాలి.  వడ్డీ మాఫీ కింద చూస్తే ఈయు.టి.ఎస్. స్కీం అప్లయి అయితే అతను రూ.13,600 మాత్రమే చెల్లించాల్సివుంటుంది.  అంటే రూ.15,600 మాఫీ అవుతుంది. అంటే 12 శాతం మాత్రమే మేము 3 సంవత్సరాలకు కలెక్టు చేస్తున్నాము.  1995కు ముందు 3 సంవత్సారాలకు మాత్రమే.

( శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ నుంచి అంతరాయం)

లక్ష్మీనారాయణ గారూ, మీరు కూడా కోఆపరేషన్ మంత్రి గా చేశారు.  సహకార సంస్థలు ఎవరివి?  ప్రభుత్వ సంస్థలు కావు. మెంబర్సు సొసైటీలే. మెంబర్సు  వయబిలిటీ అవ్వాలి.  అవి నష్టపోకుండా చేయాల్సిన బాధ్యత మనకుంది.  రూ.150 కోట్లు

భరిస్తున్నాయి. ఇంకా ఎక్కువ భరించే స్థితిలో లేవు. అందువల్ల నాబార్డు గైడులైన్సును మేము పూర్తిగా ఫాలో అవుతున్నాము తప్ప ప్రత్యేకంగా మేము ఏమీ తీసుకోవడం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారిచ్చిన సమాధానం ఒకసారి పరిశీలన చేస్తే, ఒక విషయం తెలుస్తుంది. వారిచ్చిన సమాధానం 2వ పేజీలో వర్డింగ్ ఎంత నీట్‌గా ఉందంటే అందరికీ చదువు వచ్చినట్లుగా ఈ సదుపాయాన్ని రైతుల నుండి అందిన దరఖాస్తుల ద్వారా మాత్రమే పరిష్కారం కోసం కేసులను పరిశీలించడం జరుగుతుంది అన్నారు. ఇంత దయనీయమైన పరిస్థితి వుంటే వీరి వద్ద అప్పు తీసుకున్న వారికి ఎంతమందికి చదువు వస్తుంది? మాదగ్గర వన్నాల సొసైటీకి సంబంధించిన చేనేత కార్మికులకు అప్పు ఇప్పిస్తే, ఇచ్చింది రు.40 వేలు. రు.20 వేలు మేసేశారు అధ్యక్షా. అందరికీ చదువు వస్తుందట , వీరు వన్‌టైమ్ సెటిల్మెంటు కోసం దరఖాస్తులు పెట్టుకుంటారట. వారి తలుపులు, దర్వాజాలు పీకుతున్న పరిస్థితి వుంది.

అధ్యక్షా, ఈరోజు మనం ఫిబ్రవరి 25 వ తేదీలో ఉన్నాం. 31 మార్చి వరకూ దీనికి సంబంధించి పరిశీనలో వున్నాయని అంటున్నారు. వారికి బ్యాంకు స్టాఫ్ ఉంది. ఇప్పటి వరకూ సంవత్సరం నుంచి మైసూరారెడ్డి గారు చెప్పినట్లు మమ్మల్నందరినీ పిలిచారు. ఇప్పటికి సుమారు సంవత్సరం అయింది. అందరితో వన్‌టైము సెటిల్మెంటు వాణిజ్య బ్యాంకులా ఇస్తున్నది. వాణిజ్య బ్యాంకు అంటే వారు వ్యాపారం. కోఆపరేటివ్ రంగం అంటే సేవ. వారికంటే మీకే ఎక్కువ మేత ఉంది అంటే చేస్తాం అన్నారు. సంవత్సరం నుంచి ఎక్కడెక్కడ ఏఏ బ్రాంచీలలోదీనికి సంబంధించినటువంటి రైతాంగం ఉన్నారని ఇప్పటి దాకా చేయకపోవడం అంటే ఇది ఏడ్చినమ్మ భర్త వస్తే నా భర్త వస్తాడు అని చూసినట్లు ఉంది తప్ప మరోటి కాదు. వారికి ప్రేమ ఉంటే పెట్టరా? ఇది కన్నీటి తుడుపు కాకపోతే ఏమిటి? ఒకటే కోరుతున్నాను – 1998 వరకూ పెద్ద దొరలు కట్టకుండా చాలా మంది ఉంటారు. ఇది వారికి పోతుంది తప్ప పేద వాడికి రాదు. ఒకటే ఒక్క ఉదాహరణ, నేను 1995లో వారి బ్యాంకులో రూ.75 వేలు బుద్ధి తక్కువై అప్పు తీసుకున్నాను. వీరి బ్యాంకులో అది ఇప్పుడు రూ.1 లక్షా 50 వేలయింది. 3 సంవత్సరాల నుంచి నాకు వడ్డీ మాఫీ చేస్తున్నట్లు చెప్పారు ఇదే హౌసు నుంచి. అందుకోసం కట్టలేదు. దానికి రూ.30 వేలు కట్టాను. ఇప్పుడు ఇంకో రూ.71 వేలు కట్టాను. ఇంకా రూ.71 వేలు అసలు ఉంటుంది. గతంలో తెలంగాణాలో అరబ్‌వాళ్ల అప్పు అనే వారు. అరబ్ అప్పు కంటే మీది ఘోరంగా ఉంది. వాణిజ్య బ్యాంకులు, ఏదో మీరు ఇచ్చారని, కన్నీటి తుడుపు చేస్తున్నారు. మంత్రి గారు దాటవేయకుండా ఏ ప్రాతిపదికన రైతాంగానికి లాభం చేయడాని కోసం చేస్తున్నారో ఒక స్పష్టమైన, ఇంతకు ముందు మైసూరారెడ్డి గారు నోటీసులు ఇవ్వమని చెప్పారు. ఎవరెవరికి ఇస్తున్నారు? ఆ వివరాలు చెప్పండి. అది చెప్పకుండా వాణిజ్య బ్యాంకుతోబాటు మేము చేస్తున్నాము అంటే, మీరు వాణిజ్య బ్యాంకు లాగా ఏదో మీ బేరం అంతాపోతుందని అప్పు తీసుకునే పేద వారికి వచ్చే పరిస్థితి లేకుండా ఉంది. అలా కాకుండా దీనిని చూడండని కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు ః- అధ్యక్షా, గౌరవ సభ్యులు నరసింహయ్య గారికి ముందే తెలియజేశాను. మేము ప్రతి లిస్టు వారికి తెలియజేస్తామని చెప్పాను. చదువు రాకపోయినా సరే వారికి తెలియజేస్తాము. అప్పు కోసం ఎవరైతే దరఖాస్తు పెట్టుకున్నారో, వారికి వన్‌టైము సెటిల్మెంటు కావాలని దరఖాస్తు పెట్టుకోమని చెప్పడం జరిగింది. వారికి చదువు ఉందో లేదో తెలియదు. అప్పు కోసం దరఖాస్తు పెట్టుకుంటున్నారు. అలాగే వన్‌టైము సెటిల్మెంటు కొరకు అతను దరఖాస్తు పెట్టుకోవాలి. నారమ్స్ అలా ఉన్నాయి. ఇది ఆలస్యంగా తెచ్చారన్నారు. జాతీయంలో ఉన్న కేంద్రంలో ఉన్నటువంటి నాబార్డు గైడ్‌లైన్సు ప్రకారం దేశంలో 2 రాష్ట్రాలు మాత్రమే ఇంప్లిమెంటు చేస్తున్నాయి. ఇప్పుడు ఇంప్లిమెంటు చేస్తే ఆంధ్రరాష్ట్రం 3వది అవుతుంది. మేము ఆలస్యం చేయలేదు. మేము క్యాబినెట్ సబ్ కమిటీలో పదే పదే చర్చించాము. ఏ విధంగా ఎంతవరకూ రైతులకు బెనిఫిట్ అవుతుంది? నిజం చెప్పాలంటే, వన్‌టైము సెటిల్మెంటు అంటే వచ్చేది ఎవరికి అంటే, పురాతనంగా ఎప్పుడో పేరుకుపోయిన బకాయిలు వసూలు చేయడం కోసం వన్‌టైం సెటిల్మెంటు అనేది తప్ప, కరెంటుగా ఇప్పుడు జరుగుతున్న బాకీలు 3 సంవత్సరాల

లోపు బాకీలు కాదు. ఎసెస్ క్లాసిఫికేషను ఏ విధంగా ఇచ్చారంటే, స్టాండర్డు అంటే 1 సంవత్సరం 1ని, సబ్ స్టాండర్డు అంటే 1 నుంచి 3 సంవత్సరాలని, డౌట్ ఫ్లో అంటే 3 నుంచి 6 సంవత్సరాలని, లాసెస్ అంటే 6 సంవత్సరాల పైన అని, 4 రకాల క్లాసిఫికేషన్స్. దానిని బట్టే వన్‌టైం సెటిల్మెంటు ఇచ్చారు. అంటే ఎప్పటి నుంచి పాత బకాయిలు వసూలు చేయడానికి ఎంపిఎస్ ఏమేమి ఉన్నాయో వాటిని గుర్తించి, ఈనాడు కటాఫ్ డేట్ గా 98 మార్చి 31 ని ఇచ్చి, నాబార్డు ఆ డేట్ ప్రకారం ఎసెస్ ఇవ్వాలని చెప్పడం వల్లనే ఈ రోజు ఇలా వచ్చింది. అయితే దేశంలో ఉన్నటువంటి అన్ని రాష్ట్రాలలో చూస్తే ఈ రకంగా జరిగింది దేశంలోని పంజాబు, రాజస్థాన్‌లలో మాత్రమే. అవి మాత్రమే దీనిని అమలు చేస్తున్నాయి. పంజాబులో మొత్తం రూ.126 కోట్లు ఎంపిఎస్‌లో ఉంటే అందులో రూ.25 కోట్లు మాత్రమే వారికి ఓటిఎస్‌కు వస్తుంది. అందులో వారు రూ.18 కోట్లు మాత్రమే వసూలు చేయడం జరిగింది. రాజస్థాన్‌లో రూ.3 కోట్ల 80 లక్షలు మాత్రం వసూలైంది. అంటే ఈ దేశంలో ఇది మూడవ స్టేట్. నాబార్డు ఇచ్చిన గైడ్ లైన్సు ప్రకారం ఓటిఎస్ అమలు పరచే రాష్ట్రం ఇది. కాబట్టి మనది 3వ రాష్ట్రమని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల): – అధ్యక్షా, మీ అటెన్షన్ డ్రా చెయ్యాలంటే నేను చాలా కష్టపడవలసి వస్తున్నది. I am sorry to bring it to your notice. మిగిలిన స్పీకర్ల వద్ద నాకీ సమస్య రావడం లేదు. ఇప్పుడు మంత్రి గారు 98కి 3 సంవత్సరాల క్రితం అంటే 95 సంవత్సరానికి సంబంధించిన లోన్సు బకాయిలు అంతకు ముందు తీసుకున్న బకాయిల వారికే వర్తిస్తుందని అంటారు. చాలా మంది 95 కంటే ముందు అప్పులు తీసుకున్న వారి ఆస్తులు ఇప్పటికే వేలం వేశారు. ఏదైనా మిగిలి వుంటే ఈనాటికి 31 వేల మంది మిగిలి వున్నారేమో. ఇప్పటికే చాలా మంది ఆస్తులు వేలం వేశారు. నేను ప్రత్యేకంగా అడుగుతున్నది, ఇది మీరు 95 వరకూ లిమిట్ చేయకుండా, 98 సంవత్సరం వరకూ ఉన్న బకాయీలకు ఇది వర్తించేలా చేయాలని కోరుతున్నాను. నాబార్డు గైడ్‌లైన్సు ప్రకారం ఇది రాకపోతే, దానికేమైనా డిఫరెన్సు వస్తే, ఆ డిఫరెన్సు గవర్నమెంటు భరించండి. ఇంతపెద్ద గవర్నమెంటు రూ.40 వేల కోట్ల ఆదాయం ఉన్న గవర్నమెంటు రైతులకు ఈ విధంగా ఈ మేరకు ప్రయోజనం చేయలేరా?

ఉ.11.50

ఇండియా సిమెంటు ఒక్క దానికే 200 కోట్ల రూపాయలు రాయితీ ఇచ్చారు. రైతులందరికి కలిపినా 100 కోట్ల రూపాయలు కాదు. దయచేసి చేయండి. ఈ రాష్ట్రంలో 40 వేల కోట్ల రూపాయలు ఆదాయం ఉన్నది. ఒన్ టైము సెటిల్‌మెంటుకి 12 శాతం ఇంటరెస్టు యాడ్ చేస్తామంటున్నారు. జాతీయ బ్యాంకులు మామూలుగా 12 శాతం చార్జి చేస్తామంటున్నారు. ఒన్ టైము సెటిల్‌మెంటు చేసి జాతీయ బ్యాంకులతో సమానంగా చేస్తామని అంటున్నారు. ఇది చాలా అన్యాయం, ఒన్ టైము సెటిల్‌మెంటులో జాతీయ బ్యాంకులు 4,6 శాతం చేస్తున్నాయి. ఆ విధంగా వడ్డీ విషయంలో మీరు చేయండి. రైతాంగానికి సంబంధించి లిమిటేషన్ 5 లక్షల రూపాయల వరకే ఇది వర్తిస్తుంది అనేది తీసివేయండి. ఎక్కువ బకాయిలు ఉన్న రైతుల విషయంలో కొంచెము వెసులుబాటు ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. అందరికి వర్తేంచేటట్లు చేయండి. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు కనీసం వారికి ప్రిన్సిపల్ ఏమౌటు, వడ్డీ తీసివేయాల్సిన అవసరం వుంది. వాళ్ల దయనీయమైన పరిస్థితి చూసి ఆ కుటుంబాలను ఆదుకోడానికి ప్రత్యేకమైన చర్యగా ఇది తీసుకుంటే బాగుంటుంది. పీనల్ ఇంటరెస్టు తీసివేయడం కాదు, ఆ ఇంటరెస్టు తగ్గించే విషయంలో జాతీయ బ్యాంకులు ఏ రకంగా ఇంటరెస్టు చార్జి చేస్తున్నాయో అది చేస్తూ స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్‌స్ విషయంలో ఎస్‌పెషల్లీ ఇన్ డ్రౌటు ప్రోను ఎరియాస్‌లో మొత్తం ఇంటరెస్టు వేవర్ చేయమని కోరుతున్నాను. దయచేసి కన్సిడర్ చేయండి. అవసరం అయితే ఇంకొక 50, 100 కోట్ల రూపాయలు ప్రభుత్వం మీద పడితే పడనీయండి. ఏమి అవుతుంది. ఇది చాలా రీజనబుల్ డిమాండు, రైతులకు సంబందించినది కన్సిడర్ చేయవలసిన అవసరం వున్నది.

శ్రీ చిక్కాల రామచంద్రరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజశేఖరరెడ్డిగారు దీనిని 199598 వరకు ఎక్స్‌టెండ్ చేయమని చెబుతున్నారు. డౌటుఫుల్ ఎసెట్సు, లాస్ ఎసెట్సు అవి తీసుకోమని గౌరవ సభ్యులు చెప్పారు. 3132001 తేదీని తీసుకొని అక్కడ నుంచి 3 సంవత్సరాల వరకు సబ్‌స్టాండర్డుగా తీసుకొని అక్కడ నుంచి 199895 వరకు డౌట్‌ఫుల్ గాని లాస్ కా ని వుంటే మాత్రం బిలేటడే స్కీమ్ క్రింద తీసుకోవచ్చు అని అసలు ఉద్దేశ్యం . 1-4-1995 తరువాత అప్లయి కావడం లేదు మేము కూడా రక రకాలుగా చర్చించాము. 1995 మార్చికి ముందు అప్లయి అవుతుంది. నాబార్డును క్లారిఫై చేయమని అడిగితే వాళ్లు క్లియర్‌గా గైడ్‌లైన్సు ఇచ్చారు. కమర్షియల్ బ్యాంక్సు కూడా అలాగే ఇచ్చారు. 1998 వరకు మనకు వచ్చింది. నాబార్డు వాళ్లు మొత్తం డబ్బు ఇస్తారు కాబట్టి వాళ్ల గైడ్‌లైన్సు ఫాలో కావాలి కాబట్టి ఆ రకంగా చేయడం జరిగిందని నేను గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. జాతీయ బ్యాంకుల ప్రకారంగా మేము కూడా 2 శాతం తగ్గిద్దామని అనుకున్నాము త్వరలోనే ఆర్డర్సు కూడా ఇస్తాము. షేర్ క్యాపిటల్ మీద 6 శాతం వడ్డీ ఇస్తాము దానికి కూడా త్వరలోనే జి.ఓ. ఇస్తున్నాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, మా దగ్గర 18 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు . దాని ప్రకారమే షేర్ క్యాపిటల్ మీద వడ్డీ ఇవ్వండి.

శ్రీ చిక్కాల రామచంద్రరావు: అధ్యక్షా, ఇంతకు ముందు ఏ ప్రభుత్వం షేర్ క్యాపిటల్ మీద వడ్డీ ఇవ్వలేదు,ఈ ప్రభుత్వమే షేర్ క్యాపిటల్ మీద 6 శాతం వడ్డీ ఇస్తున్నామని తెలిచేస్తున్నాను. దివాకరరెడ్డిగారు కోపరేషన్ మంత్రిగా పనిచేశారు. ఈరాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా షేర్ క్యాపిటల్ మీద 6 శాతం ఇంటరెస్టు ఇస్తున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఒక ప్రక్క రైతులను ఆదుకోవాలి, మరొక ప్రక్క కోపరేటివ్ ఇన్స్యూరెన్సు మెంబర్సు ఇన్స్యూరెన్సు సంఘాలు వైబులిటిగా ఉండాలి, బలోపేతం చేయాలి. ఎప్పుడు కూడా ఇన్స్యూరెన్సు దెబ్బతినే విధానం ఉండకూడదు. సహకార బ్యాంకులు, సంఘాలు కాని ఎప్పుడు కూడా స్పందనగా వుంటేనే మన రైతులకు మరింత లోను ఇచ్చే అవకశాం ఉంటుంది . కాబట్టి సంఘాలు పటిష్టంగా చేయాలంటే మనం ఎక్కువగా వెళ్లి పోవడం అంత మంచి పద్ధతి కాదు. నష్టాలో ఉన్నటువంటి బ్యాంకులు, సంఘాలు ఉన్నాయి వాటిని ఎక్కువ లాభాలలోకి తీసుకురావడానికి మనం ప్రయత్నం చేయాలి. అందుకోసం ఒక ప్రక్క రైతుల మీద ఇంటరెస్టు చూపించాలి మరొక ప్రక్క సంఘాలను బలోపేతం చేయడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉన్నదని మీకు తెలియచేసుకుంటున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వం మొత్తం మీద రైతు వ్యతిరేక ప్రభుత్వం అని మరొకసారి రుజువు అయినది. కోపరేటివ్ బ్యాంక్స్‌కు సంబంధించి జాతీయ బ్యాంకులు ఇస్తున్న ఒన్‌టైమ్ సెటిల్‌మెంటుకు ఏ మాత్రం పోలికలేదు. వాళ్లు రెగ్యులర్‌గా ఇస్తున్న 12 శాతం మేరకు ఇప్పుడు ఒన్‌టైము సెటిల్‌మెంటు ఇస్తామని అంటున్నారు. రైతులకు ఏ కొంచెము మేలు, ప్రయోజనం చేయదు కనీసం ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు రుణాలు అయిన మాఫీ చేయమంటే దానికి కూడా ప్రభుత్వం ముందుకు రావడం లేదు. కోపరేటివ్ బ్యాంక్సులో జాతీయ బ్యాంక్స్ కంటే ఎక్కువ వసూలు చేయడం చాలాతప్పు. కేవలం టెక్నికాలిటీస్ అడ్డం పెట్టుకొని నాబార్డు పేరో లేకపోతే సొసైటీలు పేరు అడ్డంపెట్టుకొని ఇది చేయడానికి వీలులేదని చెప్పి అనడం చాలా దారుణం . ఏ మేరకు నాబార్డు చెప్పిన గైడ్‌లైన్సు కంటే తక్కువ వసూలు అయితే ఆ తక్కువ మేరకు పెట్టుకుంటామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం అంటే అది నాబార్డుకు ఇబ్బంది ఉండదు, కోపరేటివ్ సొసైటీస్‌కు ఇబ్బంది ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం అన్యాయ పరిస్థితి అద్దం పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ రైతు వ్యతిరేక ధోరణికి నిరశనగా ఒన్‌టైమ్ సెటిల్‌మెంటుకు రైతాంగానికి బహుళ ప్రయోజనాలకు ఏ కొంచెము మేలు జరగదు అనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వ విధానికి నిరశనగా కాంగ్రెస్ పార్టీ తరుపున మేము వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, కంటితుడుపు చర్యగా ఉంది అంటే మంత్రిగారు రెక్టిఫై చేసుకోకుండా అదే విధంగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఏదో ఒక రూపంగా అన్నీ రకాలుగా వడ్డీని మాఫీచేసి జాతీయ బ్యాంకులు చేసే టటువంటి ఒన్‌టైమ్ సెటిల్‌మెంటుకు దీనికి ఏరకమైన పోలికలేదు. పోలికలేకుండా మేము కూడా చేశామని అనిపించుకోవడం కోసం మీ బ్యాంకుకు సంబంధించిన రుణాలు కాపాడటం కోసం అనేక రకాలుగా పీడిస్తున్నటువంటి రైతు వ్యతిరేక, ప్రజావ్యతిరేక, అప్పులు ఇస్తున్నటువంటి దానిని సరిచేయమంటే సరిచేయక పోవడాన్ని మేము నిరసిస్తున్నాము. ఇది అధికార పక్ష సోదర ఎంఎల్ఏలందరికి బాగా తెలుసు. ఆఖరికి ఆత్మహత్య చేసుకొన్న రైతుల అప్పులు మాఫీ చేయమన్నా చేయడానికి సిద్దంగా లేనటువంటి ఈ రైతు వ్యతిరేక ప్రభుత్వం . అందుకని సరైనటువంటి సమాధానం ఇవ్వనందుకు నిరశనగా సిపిఐ (ఎం) శాసన సభా పక్షాన మేము వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఐ (ఎం) సభ్యులు వాకౌట్ చేశారు)

మ.12.00

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు): అధ్యక్షా, ఒకప్రక్క కరువు వచ్చింది. రైతులు అప్పులు కట్టలేని స్థితిలో ఉన్నారు. ఈ సందర్భంగా మనం రైతులగురించి కాస్త జాగ్రత్తగా ఆలోచించి వారిని ఆదుకోవలసిన అవసరం ఉన్నది. ఇంతగా జరిగినా, ఇంతసేపు వాదించినా మంత్రిగారు తన పద్ధతిలోనే సమాధానం చెబుతున్నారు. ప్రభుత్వం మరొకసారి ప్రజావ్యతిరేక విధానాన్ని చూపిస్తున్నది. వీరు అనుసరిస్తున్న విధానం ప్రజలకు అందుబాటులో ఉన్నది కాదు, ప్రజలను ఆదుకునేది కాదు. ఈ పద్ధతులే కొనసాగితే ప్రజలు దూరం అవుతారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ మొండితీరును నేను నిరసిస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు: ఒన్ టైమ్ సెటిల్‌మెంట్‌ను మొట్టమొదటగా చిన్నారెడ్డిగారు, మైసూరారెడ్డిగారు హర్షించారు. చివరకు రాజకీయ దురుద్దేశ్యంతో కావాలనే కాంగ్రెస్‌పార్టీ, ఇతర పార్టీలు వాకౌట్ చేశాయి. ఒకప్రక్క హర్షిస్తున్నారు, మరొకప్రక్క వాకౌట్ చేస్తున్నారు. రైతులగురించి వారెప్పుడూ ఆలోచించలేదు. సహకారసంఘాలలో వడ్డీ రిబేటు వారెప్పుడు ఇవ్వలేదు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు గత అసెంబ్లీ సెషన్స్‌లో 5% రిబేటు ఇస్తామని ఎనౌన్స్‌చేశారు. ఎన్ని కోట్ల రూపాయలైనా ఖరీఫ్ పంటకు ఇస్తామని చెప్పారు. ఒన్ టైమ్ సెటిల్‌మెంట్ విషయంలో అన్ని కోణాలనుండి ఆలోచించి నిర్ణయం తీసుకోవటం జరిగింది. దేశంలో ఈవిధంగా చేసిన రాష్ట్రాల్లో ఆంధ్రరాష్ట్రం మూడవ రాష్ట్రం. పంజాబ్, రాజస్తాన్‌ల తరువాతి రాష్ట్రం ఆంధ్రరాష్ట్రం. కాంగ్రెస్ పార్టీ వారి పరిపాలనా కాలంలో ఒన్ టైమ్ సెటిల్‌మెంట్ చేయలేదు, రాయితీలు ఇవ్వలేదు, షేర్ క్యాపిటల్ మీద వడ్డీ ఇవ్వలేదు, వడ్డీ పెంచారుగాని తగ్గించలేదు. మొత్తం వచ్చే వడ్డీలో మేము రెండు శాతం తగ్గిస్తున్నాము. మూడు శాతంగా ఉన్న పీనల్ ఛార్జెస్‌ను ఒకటిన్నర శాతానికి, రెండు శాతంగా ఉన్న కలెక్షన్ ఛార్జెస్‌ను ఒక శాతానికి, మొత్తం మీద నాలుగున్నర శాతం తగ్గిస్తున్నాము. ఆవిధంగా తగ్గించి ఈ సహకారసంఘాల ద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ప్రభుత్వం ఆ దిశలో సకల విధాల చర్యలు తీసుకుంటున్నది. కమర్షియల్ బ్యాంక్స్‌కు, సహకార బ్యాంకులకు లెక్కలలోగల తేడాను చూస్తే ఒక వ్యక్తి సహకారబ్యాంక్‌లో 1994లో రూ.30,000 లోన్ తీసుకుంటే రూ.40,800 కట్టాలి, రూ.27,600 వేవ్ అవుతుంది. అదే కమర్షియల్ బ్యాంక్స్‌లో అయినట్లయితే అదే మొత్తానికి రూ.42,765 కట్టాలి, రూ.25,830 వేవ్ అవుతుంది. మొత్తం మీద రూ.2,000 తక్కువకే ఇస్తున్నాము. 31-3-1995లో సహకారబ్యాంక్‌నుండి రూ.30,000కు తీసుకుంటే రూ.40,800 అవుతుంది, వేవర్ రూ.22,800. అదే కమర్షియల్ బ్యాంక్స్‌కు పోతే రూ.52,401 అవుతుంది, వేవర్ రూ.8,553 అవుతుంది. మనకంటే రూ.12,000 ఎక్కువ అవుతుంది. కోఆపరేటివ్ బ్యాంక్స్‌ద్వారా కమర్షియల్ బ్యాంక్స్‌కంటే మనమే ఎక్కువ వేవర్ చేస్తున్నాము. వారు రాజకీయం చేయాలి కాబట్టి ఈవిధంగా చేస్తున్నారు తప్పితే మరొకటి కాదు.

రైతులపట్ల మనకు ప్రేమ ఉన్నదో, తెలుగుదేశం పార్టీకి ప్రేమ ఉన్నదో వీరు వాకౌట్ చేసినదానిని బట్టే తెలుస్తుంది. మొట్టమొదట వారి సభ్యులే హర్షించి తరువాత వాకౌట్ చేశారు. దీనినిబట్టే రైతులపట్ల ఎవరికెంత ప్రేమ ఉన్నదో తెలుస్తున్నది.

**MR. DEPUTY SPEAKER:** The matters posted under Rule 304 are postponed. Now, discussion on budget.

## 2002 – 2003 సం . నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సాధారణ చర్చ (మొదటిరోజు)

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: స్పీకర్ సర్, బడ్జెట్ ప్రసంగం విన్న తరువాత వేమనగారి పద్యం ఒకటి నాకు గుర్తుకు వస్తున్నది, ''పలుకుతీరు చూడ పటిక బెల్లంబు, అసలు నిజము అరయ అప్పుల ఊబి, ఊబి దిగినవాడు ఉర్వి చేరడు, విశ్వదాభిరామ వినురవేమ.'' మన రాష్ట్ర ఆర్థిక ప్రగతి ఆందోళన కలిగిస్తున్నా ఏదోవిధంగా ప్రజలకు చూపించటానికి ఆర్థిక మంత్రిగారు ఆయన ప్రసంగంలో మసిపూసి మారేడుకాయను చేశారు. మన రాష్ట్ర ఆర్థికపరిస్థితి బాగున్న రోజుల్లో జరిగే తంతు ఒకటి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మనం "Budget In Brief" అని ఇస్తాము. అందులో రూపాయి ఎలా వస్తుంది, ఎలా పోతుందనేది రంగులరంగులలో చూపిస్తారు. దానిద్వారా తెలుసుకోవటానికి చాలా సులభంగా ఉంటుంది. ఈమారు బ్లాక్ అండ్ వైట్‌లో ఇచ్చారు, అంతకుముందు ఈస్ట్‌మన్ కలర్‌లో ఉండేది. ఈ బుక్స్ సప్లై చేయటంలోనే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థంచేసుకోవచ్చు. ఇంతకంటే ఎక్కువ కూడా చెప్పాల్సిన అవసరం లేదు. అయినా కొన్ని విషయాలు సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉన్నది కాబట్టి చెబుతున్నాను. ఈ ప్రభుత్వం ఎన్నికల తరువాత ఎప్పుడు బడ్జెట్ ప్రవేశపెట్టినా జీరోబేస్డ్ బడ్జెట్ అని, పెర్ఫార్మెన్స్ బడ్జెట్ అని, ఇప్పుడు ప్రజలవద్దకు బడ్జెట్ అని ఏదో ఒకరకంగా అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డ్ మాదిరిగా పాడిన పాటే పాడుతున్నది. ఇది మొట్టమొదటిసారి కాదు, గతంలో కూడా ఇదే మాదిరిగా చెప్పారు. మార్చ్ 2001లో ఓట్ ఆన్ ఎకౌంట్‌లో మంత్రిగారు ప్రసంగిస్తూ, ''ఇప్పటి స్టేటస్ రిపోర్ట్‌పై సలహాలు ఇస్తారని ఆశించాను. ఎంతోమంది అనుభవజ్ఞులు, రాజకీయ నాయకులు, చదువుకున్నవారు, ఎకనమిస్ట్‌లు, పెద్దలు రాష్ట్రంలో ఉన్నారు. వారు సలహాలు ఇస్తే, ఆ సలహాలను ప్రభుత్వం ఆమోదించిన తరువాత ఈ రాష్ట్రానికి ఏవిధంగా మేలుచేయాలో, ఎలా చేయాలో ఆలోచించి నిర్దిష్టమైన కార్యక్రమాలను తీసుకుంటుంది. రాష్ట్ర ప్రజలకు అన్నివిధాల అవసరాలు తీర్చటానికి ప్రభుత్వం రూపొందించిన విజన్ 2020ను ఏవిధంగా ఎఛీవ్ చేయాలనేదానిపై సలహాలు ఇవ్వవలసిన బాధ్యత అందరిమీద ఉన్నది. కేవలం ఇది ఒక్క ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు'' అని చెప్పారు. అదేవిధంగా ఆగస్ట్ 2000లో చేసిన బడ్జెట్ ప్రసంగం, 2001 పరిశీలిస్తే, ''ఓట్ ఆన్ ఎకౌంట్ ఆమోదం పొందిన వెంటనే జీరోబేస్డ్ బడ్జెట్ రూపకల్పనను పర్యవేక్షించేందుకు, మార్గదర్శక సూత్రాలను రూపకల్పన చేసేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆ ఉపసంఘానికి తోడ్పడేందుకు వివిధ శాఖల మంత్రులతో శాఖాపరమైన సంఘాలు కూడా ఏర్పడ్డాయి. గత 4 నెలలు మాకు క్షణం తీరికలేకుండా సాగింది. అంతకుముందు రెండు విభాగాలు ఉన్నాయి. ఒకటి ఆర్థికశాఖ, రెండవది మిగిలిన ప్రభుత్వ విభాగాలు. ఈ రెండు విభాగాలు గతంలో పరస్పర అవిశ్వాసంతో ఒకరి తప్పులు ఒకరు ఎత్తిచూపేందుకు ప్రయత్నించటం జరుగుతుండేది. ఈ బెర్లిన్ గోడను కూల్చివేయటంలో జీరోబేస్డ్ బడ్జెట్ విజయవంతం అయినది'' అని చెప్పారు.

మొన్నటి పెర్ఫార్మెన్స్ బడ్జెట్‌లో ఏవిధంగా చెప్పారంటే, ''రాష్ట్ర ప్రభుత్వ ప్రధానమైన రంగాల్లో ఏవిధమైన విధానాలు అవలంభించబోతుంది, ఏ పరిస్థితులు ఈనాడు ఉన్నాయి, ఫర్‌దర్‌గా ఏయే కార్యక్రమాలు చేయాలి, అనుకున్న లక్ష్యాలు ఏవిధంగా సాధించాలి అనేదానిపై 14 స్టాట్యుటరీ పేపర్స్ ప్రభుత్వం రిలీజ్ చేయటం జరిగింది. దీనిమీద బయటి జిల్లాల్లో, రాష్ట్రంలో వర్క్‌షాప్స్ పెట్టాము. అనేకమంది నిపుణులను పిలిపించి వారి సలహాలను తీసుకున్నాము. ఇంత ఎక్సర్‌సైజ్ చేయటానికి కారణం

మన రాష్ట్రంలో ఉన్న పరిస్థితి ఇంకా మెరుగుపడాలనే. ఆ ఉద్దేశ్యంతోనే రాష్ట్రంలోని వివిధ రాజకీయపార్టీలు, నిపుణులు, ఎవరైనప్పటికీ మంచి సలహాలు ఇస్తే వాటిని తీసుకుని ఫైనల్ పేపర్స్ తయారుచేసి ఒక లక్ష్యంతో ముందుకువెళ్లినట్లయితే విజన్ 2020లో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించటానికి ఉపయోగపడతాయనే ఉద్దేశ్యంతో ఈ ఎక్సర్‌సైజ్ చేయటం జరిగింది '' అని చెప్పారు. మరలా ఈనాడు కూడా అదే మాట మాట్లాడుతున్నారు, క్రొత్తగా ఏమీ మాట్లాడటంలేదు. ఇది కేవలం ''ఒక దెబ్బకు రెండు పిట్టలు'' అన్నట్లు ఉన్నది. ప్రజలను మభ్యపెట్టటానికి ఒకవైపు, ప్రపంచబ్యాంక్ మెప్పుకోసం మరొకవైపు ప్రయత్నిస్తున్నారు. దానికొరకే ఈమాదిరిగా ప్రజలవద్దకు బడ్జెట్ అని పెడుతున్నారు. ముఖ్యమంత్రిగారు వరల్డ్‌బ్యాంక్ ప్రెసిడెంట్ ఉల్ఫెన్‌సన్‌గారికి ఉత్తరం వ్రాస్తూ, " zero based budgeting to evaluate every scheme and phase out the ineffective ones and budget based on realistic estimates so as not to over stretch the commitments. "అ ని వ్రాశారు. ఇవన్నీ ఆచరిస్తామని అప్పుడు కూడా చెప్పారు. 2001 సంవత్సరంలో నవంబ ర్ 9వ తేదీనాడు ముఖ్యమంత్రిగారికి, ఉల్ఫెన్‌సన్‌గారికి మధ్య చర్చలు జరిగినప్పుడు ఇదే విషయాన్ని చెప్పారు. ఆ పేపర్ కూడా, ఆ మెమొరాండం కూడా మీ ముందు పెడుతున్నాము. " The Government needs to continue efforts to build ownership of the reforms process including policy papers; for example medium term expenditure framework tabled with the State Assembly. " ఇవన్నీ చూస్తే ప్రపంచబ్యాంక్ మెప్పుకోసం, ప్రజలను మభ్యపెడుతున్నారని తెలుస్తోంది. ''ఒక దెబ్బకు రెండు పిట్టలు'' చందాన ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రజలముందు బడ్జెట్ పెట్టామని అన్నారు.

మ.12.10

ఒకసారి తేదీలను గమనిస్తే 29.1.2002వ తేదీన నమూనా బడ్జెట్‌ను రిలీజ్ చేశారు. 30.1.2002వ తేదీన విదేశీ యాత్రలకు వెళ్లారు ముఖ్యమంత్రి గారు మరియు ఆర్థిక మంత్రి గారు. 11.2.2002వ తేదీన మూడు గంటల నుండి ఐదు గంటల వరకు ఎక్స్‌పర్ట్స్ ఒపినియన్ కోసమని సమావేశాలు జరిపారు. ముఖ్యమంత్రి గారు విదేశాల నుండి వచ్చిన తరువాత డయల్ యువర్ సి.ఎమ్. అన్నారు. ఈ కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకుని 21.2.2002వ తేదీన బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు. అసలు ఈ బడ్జెట్ ప్రిపేర్ చేయడానికే కనీసం వారం, పది రోజుల టైమ్ పడుతుందే. మరి మీరు ప్రజల నుండి సలహాలు అన్నారు. ఇంటరాక్షన్ వయా ఇ.మెయిల్స్ అన్నారు. రకరకాల పత్రికలలో ఎడిటోరియల్స్ వచ్చాయన్నారు. మీరేమో అమెరికాలో కూర్చున్నారు. నమూనా బడ్జెట్‌పై ప్రజల అభిప్రాయాలు, సందేహాలను తీసుకొని వాటిని అందులో ఇమిడ్చడానికి, ప్రింట్ చేయడానికి వీటన్నిటికి ఎంత టైమ్ కావలసివుంటుంది? అవన్నీ చేయడానికి కేవలం వారం, పది రోజుల టైమ్ సరిపోతుందా? కాబట్టి అవన్నీ తెలియజేయవలసిన అవసరముంది. అందుకే నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేదేమంటే ఎన్ని సలహాలు వచ్చాయి? ఎవరెవరు సలహాలిచ్చారు? ఎన్ని సలహాలు మీరు ఆమోదించారు? వీటన్నిటి మీద ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. మంత్రి గారేమో పిడుక్కి పిండాకూడుకు ఒకే మంత్రమని అంటున్నారు. ఆయన ఎక్కడికి పోయినా ఒకటే చెబుతున్నారు. జి.ఎస్.డి.పి., పర్ క్యాపిటా ఇన్‌కమ్ వీటి గురించే మాట్లాడుతున్నారు. వారిచ్చిన పేపర్ల గురించే నేను ప్రస్తావిస్తాను. ఎకనామిక్ సర్వే రిపోర్ట్ ప్రభుత్వమే ఇచ్చింది తరువాత నమూనా బడ్జెట్ ప్రభుత్వమే ఇచ్చింది. ఈ నమూనా బడ్జెట్‌లో కాని స్ట్రాటజీ పేపర్లో కాని 1998-99వ సంవత్సరానికి ఒకసారిజి.ఎస్.డి.పి. వార్షిక పెరుగుదల రేటు 10.3 ఉన్నట్లుగా చూపించారు. కాని మళ్లీ వారం తిరక్కముందే మీరు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అది 12.16 పర్సెంట్ అని పర్సెంటేజి ఇచ్చారు. మరి మేము ఏది నిజమనుకోవాలో ఏది లెక్కలోకి తీసుకోవాలో అర్థం కావడం లేదు. అందుకే ఇది కేవలం అంకెల గారడీ అనుకోవాలా లేక కరణం గారి కాకుల లెక్కలు అనుకోవాలా అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. పోతే జి.ఎస్.డి.పి పర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరుగుతూనే ఉన్నాయని మీరు అంటున్నారు. అధ్యక్షా, ఒకసారి హిందూ పేపర్లో వచ్చిన ఐటమ్ చూస్తే తెలుస్తుంది. హిందూ పేపర్ నేషనల్ పేపర్ దానిలో మైక్రో ఎకనామిక్స్ మాక్రో స్కాన్ అనీ ఎకానమీ గురించి ఒక ఐటమ్ వచ్చింది. దానిని సభ దృష్టికి తీసుకువస్తాను.

There is a general perception which has been heavily stressed by the very successful media management of its Chief Minister that Andhra Pradesh is one of the most economically dynamic States

not just in South India but among all the Indian States. Kerala is frequently described as a State that it has very good human development indicators but poor growth performance. Similarly the State of West Bengal is frequently described as being characterised by economic stagnation by main stream commentator. How far all these perceptions are from the reality is evident from Chart-I and Chart-II which describe the annual rates of growth. These Charts are based on National Income Accounts Data. From Chart-I it is clear that Andhra Pradesh is one of the best performers of all States in India in terms of aggregatge economic growth over this period. Not only is the annual rate of growth well below that of all other Southern States, but this rate of growth has been only marginally superior to the States of Bihar and Uttar Pradesh in per capita terms. The growth rate appears slightly better largely because of slower rate of population growth over the period but still is the worst among Southern States.

ఒకమారు 1994-95 నుండి 1998-99 వరకు గ్రోత్ రేట్ చూస్తే, కర్నాటక8.09 శాతం, తమిళనాడు 7.25 శాతం, కేరళ 5.95 శాతం ఉంది. ఈ అంకెలు నూటికి నూరు శాతం వాస్తవ పరిస్థితులను రిఫ్లెక్ట్ చేస్తాయని నేనను కాని అంతమాత్రాన ఈ జి.ఎస్.డి.పి, పర్ క్యాపిటా ఇన్‌కమ్ చూసి రాష్ట్రమంతా చాలా బాగా ఉందనుకుంటే అది ఆత్మహత్యా సదృశమవుతుంది తప్ప మరొకటి కాదు. మరి మంత్రి గారు తెలిసి చెబుతున్నారో లేక తెలిసి ప్రజలను మభ్య పెట్టాలని చెబుతున్నారో నాకు తెలియడం లేదు. గ్రౌండ్ రియాలిటీస్ అంటే రాష్ట్రంలో ఎటువంటి వాస్తవ పరిస్థితులున్నాయో ఎటువంటి అభివృద్ధి జరిగిందో అవన్నీ చూసుకోకుండా ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తే అది ఆత్మవంచన అవుతుంది. ఎక్కడైనా యావరేజ్ చూసినప్పుడు పది లక్షల వాడుంటాడు పది వేల వాడుంటాడు గుడిసెలో ఉండేవాడుంటాడు. పదిలక్షల వాడిని పదివేల వాడిని తీసుకుని యావరేజ్ లెక్కేస్తే మరి గుడిసె వాని పరిస్థితి ఏమిటి? కాబట్టి ఇదేదో కరణం గారి కాకి లెక్కల్లాగా ఉంటుంది తప్ప వాస్తవాలు ప్రతిబింబించవు. అందువల్ల వాటిపై ఆధారపడకుండా వాస్తవ ఆర్థిక పరిస్థితి గురించి ఆలోచించమని మంత్రి గారిని కోరుతున్నాను. ఇక రెవిన్యూ డెఫిసిట్ గురించి ఒకసారి చూస్తే గతంలో కూడా ఈ రెవిన్యూ డెఫిసిట్ గురించి చెప్పడం జరిగింది. ఎప్పుడు ఈ రెవిన్యూ డెఫిసిట్ గురించి చెప్పినా కూడా పెరుగుతూ పెరుగుతూ పోయి ఆఖరికి తరుగుతుందని చెబుతున్నారు కాని అది ఎప్పుడు తరుగుతుందో అర్థం కావడం లేదు. గతంలో బడ్జెట్ డెఫిసిట్ గురించి విన్నాము, చూశాము. కాని ఈ రెవిన్యూ డెఫిసిట్ గురించి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే చూస్తున్నాము.ఈ రెవిన్యూ డెఫిసిట్ గురించి ఒకసారి చూస్తే 1996-97లో రు.3199 కోట్లు, 1997-98లో రు.703 కోట్లు, 1998-99లో రు.268 కోట్లు, 1999-2000లో రు.1233 కోట్లు, 2000-2001లో రు.3595 కోట్లు ఉంది. దీనిని బట్టి చూస్తే ఒక విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. మీరు ఒకటేమారు జీరోబేస్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు రెవిన్యూ డెఫిసిట్ తగ్గిస్తామని, నాన్-ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గిస్తామని రాష్ట్రాన్ని పైకి తీసుకొస్తామని చెప్పారు. కాని 1999-2000లో రు.1233 కోట్లున్న రెవిన్యూ డెఫిసిట్ కాస్తా 2000-2001లో రు.3595 కోట్లకు చేరుకున్నదంటే దాదాపు రు.2300 కోట్లు పెరిగింది. అంటే ఒకసారి ఆత్మావలోకనం చేసుకోండి. ఎందుకంటే రాష్ట్రంలో మూడు వేల కోట్లరూపాయల రెవిన్యూ రిసీట్ వచ్చి ఆదాయం పెరిగిన తరువాత కూడా రెవిన్యూ డెఫిసిట్ రు.2300 కోట్లకు పెరిగిందంటే ఈ రాష్ట్రాన్ని ఎక్కడికి తీసుకుపోతున్నారో ఒకసారి ఆలోచించమని కోయతున్నాను. పైగా 2005 వరకు ఇదే పరిస్థితి ఉండవచ్చునని నిన్ననే ఆర్థిక మంత్రి గారు అన్నట్లు పేపర్లలో చూశాను. దీని గురించి నేను తరువాత మాట్లాడతాను. ఏ రాష్ట్రంలోనూ విధించనట్లు ఇంతపెద్దయెత్తున పన్నులు విధించినప్పుడు రెవిన్యూ డెఫిసిట్ తగ్గించడానికి అవకాశముంటుంది. రెవిన్యూ డెఫిసిట్ ఉన్నప్పుడు పన్నులు పెంచుకోవడం ద్వారానూ, నాన్-ప్లాన్‌ఎక్స్‌పెండిచర్ తగ్గించుకోవడం ద్వారాను దానిని తగ్గించుకోవచ్చు. కాని ఇప్పటికే మీరు పీకలకాడికి పన్నులు వేసివున్నారు.ప్రజలు ఇప్పటికే నిండా మునిగివున్నారు. కాబట్టి పన్నుల ద్వారా ఆదాయం పెంచుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇక జిజియా పన్ను అనేది గతంలో ఉండేదట. దాని ప్రకారం జంధ్యానికి పన్ను, మొలత్రాడుకు పన్ను, నెత్తికి చమురు వేసుకుంటే పన్ను, డై వేసుకుంటే పన్ను ఇలా పన్నులు వేసుకుంటే సరి.

మ 12.20

ఎందుకంటే అవన్నీ రెవెన్యూ ఎస్టిమేట్స్, ఇంకా రెండు మాసాలుంది, వచ్చే సంవత్సరం తేలుతుంది. ఏదో ఈ పూట గడుస్తుందిలే అని చెబితే చెప్పవచ్చు. సరే, మీ ఆర్థిక పరిస్థితి మంచిగా వుంటే రోజూ మీరు ఎందుకు వేస్ అండ్ మీన్స్‌కు పోతున్నారు? వేస్ అండ్ మీన్స్‌కు పోకూడదని నేను చెప్పడం లేదు. ఎవరైనా పోవచ్చు. అధ్యక్షా, మీకు తెలిసిందే, ఒక కుటుంబంలో పెళ్లిళ్లకు గాని, కుటుంబ అవసరాలకు గాని మూల ధనం ఏర్పాటు చేసుకుంటారు. దాన్ని ఎప్పుడు వాడుతారంటే, ఏదో అర్జెంట్ పని వుంటే వాడి తర్వాత మళ్లీ రీప్లేస్ చేస్తారు. కుటుంబంలో వుండే పరిస్థితి అది. అధ్యక్షా, వేస్ అండ్ మీన్స్ అంటే మూలధనం . మన ప్రభుత్వం రోజూ వేస్ అండ్ మీన్స్ వాడుతోంది. మన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఈ వేస్ అండ్ మీన్స్ గురించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌గారు ఈవిధంగా చెప్పారు. The State Government in order to maintain and sustain its liquidity position takes ways and means advances from the Reserve Bank of India and thereafter draws upon over-drafts whenever there is a shortfall in agreed minimum cash balance in its Account with Reserve Bank of India. The State Government is required to maintain the minimum cash balance of Rs.3.32 croes on all days with Reserve Bank. The larger the amount and the greater the number of time such ways and means advances are taken, operative limit of Rs.326.09 crores or over-drawals made. The more it reflects over adverse position of the cash balance of the State Government. ఇది నేను అన్నది కాదు సి.ఎ.జి. గారే చెప్పారు. వారు సంవత్సరాల వారీగా సమాచారం ఇచ్చారు. పాపం ఆ సిఏజీ గారికి కూడా వ్రాయడానికి ఇష్టం లేదేమో ఆయన ఏమి చేశారంటే without obtaining any advance అడ్వాన్స్ తీసుకోని రోజులు మాత్రమే వ్రాశారు, తీసుకున్న రోజులు వారు వ్రాయలేదు. వారికి కూడా చాలయినట్లుంది రోజులు చెప్పడానికి. గతంలో 93-94లో ఒకటి, రెండు, మూడు రోజులు వుంటే వుందేమో గాని 1996 తర్వాత ఈ ప్రభుత్వం అధికారంపలోకి వచ్చిన తర్వాత సర్వసాధారణమైపోయింది . 96-97లో 270 రోజులు అడ్వాన్స్ తీసుకోకుండా వున్నారు. 97-98లో 163రోజులు, 98-99లో 145రోజులు, 99-2000 లో 75రోజులు అడ్వాన్స్ తీసుకోకుండా వున్నారు. 2000-2001లో 70రోజులు మాత్రమే తీసుకోకుండా వున్నారు, అంటే 290రోజులు అడ్వాన్స్ తీసుకున్నారు. ఏదైనా సెలవు రోజుల్లో తీసుకోకుండే వుండే వుంటారు. ఇంత కంటె ఏమి చెప్పాలి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి. అంతే కాదు State finances - study of objects of 2001-02. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారు ఒక సప్లిమెంటరీ రిపోర్టు పబ్లిష్ చేశారు. వారు చెబుతున్న అంకెలను నేను నమ్మకపోయినా వాళ్లు socio-economic survey చేసి ఒక రిపోర్టు పబ్లిష్ చేశారు. ఏ ఫీల్డ్ కూడా బాగుందని మాత్రం రిజర్వ్ బ్యాంకు వాళ్లు చెప్పలేదు. primary deficit vs. GSDP కి సంబంధించి అధమ పరిస్థితి కొనసాగుతోంది. Debt vs. GSDP ratio తీసుకుంటే అది పెరిగిపోతోంది. 1990-1995లో 22శాతం వుంటే 95-2000 లో 23.2శాతానికి పెరిగింది. తర్వాత interest burden IPPR ratio తీసుకుంటే 1995లో 12.1శాతం వుంటే అది 6.9శాతం పెరిగింది. State owned resources v. aggregate expenditure తీసుకుంటే అది తగ్గిపోతోంది. 1990 - 95లో 49.8 శాతం వుంటే అది 45శాతానికి పడిపోయింది. ప్రక్కన వున్న తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల వారు రెవెన్యూ రిసోర్సెస్‌ను బాగా వాడుకుంటున్నారు. అధ్యక్షా, మంత్రిగారి దగ్గర సమాచారం లేదేమో, వారికి కూడా పంపిస్తాను, చూసుకోమని చెప్పండి. ఇది లేటెస్ట్‌గా వచ్చింది . Major Fiscal indicators గురించి చెప్పారు. Non-developmental revenue expenditure vs. Revenue receipt 1995 లో 30.5శాతం వుంటే పెరుగుతూ పోతోంది నాన్ డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండిచర్ . 1999లో 40శాతం, 2000-2001లో 42శాతం, 2001-2002 లో 44శాతం చొప్పున నాన్ డెవలపమెంటల్ ఎక్స్‌పెండిచర్ పెరిగిపోతోంది. Interest Pay vs. Revenue Expenditure పెరిగిపోతోంది. 1995లో యావరేజ్ 11.8శాతం వుంటే, 1999-2000 సంవత్సరంలో 17.2శాతం, 2000-2001లో 17శాతానికి పెరిగింది. 2001-2002 బడ్జెట్ ఎస్టిమేట్స్ ప్రకారం 19.3శాతానికి పెరిగింది. State taxes revenue expenditure తీసుకున్నా దాని పరిస్థితి అలాగే వుంది. 1995లో 47శాతం వుంటే 1999-2000 లో 49.5శాతం, 2000-2001లో 45.8శాతం, 2001-2002లో 47శాతం వుంది. ఏవిధంగా చూసినా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోల్చినపుడు పెర్‌ఫార్మెన్స్‌లో ఇండికేటర్స్ ఈ రాష్ట్రానికి సంబంధించి ఏమీ బాగా లేవు. అదేవిధంగా aggregate major fiscal indicators లో non-fiscal category లో Capital vs. GSDP కూడా తగ్గుతోంది. 58.5శాతం యావరేజ్ అయితే 40, 45, 42 కు వచ్చింది 2000, 2001, 2002 సంవత్సరాలలో వరుసగా. Net lending vs. GSDP 1995లో 30శాతం వుంటే

99-2000లో 35 శాతానికి పోయింది. పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఏమాత్రం బాగా లేవని ఈ రిపోర్టులో ఇచ్చారు. వాళ్ల ఎప్పుడు ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటుంటారు కాబట్టి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోల్చినపుడు ఈ రాష్ట్రం పెర్ఫార్మెన్స్ విషయంలో బాగా లేదు. కాబట్టి వీటన్నింటినీ ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను.

మీరు ప్లాన్ అప్రూవల్ తెచ్చుకుంటున్నారు, బడ్జెటులో కేటాయింపులు ఇస్తున్నారు. అయిన ఎక్స్‌పెండిచర్‌కు వచ్చేసరికి అది మరో రకంగా వుంటోంది. 95-96లో రూ.3159కోట్లకు ప్లాన్ అప్రూవల్ తెచ్చుకున్నారు, ఖర్చు పెట్టింది మాత్రం రూ. 2869కోట్లు . 1996-97లో రూ. 2983కోట్లు ప్లాన్ అప్రూవల్ అయితే రూ. 3052కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరంలో ఎక్కువే ఖర్చు చేశారు. 1997-98లో ప్లాన్ అప్రూవల్ రూ. 3809కోట్లు అయితే ఖర్చు చేసింది రూ. 3604కోట్లు. 1998-99కి సంబంధించి యాన్యువల్ ప్లాన్‌లో చూపించలేదు, ఎందుకు చూపించలేదో నాకుఅర్థం కావడం లేదు. చూపించకపోవడం వల్ల నేను కూడా డీటెయిల్స్ ఫర్నిష్ చేయలేక పోతున్నాను. 1999-2000 సంవత్సరంలో రూ.5491కోట్లకు ప్లాన్ అప్రూవల్ తెచ్చుకున్నారు, కాని అందులో ఖర్చు చేసింది కేవలం రూ.4525కోట్లు మాత్రమే, అంటే దాదాపు రూ.1000కోట్లు ఖర్చు పెట్టలేదు. 2000-2001లో 7708కోట్లకు ప్లాన్ అప్రూవల్ తెచ్చుకున్నారు, అందులో రూ. 6871 కోట్లు ఖర్చు చేశారు. కాంగ్రెస్ పీరియడ్‌లో 1990-1991లో రూ.1320కోట్లకు ప్లాన్ అప్రూవల్ తెచ్చుకుంటే రూ. 1508కోట్లు ఖర్చు పెట్టారు. 1991-1992లో రూ. 1410కోట్లు ప్లాన్ అప్రూవల్ వుంటే రూ. 1674కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అదే విధంగా 1992-1993లో ప్లాన్ అప్రూవల్ రూ. 1675కోట్లు అయితే ఖర్చు చేసింది రూ.2364కోట్లు . 1993-1994లో రూ. 1851కోట్ల ప్లాన్ అప్రూవల్‌కు గాను రూ. 2867కోట్లు ఖర్చు చేశారు. 1994-95లో 2170కోట్లు ప్లాన్ అప్రూవల్ వుంటే రూ. 2453కోట్లు ఖర్చు పెట్టారు. నేను చెప్పేదేమంటే, ఈ ప్రభుత్వం మాటలతోటే చెబుతోంది గాని చేతల్లో చూపించడం లేదు. మా ప్రభుత్వం వున్నపుడు చేతల్లో వుంది గాని మాటల్లో లేదని చెప్పడానికే ఈ దృష్టాంతం చెప్పాను. ఆర్థికంగా బాగా హెల్తీగా వుంటేనే బాగా ఖర్చు పెట్టుకుంటారు, బాగా లేకపోవడం వల్ల ఖర్చు పెట్టలేకపోతున్నారని చెప్పడానికే నేను ప్రయత్నం చేశాను.

లాస్ట్ టైము బడ్జెట్ ప్రజెంటేషన్ చేస్తూ, బడ్జెట్ పెర్ఫార్మెన్స్ గురించి చెబుతూ, బడ్జెట్ పాస్ అయిన వెంటనే యాభై శాతం నిధులు శాఖాధిపతులకు ఇస్తున్నాను, మళ్లీ 25శాతం సెకండ్ ఇన్‌స్టాల్‌మెంట్ అక్టోబర్ ఫస్ట్‌కు రిలీజ్ చేస్తున్నాను, 25శాతం మూడవ ఇన్‌స్టాల్‌మెంట్ జనవరి ఫస్ట్‌కు రిలీజ్ చేస్తున్నామని మంత్రిగారు అన్నారు. శాఖాధిపతుల వద్ద డబ్బు పెడితే వాళ్లు సేఫ్‌గా , సౌలభ్యంగా దాన్ని వాడుకోవడం వల్ల పనులన్నీ వేగవంతం అయిపోయి అర్థ రూపాయి కూడా వేస్ట్‌గా ఖర్చు కాదని, ఆ మేరకు జీ.ఓ.ఎంఎస్ . నెం . 59 ను కూడా ఇష్యూ చేశారు. The matter has now been revised thoroughly in order to further facilitate smooth flow of funds and to cut down unnecessary delay in the movement of files, the Government have decided to place 50% of the budget estimated provision of the finances at the disposal of the Head of the Department at the beginning of the Financial year. అని జీ.ఓ. జారీ చేశారు. జీ.ఓ. జారీ చేసిన తర్వాత ఎంసిఆర్‌డి ఇనిస్టిట్యూట్‌లో ముఖ్యమంత్రిగారు హాఫ్ ఇయర్లీకి సంబంధించి రెవ్యూ చేశారు. అర్థ కూడా ఖర్చు కాలేదని వారు సెప్టెంబర్‌లో రెవ్యూ చేశారు. అర్థం ఖర్చు అయినట్లు ఎక్కడా కనబడలేదు. రెండు మాసాలకు ముందు చూస్తే అన్ని డిపార్టుమెంట్లల్లో డబ్బులు కేటాయించక నిలిచిపోయాయి. నీటిపారుదల, వైద్యం, అడవులు, పౌరసరఫరాలు మొదలైన అన్ని డిపార్టుమెంట్లలో జనవరి దాటి రెండు మాసాల్లో బడ్జెట్ కంప్లీట్ అయిపోతున్నప్పటికీ నిధులు విడుదల కాలేదు. జీ.ఓ. జారీ చేసి ఇన్ని చెప్పినప్పటికీ చేయగలిగింది ఏమీ లేదు. నిన్ననే బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు.
మ.12.30

ఎల్‌ఓసి ద్వారా ఆర్థిక నియంత్రణ చేస్తామని ఫైనాన్స్ మినిస్టర్ చెప్పారు. అది ఆర్థిక నియంత్రణ కాదు, పనులు జరుగకుండా ఉండడం కోసం . ఖజానా ఖాళీగా ఉన్నప్పుడు నిధులు రిలీజ్ చేయకుండా ఎల్‌ఓసి మంత్రం పెట్టారు. కాంట్రాక్టర్లు చేసిన పనులకు డబ్బులు పే చేయకుండా ఎల్‌ఓసి రాలేదని శాఖాధిపతులు చెబుతున్నారు. ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి,

పంచాయతీరాజ్ కాని ఏ శాఖకు వెళ్లినా ఎల్‌ఓసి రాలేదంటున్నారు. వన్ పర్సెంట్ కమీషన్ ఇస్తే గవర్నమెంట్ వద్దకు వెళ్లి రిలీజ్ చేయిస్తామని అంటున్నారు. ఇది వాస్తవం . సత్యదూరమైన విషయం, నూటికి నూరు పాళ్లు వాస్తవం . ఈ విషయం ఏ శాసనసభ్యుడిని అడిగినా తెలుస్తుంది. ఎల్‌ఓసి అనేది పనులు జరుగకుండా మోకాలు అడ్డడానికే. నిధులు లేవని ఖర్చు కాకుండా ఏదో విధంగా కుశంక లేవనెత్తడానికి, కొమ్మలు లేక పొగ పెట్టినట్లు అవుతుంది. ఇది అభివృద్ధి గురించి కాదు, రాష్ట్ర ప్రభుత్వం వద్ద అభివృద్ధికి నిధులు లేవు. కావాలని ఏదో ఒక కుశంక లేపుతున్నారు. నిన్న మంత్రిగారు ఇంటర్వ్యూలో 2005 లేదా 2007వరకు ఈ తిప్పలు తప్పవని చెప్పారు.

టోటల్ ఎక్స్‌పెండిచర్ పర్సెంటేజ్ విత్ జిఎస్‌డిపి చూస్తే 1995-96కు 14.4 ఉన్నది. అదే 1996-97లో 14.7కు పెరిగింది. 1997-98కి 17, 1998-99కి 17కు పెరిగింది. 1999-2000లకు 17కు పైననే పెరిగింది. 2001లో 19.82 అయింది. అంటే అది పెరుగుతూనే పోతుంది, పొదుపు చేసేది ఎక్కడ? నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఏదో ఒక సంవత్సరం కట్ చేశారు. పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ అన్నీ బుద్ధి పుట్టిన రేటుకు అమ్ముతున్నారు. ఉద్యోగులను ఇంటికి పంపుతున్నారు. కొత్త రిక్రూట్‌మెంట్ లేదు. పోస్టులను రేషనలైజ్ చేస్తున్నారు. నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గిస్తామంటున్నారు. ఏమి చేసినా ఎక్స్‌పెండిచర్ పెరుగుతూ పోతుంది. ఇది ఎలా వాస్తవమని నమ్మమంటాము? ఇదెలా తగ్గుతుంది? ఒక శాతం తగ్గించాము ఇంకా పెరుగుతుందంటే ఎలా? వచ్చే సంవత్సరం అకౌంట్సు చూస్తే అప్పుడు తెలుస్తుంది. రెవిన్యూ డెఫిసిట్ పెరుగుతుందా, తగ్గుతుందా? ఇవన్నీ కేవలం ప్రజలను మభ్య పెట్టడానికే, అంకెల గారడి చేయడానికి తప్ప ఇంకొకటి కాదు. వాస్తవానికి ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదని చెప్పడానికి ఈ లెక్కలు. నేను చెప్పడం ఎందుకు?

ఈనాడు పత్రికకు ప్రభుత్వం మీద అంతో ఇంతో ప్రేమాభిమానాలు ఉన్నాయి. ఆ పత్రికలో అభివృద్ధా, అంకెల గారడీయా? ఆయా రంగాలలో అభివృద్ధి సాధించామంటూ ప్రభుత్వం ఆర్థిక శాఖ ప్రతి ఏటా , చెబుతున్న లెక్కలు కేవలం అంకెల గారడీయే. నిజమైన సూచిక కానే కాదు. అప్పులు గ్రాంట్సు లెక్కలను కాసేపు ప్రక్కన పెడితే, నేను చెప్పిందే చెప్పారు. ప్రజలు మంచి పన్ను ల రూపేణా వచ్చే రాబడికి ప్రజల అభివృద్ధి కోసం చేసిన ఖర్చుకు పోలికే లేదు. ఎలా అంటే పన్నుల నుండి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే స్వంత రెవిన్యూలో క్రితం ఏడాది పెరుగుదల దాదాపు రు.3000 కోట్లు. కాని అభివృద్ధి పనులకు పెరిగిన ప్రణాళిక కేటాయింపులు కేవలం రు.800కోట్లు. వచ్చే ఆర్థిక సంవత్సరం అంచనాలలో రెవిన్యూ పెరుగుదల రు.4 వేల కోట్లు పైమాటే. రు.120కోట్లు అభివృద్ధి పనులు కేటాయింపులలో కేవలం రు.124కోట్లు. వచ్చే ఏడాది బడ్జెట్ అంచనాలకు మధ్య పెరుగుదల రు.1400కోట్లు. పన్నుల రూపేణా పెరిగిన ఆదాయాన్ని మొత్తం కాకుండా అభివృద్ధి రేటుకనుగుణంగా అభివృద్ది పనులకు పెంచకపోతే మన పయనం ఎటువైపు? అని ప్రశ్నించారు. ఆ విధంగా పేపర్‌లో వచ్చింది.

యాన్యువల్ ప్లాన్ కూడా మంత్రిగారిని చూడమని అంటున్నాను. ఎందుకంటే అభివృద్ధి పనులకు ప్రాధాన్యతా రంగాలకు, ఏ విధంగా ఈ ప్రభుత్వం దగా చేస్తుందనే దానికి దృష్టాంతంగా చెబుతున్నాను. 1994-95లో జనరల్ ఎకనామిక్ సర్వీసెస్‌కు కేవలం 0.22 శాతం ఉంది. అంటే ఈ సర్వీసెస్‌కు కేవలం రు.5కోట్లు కేటాయించేవారు. గత ఐదేళ్లలో అదే పరిస్థితి ఉంది. అటువంటి దానికి ఈ రోజు యాన్యువల్ ప్లాన్ 2002-2003లో మాకు ఇచ్చిన బుక్ నుండి చెబుతున్నాను. జనరల్ ఎకనామిక్ సర్వీసెస్‌కు 2000 -2001 సంవత్సరాలలో బడ్జెట్ ప్రొవిజన్ 4.88 శాతం పెట్టారు. అంటే రు.438కోట్లను రివైజ్ చేసి 4.03కోట్లకు చేశారు. అంటే రు.335కోట్లు. ఇప్పుడు బడ్జెట్ ఎస్టిమేట్‌లో 3.52 శాతం అంటే రు.355కోట్లు. అంటే అప్పుడున్న రు.5కోట్లు ఎక్కడ? ఇప్పుడున్న రు.355కోట్లు ఎక్కడ? వీటికి ఎంత తేడా? ఇవన్నీ వ్యవసాయ రంగాన్ని, నీటిపారుదల రంగాన్ని, రూరల్ డెవలప్‌మెంట్ తక్కువ డబ్బులు కేటాయించి, ఈ రంగానికి ఎక్కువ కేటాయించారు. ఇవన్నీ ఒకసారి ఆలోచించండి. స్టేట్ సెక్రటేరియట్‌లో ఎకానామిక్ సర్వీసెస్‌కు అప్పుడు లక్షలలో, కోట్లలో ఉంటే ఇప్పుడు రు.269కోట్లు కేటాయించారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌కు రు.167కోట్లు జన్మభూమికి రు.75కోట్లు, ఫైనాన్సు డిపార్ట్‌మెంట్‌కు

రు.12కోట్లు కేటాయించారు. ఫైనాన్సు వారికి అంత కేటాయించినా బుక్స్ మాత్రం రంగులలో ముద్రించలేకపోయారు. తినడానికి తిండి లేదు, మీసాలకు సంపెంగ నూనె అన్నట్లుగా ఐటికి రు.55కోట్లు. పబ్లిక్ ఎంటర్ప్రైజెస్‌కు తక్కువే. టూరిజమ్‌కు రు.32కోట్లు, ఎకనామిక్ అడ్వైజ్ అండ్ స్టాటిస్టిక్స్‌కు రు.3కోట్లు, సివిల్ సప్లైస్‌కు రు.51కోట్లు ఈవిధంగా ప్రజలు పన్నులు కట్టిన దానికి ఈ మాదిరిగా కంప్యూటర్లకు ఇతర ముదనాలకు ఖర్చు చేస్తున్నారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తెలుగుదేశం పార్టీ నాయకుల ప్రచారానికి తెలుగుదేశం పార్టీకి ఓట్లు వచ్చే పథకాలకు ప్రచారం చేసుకోవడానికి జనాకర్షణ పథకాల కోసం ఇదంతా దుర్వినియోగం చేస్తున్నారు. వ్యవసాయాన్ని, రూరల్ డెవలప్‌మెంట్‌ను, నీటి పారుదల సౌకర్యాలు ఎండగట్టారు. ప్రజాధనాన్ని ఈ విధంగా కష్టించి చెమటోడ్చి కట్టిన పన్నును దుర్వినియోగం చేయడం న్యాయమా? అని అడుగుతున్నాను. ఏమైనా అంటే అప్పులు పెరిగాయి మహానుభావా అని ఒక మంత్రం చెబుతారు. ఇంకా అప్పులు తెస్తాము. ఇప్పటికి రు.30వేల కోట్లు తెచ్చాము. ఇంకా రు.50వేల కోట్లు తెస్తామంటున్నారు. ఒకసారి ప్రపంచబ్యాంకు నుండి ఇఎపిని చూస్తే అప్పులపరిశీలించితే తెలుస్తుంది. వెలుగు పథకం పేదవారికి సంబంధించింది. ఈ పథకంలో 2000-2001 సంవత్సరానికి పథకం ప్రకారం రు.593కోట్లు. దానిని ఫేజ్ అవుట్ చేశారు. ఇవన్నీ వారి డాక్యుమెంట్సులోనివే. వాటి నుండే చెబుతున్నాను. 2000-2001కి రు.38కోట్లు ఖర్చు పెట్టాలి. 2001-2002కి రు.157కోట్లు ఖర్చు పెట్టాలి.
మ. 12.40

ఈ ప్రభుత్వం ఖర్చు చేసింది 2000- 2001 సంవత్సరాలలో రు. 4 కోట్లు,2001-02లో రు. 9 కోట్లు అంటే మొత్తం రు. 13 కోట్లు వెహికిల్స్ తిరగడానికి, ట్రెయినింగ్‌కు రెండు సంవత్సరాలలో ఖర్చు వేశారు. కేవలం ఆఖరి సంవత్సరంలో ఎన్నికలకు ముందు 6 జిల్లాలలో ఈ పథకానికి ఖర్చు చేసి, రాష్ట్రమంతా నడుపుతాము అంటారు. ఉట్టికెక్కలేనమ్మ, స్వర్గానికెగిరినట్లు ఉంది. రు. 593 కోట్లు ఖర్చు చెయ్యడానికి వెనక్కి, ముందుకి అవుతుంటే, మరొక పథకం మొదలు పెడతామని అంటారు. ఉదయం మంత్రిగారు చెప్పారు.అన్ని జిల్లాలలో 'వెలుగు' మొదలుపెడతారట. ప్రాజెక్ట్ అవుట్‌లే రు. 2231 కోట్లు. అన్ని జిల్లాలలో ఖర్చు చేస్తామంటారు. బ్యాంకుల అప్పు సద్వినియోగం చేసుకోవాలా? ఆ రకంగా చేసుకోలేదు. చాలా పథకాలు ఈ రకంగా ఉన్నాయి. ఎ.పి. హైవేస్ ప్రాజెక్ట్, ఎ.పి పవర్ ప్రాజెక్ట్స్, ఎ.పి. ఎకనమిక్ రీస్ట్రక్చర్ ప్రాజెక్ట్ ఇవన్నీ ఉన్నాయి. బ్యాంకుల షేర్ బాగానే ఖర్చు చేశారు. స్టేట్ గవర్నమెంట్ షేర్‌కి వెల్లకిలా పడ్డారు. వన సంరక్షణ సమితుల ద్వారా అడవులు అభివృద్ధి చేస్తామని, నీరు బాగా వస్తుందని, ప్రపంచం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. సమితులు పెట్టారు. ఎన్ని హెక్టార్స్‌ను డెవలప్ చేశారు? ఒక్క హెక్టార్ కూడా డెవలప్ చేసినట్లు రికార్డ్‌లలో ఎక్కడా లేదు. నాకు అనుమానం వస్తోంది, ఇది తిన్నారని, కేవలం నిధులన్నీ హాంఫట్ చేశారు. అస్మదీయులు తినడానికే బ్యాంక్ లోన్ సరిపోయిందని తీవ్ర ఆరోపణ చేస్తున్నాను. ఎకనమిక్ సర్వే – ఇది ప్రభుత్వం చేసింది, నాది కాదు. దీనిలో పేజి 27 చూడండి. ల్యాండ్ యుటిలైజేషన్ పర్టిక్యులర్స్ – లక్షల హెక్టార్స్‌లో ఇచ్చారు, ఫారెస్ట్ డెవలప్‌మెంట్‌కి 1997-98లో 61.99 శాతం ఉంది. 1998-99లో , 1999-00, 1999-2000 లలో కూడా అంతే ఉంది, 2000-2001 లో కూడా అంతే ఉంది. ఒక్క ఎకరం కూడా పెరగలేదు. డబ్బు దుర్వినియోగం అయినట్లు కాదా? రు.300 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరం కూడా పెంచకపోతే తిని పోయినట్లు కాదా? ఒక్క ఎకరం కూడా పెంచకపోతే వనసంరక్షణ సమితులు తిన్నట్లు కాదా? దీనిని ఏమంటారంటే, మొన్న ఆర్థిక మంత్రిగారి స్టేట్‌మెంట్ చూశాము. అప్పుల బాధ్యత కాంగ్రెస్‌దట. ఎప్పుడూ కాంగ్రెస్‌ను ఆడిపోసుకోవడం తప్ప వేరే కార్యక్రమం ఉండదు. 14 సంవత్సరాలయింది వారు అధికారానికి వచ్చి. ఇక్కడ నుంచి అటు పోయిన వారే. అక్కడ పెత్తనం చెలాయిస్తూ, మమ్మల్ని తిడతారు. అదేం పద్ధతో మాకు అర్థం కావడం లేదు.

బడ్జెట్ ఎట్ గ్లాన్స్ చూద్దాము. పబ్లిక్ డెట్ అవుట్‌స్టాండింగ్‌లో ఇచ్చారు. 1989 వరకూ ఇచ్చారు. రు. 5,273 కోట్లు తెలుగు దేశం పార్టీ దిగిపోయే నాటికి ఉంది. 1995లో మేము దిగిపోయే నాటికి రు. 6,400 కోట్లు పబ్లిక్ డెట్ తీసుకున్నాము. 1995 తరువాత మేము దిగిపోయిన తరువాత 2000-03 సంవత్సరం బడ్జెట్ ఎస్టిమేట్స్ ప్రకారం దాదాపు రు. 30 వేల కోట్లు 7 సంవత్సరాలలో అప్పు చేశారు. ఇది కాంగ్రెస్ బాధ్యత అంటారు. ఎట్లా? మాకు అర్థం కావడం లేదు. 6 సంవత్సరాలలో రు. 41

కోట్లు అప్పు చేశారు. దీనికంతా కాంగ్రెస్‌ది బాధ్యత అంటే ఎట్లా? ఈ రాజకీయ తర్కం ఎక్కడ వినాలి? మాకేం అర్థం కావడం లేదు. రాష్ట్రంలో పరిస్థితి ఎట్లా ఉందంటే అప్పు సుమారు రు. 41 కోట్లు చెప్పారు. 7 కోట్ల జనాభాతో భాగిస్తే తలసరి అప్పు రు. 6 వేలు పడుతుంది. అంటే మీ నెత్తిన రు. 6 వేలు, నా నెత్తిన రు. 6 వేలు అప్పు ఉంది. ఈ రకంగా ఉంది. రూలింగ్‌లో ఉండి చేసిన అనాలోచిత నిర్ణయాల వల్ల ఈ రకంగా ఉంది. నేను ఏ పథకానికి వ్యతిరేకం కాదు. 1992లోనో, 1993లోనో అనుకుంటా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని ఆ రోజున బియ్యం సబ్సిడీకి సీలింగ్ పెడతామన్నారు. అప్పటి మంత్రి జనార్ధన రెడ్డిగారు చెప్పారు. కానీ మళ్లీ బయటకు వచ్చిన తరువాత తమకు వోట్లు వేస్తే రు. 2 కిలో బియ్యం పథకం పెడతామన్నారు. ప్రతి ఎన్నికలలో రెండు వేళ్లు చూపారు. వోటు ఇస్తే రు. 2 కిలోల బియ్యం అని చూపారు. ఆ పథకానికి నేను వ్యతిరేకం కాదు. ఇప్పుడు ఆ పథకం ఉంచారా?మళ్లీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని కిలో బియ్యం రు. 5.30 చేశారు. ఇప్పుడూ అంతే. మునిసిపల్ ఎన్నికలకు పోయేటప్పుడు అవే రెండు వేళ్లు చూపారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందా? అంత అనాలోచిత నిర్ణయాలు ఎందుకు చేశారు? దాని వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతింది. ఏం చేశారు? పన్నులు పెంచారు కదా? సేల్స్ ట్యాక్స్ పెంచారు. అన్ని రకాల పన్నులు పెంచారు. పోనీ దాంతో ఊరుకుంటే సరే. అంతకు ముందు రు. 3.50 కిలో బియ్యం ధర చేశారు. చేసిన తరువాత రాష్ట్రంలో 1983-94 మధ్యన ఆర్థిక పరిస్థితి పుంజుకుని, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే, ఉన్నపళాన ప్రొహిబిషన్ అన్నారు. దేశంలోనే మద్యపానం ఉండరాదన్నారు. అంత వరకూ వారుణీ వాహినీ అని పెట్టారు, ఆ పేరుతో సారాయి ప్రచారం చేసి, అమ్మిన మహా నేత ఈ రాష్ట్రంలో పూర్తిగా ప్రొహిబిషన్ పెట్టాలని, మద్యపాన నిషేధాన్ని తెచ్చారు. ఖచ్చితంగా జరగాలన్నారు. అన్ని చెప్పి మద్యపాన నిషేధం అమలు చేశారా అంటే అదీ లేదు. ఎంత కాలం చేశారు? ఒకటిన్నర సంవత్సరం చేశారు. తరువాత లా అండ్ ఆర్డర్ సమస్య వస్తోందని, ముఠాలు వస్తున్నాయని ఏదేదో చెప్పి ఎత్తివేశారు. తరువాత పార్షియల్ అన్నారు. ఊరూరా షాప్స్ ఇచ్చారు. రు. 17 వందల కోట్లు వచ్చింది. అంత వరకూ బాగానే ఉంది. మళ్లీ ఏం చేశారు? లాభాలు వస్తున్న ఎలక్ట్రిసిటీ బోర్డును కెలికారు. రు. 17 వందల కోట్ల పవర్ సబ్సిడీని నిరుడు, ఈ సంవత్సరం ఇచ్చారు. ఈ రాష్ట్రం నెత్తిన ఏదో రకంగా ప్రతి సారి వెయ్యి కోట్లో, పదహారు వందల కోట్లో ఎంతో కొంత భారం పడుతుంటే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తట్టుకుంటుందా? రాష్ట్రాన్ని పరిపాలించే వారికి ఆ మాత్రం ఆలోచన ఉండాలి కదా? ఇది చూసుకోకుండా, ఈ రకమైన అనాలోచిత నిర్ణయాల వల్ల ఒక్కొక్క సంవత్సరం, ఒక్కొక్క పథకం పెట్టడం వల్ల, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిపోయి, అప్పులు చేసి, ఎవరినో ఆడిపోసుకుంటే ఎట్లా? ఈ అనాలోచిత నిర్ణయాల వల్ల, భారాన్ని రాష్ట్రం భరిస్తుందా లేదా అనేది చూసుకోకుండా, కేవలం వోట్ల కోసం తడుముకోవడం వల్ల ఈ అనర్థాలకు దారి తీయడం జరుగుతోంది. ఈ పథకాలను నేను వ్యతిరేకించడం లేదని మనవి చేస్తున్నాను. దయచేసి ఆ రకంగా ప్రచారం చెయ్యరాదు. ఇది చెయ్యగలమా, లేదా, ఆర్థిక పరిస్థితి ఏమిటి ఇవన్నీ చూసుకునే బాధ్యత వారిది. ప్రతిపక్షాలది కాదు, ఎవరిదీ కాదు. అవినీతి ఎక్కడ జరుగుతోంది? ఎప్పుడో నేను 1981లో అనుకుంటాను, సమితి ప్రెసిడెంట్‌గా నేను ఉన్నాను. ఇంత వరకూ వింటున్నాను. 40 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేసింది, ఏం చేశారని అంటూ ఉంటారు. ఈ ప్రభుత్వం మాదిరిగా పన్నులు మాత్రం మేము విపరీతంగా వెయ్యలేదు. మీరు వేసిన పన్నులు చూడండి.

రెవెన్యూ రిసీట్స్ గురించి చెబుతున్నాను. 1957-58లో మొట్టమొదటి ప్లాన్ తయారయినప్పుడు రాష్ట్ర రెవెన్యూ రిసీట్స్ గురించి చెబితే ఆర్థిక మంత్రిగారికి గుండె పగులుతుందేమో, ప్రజలు బాధపడతారేమో? రు. 62 కోట్లు. నాకు అనుమానం వచ్చింది. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌ను అడిగితే వెతికి, వెతికి వారం తరువాత నాకు సమాధానం చెప్పారు. రు. 62 కోట్లేనన్నారు. ఎంతో ఆశ్చర్యకరంగా ఉంది. ఆ రోజుది ఒక్క ఐటెమ్ గురించి చెబుతాను. జనరల్‌గా అందరికీ అవసరం అయింది. సేల్స్ ట్యాక్స్, ఎక్సైజ్ డ్యూటీ పడేది, ఈ ట్యాక్సులు రిఫ్లెక్ట్ అయి, ధర పెరిగేది - 1957-58లో 100 గ్రాముల హమాం సోపు ధర 25 పైసలు ఉండేది. 25 సంవత్సరాలు కాంగ్రెస్ వారు పరిపాలిస్తే, 25 సంవత్సరాలలో వసూలు చేసిన ట్యాక్స్ రు. 12,357 కోట్లు. సేల్స్‌ట్యాక్స్ ద్వారా రు. 8 కోట్లు ఆ రోజులలో.

మ 12.50

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ రు.3.00 కోట్లు. మోటార్ వెహికల్ టాక్స్ రు.2.00 కోట్లు. ఎక్సైజ్ రు.6.00 కోట్లు. ఆ రోజులలో వారి రెవిన్యూ రిసీట్స్ అవి. ఆ రోజు హమామ్ సబ్బు ధర కూడా చెప్పాను. అలాగే 1982-83 లో దిగిపోయేనాటికి 1639 అంటే రు.3.25 లకు ఇది పెరిగింది. 1989-90 లో తెలుగు దేశం 7 సంవత్సరాల పరిపాలన తరువాత ఈ రెవిన్యూ రిసీట్స్ రు.4476 కోట్లకు పెరిగాయి. అంటే హమామ్ సబ్బు ధర కూడా రు.6.25 పైసలకు పెరిగింది. ఏడు సంవత్సరాల పాలనలోరెవిన్యూ రిసీట్స్ రు.22808 కోట్లు.

(అంతరాయం)

మీకు మీ అధికారులు ఉన్నారు. ఇంటెలిజెన్స్ ఉంది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉంది. మీకు ఆర్థిక శాఖ ఉంది. ప్లానింగ్ శాఖ ఉంది. మీకూ కావాలంటే ఆ సమాచారం వస్తుంది. అడిగి తెలుసుకోండి. నేను ఒక్కడినే ఏదో శ్రమ పడి ఈ సమాచారం సేకరించుకున్నాను. మీరు సర్వే చేయమనండి. ఏదైనా తప్పు ఉంటే జవాబు చెబుతాను. 1994-95 లొ మేము దిగేసరికి ఆ సంవత్సరాలలో బడ్జెటు రు.4476 నుంచి రు.8786 కోట్లకు రెవిన్యూ రిసీట్స్ పెరిగింది. అంటే మొత్తం 5 సంవత్సరాలలో వసూలు చేసిన టోటల్ రిసీట్స్ రు.38757 కోట్లు. 8786 నుంచి 7 సంవత్సరాల పరిపాలనలో రు.22150 కోట్లకు రెవిన్యూ రిసీట్స్ పెరిగాయి. ఇక్కడ సేల్స్ టాక్స్ ఒకసారి ఆలోచన చేసుకోండి. ఆ రోజు రు.8150 కోట్లు ఉంది. అందరము కనుక్కుంటామని స్టాంప్స్ డ్యూటీ దగ్గర డివిజన్ చేయలేదు. గతంలో ఉన్న రు.3.00 కోట్లు దగ్గర దగ్గర రు.1000 కోట్లకు పెరిగింది. ఎవరూ కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదు. ఎవరూ కూడా ఇళ్లు కానీ, భూములు కానీ రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదు. అగ్రిమెంట్స్ తో కాలం గడుపుతున్నారు. నమ్మకం లేకపోతే మాత్రం రిజిస్ట్రేషన్స్ చేసుకుంటున్నారు. భూమి ధర కంటే రిజిస్ట్రేషన్ ధర ఎక్కువ ఉంది. ఆ ఫీజలు, ఈ ఫీజులు అన్నీ కలిపి ఎక్కువ అవుతోంది. దగ్గర దగ్గర మోటార్ వెహికల్ టాక్స్ రు.1200 కోట్లకు పెరిగింది.. ఆ రోజు రు.6.00 కోట్లు ఉన్న ఎక్సైజ్ టాక్స్ రు.1870 కోట్లకు పెరిగింది. దాదాపు టోటల్ రెవిన్యూ ఫర్ 5 ఇయర్స్ రు.17,601 కోట్లకు పెరిగింది. అంటే దాదాపు రెవిన్యూ రిసీట్స్ ద్వారా ఆదాయం పెంచారు. బయట హమామ్ సబ్బు ధర రు.10 లు అవుతోంది. మీరు ధరలు పెంచేదానికి కారణం. ప్రజల పైన ఇన్ని లక్షల, వేల కోట్లు పన్నులు వేస్తే వారు కడుతున్నారు. మీరు చేసిన అభివృద్ధి ఏమిటి? 7 సంవత్సరాలలో ధరలు పెరిగాయి. నీరు-మీరు పథకం తప్ప ఇంకేమి చేశారు? ఆ రోజు మేము నాగార్జున సాగర్ డ్యామ్ కట్టాము. కృష్ణా బ్యారేజ్ చేశాము. గోదావరి బ్యారేజ్ పునర్నిర్మాణం చేశాము. శ్రీశైలం, శ్రీరామ్‌సాగర్ కట్టాము. కెసి కెనాల్ మోడ్ర నైజ్ చేశారు. వంశధార చేశాము. ఇవన్నీ చెబుతూ పోతే ఇరిగేషన్ బడ్జెట్ అవుతుంది. ఇవన్ని చూస్తే ఎక్కడ నుంచి చేశారని చాలామంది ప్రజలకు ఉండవచ్చు. ఉదయం లేవగానే పేస్ట్ దగ్గర నుంచి రాత్రి మద్యం తాగేవరకు బట్టల మీద, చెప్పుల మీద, కళ్ల కాటుక మీద, బొట్టు మీద అన్నిట మీద పన్ను ఉంది. నిద్ర లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు పన్ను కడితే రు.21 వేల కోట్లు కడితే ఇంత ఆదాయం వస్తే ఈ రాష్ట్రాన్ని ఏమి అభివృద్ధి చేశారు?

ఈ పరిస్థితిలో ఒక కొత్త జీఓ ఇష్యూ చేశారు. యూజర్స్ ఛార్జెస్ రీసోర్సెస్ మొబిలైజేషన్ అని. ఇంత పన్నులు వేస్తున్నది చాలక తప్పకుండా మళ్లీ యూజర్స్ ఛార్జెస్ వేస్తున్నారు. అప్పుడు కూడా టోటల్ టాక్సేషన్ అవుతుంది. ప్రజల మీద భారం పడుతున్నది. మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ పెరిగింది. డీజిల్ మీద పెట్రోలు మీద టాక్స్ వేశారు. రోడ్ డెవలప్‌మెంట్‌కు సెస్ ఇవన్నీ చాలక టోల్ టాక్స్ ఉంది. ప్రతి డిపార్టుమెంట్‌లోను వేసేదానికి ఒక జీఓ ఇష్యూ చేశారు. ఏ డిపార్టుమెంట్‌లోనైనా సరే యూజర్ ఛార్జెస్ వేసుకోవచ్చు. ఇక్కడ పన్నులు వసూలు చేస్తారు. మళ్లీ అభివృద్ధి కార్యక్రమాలకు చేసే యూజర్స్ ఛార్జెస్ వసూలు చేస్తారు. పెనం మీద నుంచి పొయ్యిలో, పొయ్యి మీద నుంచి పెనంలోకి అన్నట్లు ప్రజలకు పన్నులు కట్టడం, అప్పులు తీర్చడం తప్ప వేరే పని లేదు. ఆ పన్నులు కూడా చూసుకుంటే ఒక్కో వ్యక్తి ఈ రాష్ట్రంలో సంవత్సరానికి రు.3000ల పన్ను కడుతున్నారు. ఒక్కో వ్యక్తి మీద రు.6000 లు అప్పు ఉంది. ఇంత మహా ఘోరమైన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. మీరు జిఎస్‌డిపి, పర్ క్యాపిటా ఇన్‌కమ్ రాష్ట్రం అభివృద్ధి చెందింది అంటే క్రింద ఆలోచన చేస్తే పరిస్థితి ఏమిటో అర్థం అవుతుంది. నేను అడుగుతున్నాను. ఇక్కడ

294 మంది శాసన సభ్యులు ఉన్నారు. మీ మీ నియోజక వర్గాలలో ఏమి అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో అవి ట్రూ రిఫ్లెక్షన్. కానీ ఇది జిఎస్‌డిపి కాదు. పర్ క్యాపిటా ఇన్‌కమ్ కాదు. మేము ఎన్నిక అయ్యి రెండున్నర సంవత్సరాలు అయింది. మా నియోజక వర్గాలలో 500 ఇళ్లు ఇచ్చారు. తెలుగు దేశం పార్టీ ఉన్న చోట 1000 ఇళ్లు ఇచ్చి ఉండవచ్చు. డిడిఆర్‌సి పట్టాలు ఇస్తున్నారు కాబట్టి మీ మీ జిల్లాల్లో ఇచ్చి ఉండవచ్చు.తెలుగు దేశం ఇన్‌ఛార్జీలకు ఇచ్చి ఉంటారు. ఏదో రాజ్యాంగేతర శక్తులు భాగం పంచుకోవాలి కనుక. మంచినీటి పథకాలు ఎమ్ఎన్‌పి, ఏఆర్‌డబ్ల్యుఎస్ ఏమైనా ఒకటి, రెండు స్కీమ్స్ తప్పించి కొత్త స్కీములు ఏమన్నా చేస్తున్నారా? మంచినీటి స్కీములకు డబ్బు లేదు. ఇంజనీర్లను ఏమైనా అడిగితే బోర్ రిపేర్స్‌కి ఇస్తామంటున్నారు. మోటారు కాలిపోతే వేస్తామంటున్నారు. కొళాయిలు వేస్తామంటున్నారు. ఇతరత్రా అడిగితే మా దగ్గర డబ్బు లేదు అంటున్నారు. ఏదైనా డబ్బులు కావాలంటే మండలాల నుంచి, జడ్‌పిల నుంచి, పంచాయతీల నుంచి వాడుకుని రిపేర్స్ చేసుకోమంటున్నారు తప్ప ప్రభుత్వం నుంచి రాదు. పేదల సంక్షేమ కార్యక్రమాలు రోష్ని, ఆదరణ, ముందడుగు, చైతన్యం, సిఎమ్ఇవై ఏ గాలిలో కలిసిపోయాయో తెలియదు. నేను చెబుతున్నాను. మళ్లీ ఎలక్షన్స్ కంటే ఒక సంవత్సరం ముందు ఇవన్నీ వస్తాయి. ఒక మిషతో ఇవన్నీ మూలన పెట్టారు. రెండున్నర సంవత్సరాలయింది. ఒక్క సంక్షేమ కార్యక్రమం లేదు. ఏమైనా అంటే పనికి ఆహార పథకం అంటూ ఎవరో ఇచ్చిన బియ్యం తీసుకు వచ్చి ఇక్కడ పెదజల్లడం జరుగుతోంది. దీనికి ఏమైనా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పనులు మంచిగా జరిగేట్లు చేసుకోమన్నాము. అక్కడ మీ ఎమ్‌పీలు ఉన్నారు. మీకు ఎక్కువ రావచ్చు. మిగతా వారికి తక్కువ రావచ్చు.
మ. 1.00

అధ్యక్షా, మేము ఒకటి చూసుకుంటే అసెంబ్లీ మీ చేతులలో ఉంది కాబట్టి మేము బ్రతికిపోయాము. ఎందుకంటే క్వశ్చన్ వేసినా యూజర్ ఛార్జ్, ఆన్సర్ చెప్పినా యూజర్ ఛార్జ్ అనే వారు. అసెంబ్లీ మీ కంట్రోలులో ఉంది కాబట్టి, ప్రభుత్వం చేతులలో లేదు కాబట్టి మేము బ్రతికి బయటపడ్డాము. కనీసం నియోజక వర్గాలలో ఏమైనా అభివృద్ధి పథకాలు ఉన్నాయా అంటే ఏమీ లేవు. అప్పుల పథకాలు తప్ప, కేంద్ర ప్రభుత్వ పథకాలు తప్ప ఇంకేమీ లేవు. ఇంత ఘోరమైన పరిస్థితి నియోజకవర్గాలలో ఉంటే అభివృద్ధి అంటే ఇంకేమి చెప్పాలి?

అధ్యక్షా, వ్యవసాయం గురించి చెప్పవలసిన అవసరం లేదు. రైతులు కిడ్నీలు అమ్ముకుంటున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆందోళన చేశారు. రైతులు మా పరిస్థితులు ఏమీ బాగోలేవు అంటున్నారు. అయినా 1.08 శాతం మాత్రం నిధులు కేటాయించారు ఈ 3, 4 సంవత్సరాల నుంచి. ఈ సంవత్సరం పత్రికలు, ప్రజలు గగ్గోలు పెడుతుంటే 3 శాతానికి బడ్జెటు ఎస్టిమేటు పెంచారు. రేపు ఏమి చేస్తారో నాకు తెలియదు. ఎక్స్‌పెండిచర్ వచ్చే సరికి ఏమి చేస్తారో తెలియదు. నాకు చెప్పడం నాన్ ప్లాన్‌లోది ప్లాన్‌లో కలిపి పెంచాము అన్నారు. కానీ ఒక్క విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. వ్యవసాయం గురించి కడుపులో నొప్పి అంటే తలనొప్పి మాత్ర ఇస్తున్నారు. నిజంగా కడుపు నొప్పికి ఇవ్వడం లేదు. రైతు మెట్ట ప్రాంతంలో నష్ట పోతున్నాడంటే అక్కడ సేద్యపు నీటికి పథకాలు చేపడితే బాగుంటుంది కాని కార్యకర్తలకు అవసరమైన చోట నీరు–మీరు కార్యక్రమం చేపడితే ఇది సమగ్ర వ్యవసాయ విధానం కాదు. సమగ్ర నీటి విధానం కాదు. ఆ విధానంలో ఇది ఒక పథకం. ఎపి–2 నుంచి నీళ్లు తీసుకు వచ్చి ఇవ్వాలి. ఈ అండర్‌గ్రౌండ్ వాటర్ తీసుకు వచ్చిన తరువాత కొండలు బరికారు. గుట్టలు పెరికారు. భూగర్భ జలాలు పెరిగాయి అంటున్నారు. మాకైతే ఒక రిపోర్టు చెబుతున్నారు. బడ్జెటు పుస్తకాలలో సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. ఈ నీరు–మీరు ఎవరి డబ్బు? రైతులు ఆరుగాలం కష్టించి, పండించి న వ్యవసాయ ఉత్పత్తుల మీద వేసిన పన్నులు, సెస్ మాత్రమే. సెంట్రల్ మార్క్‌ఫెడ్ నుంచి, మార్కెట్ కమిటీ సెస్ నుంచి రు.60 కోట్లు ఉపయోగించారు. చచ్చిన వాడికి లక్ష రూపాయలు ఇవ్వమంటే లేదు అన్నారు. దీనిలో ఖర్చు పెట్టారు. కొండలు కొట్టారు. గుంతలు తవ్వారు. రు.60.00 కోట్లు తినిపోయారు. ఇది స్వర్ణాంధ్ర ప్రదేశా? రుణాంధ్ర ప్రదేశా? రైతు పరిస్థితి బాగోలేదంటే ఏమీ చెప్పరు. నాకు అర్థం కావడం లేదు. ఆ డబ్బులోనుంచే రైతు సదస్సులు పెట్టారు. టిఏలు, డిఏలు అందులోనుంచే వాడుతున్నారు. కమిటీ వారే అంటున్నారు. ఇవి అన్నదాన సత్రాలుగా అయ్యాయని మార్కెట్ కమిటీ అధికారులే అన్నారు. ఈ మార్కెట్ కమిటీల పరిస్థితి

అలా ఉంది. కనీసం రైతుకు గిట్టుబాటు ధర, మద్దతు ధర ఇవ్వండి అంటే పట్టించుకునే వారు లేరు. ఎఫ్‌సిఐ కాని, మార్క్‌ఫెడ్ కానీ, నాబార్డ్ కాని, ఆయిల్ ఫెడ్ కానీ, సివిల్ సప్లయ్స్ కాని ఎవరూ కొనరు. ముందు చేతికి పంట వస్తుంది అంటే డిపోలు ఓపెన్ చేసి కొంటారా అంటే కొనరు. సంవత్సరాలు పడతాయి. ఎక్కడైనా రైతులు వత్తిడి తెచ్చి ఆందోళన చేస్తే ఓపెన్ చేసినా కూడా కొనరు. తేమ అంటారు. సరకులో మన్ను ఉంది అంటారు. పొమ్మనలేక పొగపెట్టినట్లు రకరకాలుగా షరతులు పెడుతున్నారు. వీరు షరతులు విధించే లోపల రైతులు అమ్ముకోలేక దళారులకు అమ్ముకుంటున్నారు. అప్పులు తీర్చుకోవడానికి దళారులకు అమ్ముకుంటున్నారు. దళారులు తీసుకు వచ్చి ఎఫ్‌సిఐకి రైస్ మిల్లర్లకు అమ్ముతున్నారు. ఎక్కడైతే దళారులు కొని అమ్ముకుంటున్నారో అక్కడ రైతులకు ధర రాదు. మొన్నే మీరు చూశారు. మార్కెట్ కమిటీలో కమీషన్ ఏజెంట్స్‌ను పెట్టి సిండికేట్స్ ఏర్పాటు చేసి అక్కడే రైతుల కొంప ముంచుతున్నారు అన్న విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. రైతుకు కనీసం మద్దతు ధర, గిట్టుబాటు ధర కల్పించడానికి ముందుకు రావచ్చు కదా?

మ. 1.10

ఇలాంటి చోట పాలసీ మార్చండి. ఈ రాష్ట్రంలోని పేద ప్రజల నుంచి పన్నులు వసూలు చేసి ఇండస్ట్రియలిస్టులకు ఎగ్జంప్షన్స్ ఇవ్వడం ఎందుకు? ఇన్ని పల్టీలు చేసినా చివరకు బయోటెక్ వ్యవసాయమే మిగులుతుంది. నిన్న రాత్రి ఎవరో బయోటెక్‌ను గురించి అడుగుతూ వుంటే విన్నాను. " ఏమి చేస్తామయ్యా, ఏదో అరటి చెట్లు పెంచుతారట, ఈ మధ్య బాగా ఆదాయం వస్తూ వున్నది, రైతులంతా అరటి చెట్లు పెంచుతూ వున్నారు. దానికి హైబ్రీడ్ వెరైటీ అని ఏదో టిష్యూ కల్చర్ చేస్తారట. మహారాష్ట్రలో ఒక సాప్లింగ్ ఖరీదు రూ. 5 లు. కర్నాటకలో రూ. 5 లు అయితే మన రాష్ట్రంలో రూ. 10లు. ఇదేమిటయ్యా ఈ రాష్ట్రంలో పుట్టిన ఈ రైతులకు రూ. 10లకు ఇచ్చారు అంటే" పో, పోవయ్యా మేము ఏమి చేస్తాము. మీ ప్రభుత్వం వున్నది. కరెంటు ఛార్జీలు పెంచింది. ఇది ఏదో కరెంట్ కట్టాలట. ఈ ప్రభుత్వంలో ఈ పన్నులు కట్టి మేము తక్కువ ధరకు ఎక్కడ ఇస్తాము? ఈ కాంపిటీషన్ పడలేకపోతున్నందున తక్కువ ధరకు ఎలా ఇస్తాము? " అన్నారు. చివరకు వ్యవసాయ రంగాన్నయినా బాగు చేయండంటే హైటెక్ చేయలేదు, బయోటెక్ చేయలేదు.

ఇక ఇరిగేషన్ విషయంలో ఒకసారి బడ్జెట్ ఎలకేషన్ చూసినట్లయితే, అది గత వైభవాన్ని కోల్పోయిన విషయం తెలుస్తుంది. 1983వ సంవత్సరం వరకు బాగానే వున్నది. బడ్జెట్ ఎలోకేషన్ ఈ దినం 18.34 శాతం వుందనేది మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి. ఒకప్పుడు 26శాతం వుండేది. అంతకుముందు 30శాతం వుండేది. 1994-95 లో 26శాతం వుంది. నేనైతే ఈ సంవత్సరానికి సంబంధించి చెప్పలేదు. 2001-2002 సంవత్సరానికి సంబంధించి రఫ్ ఎస్టిమేషన్స్ చెబుతున్నాను. 2001-2002 బడ్జెట్ ప్రతులు చూస్తే ఎపిఇఆర్‌పి, ఎఐడిపి, ఎపి-3, నాబార్డు, ఎపిఐడి లకు సంబంధించి కేంద్ర అప్పులు కలిపితే రూ.1100కోట్లు, స్టేట్ షేర్ రూ.600కోట్లు, మొత్తం కలిపి రూ.1700కోట్లు . మార్చి లోపల ఖర్చు చేయబోతున్నది రూ.1300కోట్లు. అంటే రూ.400కోట్లు సేవింగ్ చేస్తున్నారు. రూ.400కోట్లు సేవ్ చేస్తున్నారు గాని ఇక్కడ స్టేట్ షేర్ రూ. 600 కోట్లుంది. ఎల్‌ఓసి ఎక్కడ పని చేసింది? పథకాలన్నీ నత్త నడక నడుస్తున్నాయి. ఈ బడ్జెట్ అంతా చూసినపుడు సగం నీటి వనరులకే ఖర్చు పెడుతున్నారు. కేంద్ర నిధులు ఆ ప్రాజెక్టులకు ఖర్చు పెట్టలేదు. కె.సి. కెనాలు మోడ్రనైజేషన్, ఎస్ఆర్ఎసి, ఎపిఆర్‌పి మేజర్, మీడియం ప్రాజెక్టుల క్రింద వున్న ఆయకట్టును అభివృద్ధి చేయడానికి సగం నిధులు సరిపోతున్నాయి. అప్పులకు కొన్ని నిధులు పోతున్నాయి. కొత్త పథకాలకు సంబంధించి నిధులు లేవు. పనులు నత్త నడక నడుస్తున్నాయి. తెలుగుగంగ విషయంలో నేను చెప్పనవసరమే లేదు. ఇరిగేషన్ డిమాండ్స్ సందర్భంగా వాయించుకుంటాం లెండి. ఎస్ఎల్‌బిసి, ఎస్ఆర్ఎస్‌బి బ్యాలెన్స్ వర్క్స్ ఇలా కొన్ని పెండింగులో వున్నాయి. ఇవి పెండింగులోవున్న విషయం పేపర్లలో మేము ఎప్పటి నుంచో చూస్తున్నాం . గాలేరు - నగరి, హంద్రీ-నీవా, ఎస్ఎల్‌బిసి, గోదావరి ప్రాజెక్టులు ఇవన్నీ మేము బడ్జెట్‌లో చూస్తున్నాం, అబ్బా మా ప్రాజెక్టులు పోకుండా బ్రతికాయిరా అని అనుకున్నాం . కానీ అవి కనబడే పరిస్థితి లేదు. సెక్రటరీ దగ్గరకు, ముఖ్యమంత్రి మరియు మంత్రుల దగ్గరకు వెళ్లాం, కాని అవే అలాగే వున్నాయి. ఆ మధ్యన ఒక సెక్రటరీని కలిశాం, కాని ఆయన ఇప్పుడు లేరు.

'' ఏమయ్యా, పది మందికి అన్నం పెట్టే ఈ వ్యవసాయం మీద, ప్రాజెక్టుల గురించి ఇంత అన్యాయం దేనికి? ఈ భావ దారిద్ర్య పరిస్థితి ఏమిటి'' అడిగితే '' మీ తెలుగు గంగనే తీసుకోండి, ఎన్ని నియోజకవర్గాలలో పారుతోంది '' అవి ఆయన అంటే,'' ఏడు నియోజకవర్గాలలో పారుతోందో ఏమో''అని చెప్పాను. '' మీ రాయలసీమలో మాకు గాలి తగిలితే మాకు నాలుగు వస్తాయి, మీకు మూడు వస్తాయి, లేదా మీకు గాలి తగిలితే మీకు నాలుగు వస్తాయి, మాకు మూడు వస్తాయి, ఏడు వందల కోట్లు ఖర్చు చేసే బదులు రెండు వందల కోట్లే మేము ఖర్చు చేసి ఆంధ్రప్రదేశ్ మొత్తంలో దీపం పథకాన్ని వెదజల్లడం వల్ల మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ''అని ఆయన అ న్నాడు. ఆ ఆలోచనా ధోరణి చూస్తే కేవలం అధికారం కోసమే కాని ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం కాదని చెబుతున్నాను. ఈ ప్రభుత్వ ధోరణి మార్చుకోవలసిన అవసరం వున్నది. రూ.30వేల కోట్ల అంచనా వ్యయంతో ప్రపంచబ్యాంకుకు ప్రపోజల్స్ పంపిస్తున్నామని అంటున్నారు. గోదావరి పథకానికి రూ. 14వందల కోట్లు మ్యాచింగ్ గ్రాంటు సంవత్సరానికి కావాలి. రూ.200కోట్లే ఖర్చు పెట్టలేని ఈ ప్రభుత్వం రూ.1400 కోట్లు ఖర్చు చేసి గోదావరి పథకాన్ని అమలు జరుపుతుందంటే దీన్ని ఎవరైనా చెవిలో పూలు పెట్టుకుని వినాలి.

(ఈ దశలో సభలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. )

సభలో అంధేరా పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ పనితీరుకు ఇది అద్దం పడుతున్నది. గురు రాఘవేంద్ర, హంద్రీ నీవా, భీమా ఎత్తిపోతల పథకాలు ,నా లెక్కలో ఇవి ఎత్తిపోయే పథకాలే కాని ఎత్తి పోతల పథకాలు కాదు. మాధవరెడ్డి కెనాలు పని పది రోజులు సాగింది, తర్వాత మూలన పడింది. ఐడిసి స్కీములు నిర్వహించలేని ఈ ప్రభుత్వం ఈ స్కీమును నిర్వహిస్తుందంటే ఎవరైనా నమ్ముతారా? టెండర్ల విషయంలో బ్రహ్మాండమైన టెండర్ల విధానం కొనసాగుతోంది(వ్యంగ్యంగా). ఇంటర్నేషనల్ బిడ్డింగ్ అంటారు, నాలెక్కన ఇది ఇంట్లో బిడ్డింగ్. ఏ ప్రాజెక్టు అయినా కాని బిపిఎల్ అగ్రిమెంటు గాని, ఇరిగేషన్‌లో గాని ఆర్ అండ్ బిలో గాని పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌ను అమ్మడం కాని, కాకినాడ ప్రైవేటీకరణ గాని, టూరిజం ప్రాజెక్టు గాని మొదలైన వాటిలో కఠినమైన షరతులు పెడతారు. షరుతులు ఎంత కఠినంగా వుంటాయంటే ఎవ్వరూ కూడా కోట్ చేయలేనంత కఠినంగా వుంటాయి. తరువాత అస్మదీయులను పిలిచి'' నీవు టెండర్లు వెయ్యి. కఠినమైన షరతులున్నప్పటికీ నేను వున్నాను కదా ఆదుకుంటాను. టెండర్లు వేసిన తర్వాత అగ్రిమెంట్లు అయ్యేటపుడు మార్పులు చేస్తాము '' అనిచెప్పి ఆ రకంగా చేయడం జరుగుతోంది. ఇది ఎంతో దారుణమైన పరిస్థితి, ప్రాజెక్టులను దుర్వినియోగం చేయడమే కదా. రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు, కాకినాడ పోర్టుకు ఇలా ప్రతి ఒక్క ప్రాజెక్టుకు కఠినమైన షరతులు విధించి అందరూ టెండర్లు వేయకుండా చేయడం, కావలసిన వారు వేసిన తర్వాత అగ్రిమెంటులో మార్పులన్నీ చేసి అస్మదీయులకు ఆదాయం వచ్చే విధంగా చేయడమనే కొత్త టెండర్ల విధానాన్ని కనుక్కొన్నారు. ఎవ్వరూ ఎక్కడ చేయని కొత్త విధానం ఇది. దీనిని కనుక్కొన్నందుకు ముఖ్యమంత్రిగారికి హ్యాట్సాఫ్ సార్ . ఐజాక్ న్యూటన్‌కు నోబెల్ బహుమతి ఇచ్చినట్లు ఈయనకు కూడా నోబెల్ బహుమతి ఇస్తే బాగుంటుంది.

పవర్ సెక్టారుకు సంబంధించి పాపం ఫైనాన్స్ మినిష్టర్ గారు దయతో 30శాతం కేటాయించారు, అంతా సబ్సిడీలే . గతంలో 28, 29, 30శాతం వుండేది. కాని ఇందులో ఏమీ లేదు, ఒక్క సబ్సిడీ మాత్రం రూ.1500, 1600, 1700 కోట్లున్నది, ఇక అభివృద్ధికి ఏమి పెడతారు? ఇంత దారుణమైన విషయం ఇంకొకటి లేదు. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా తీసేందుకు ప్రత్యేక కారణం ఇది. ఛార్జీలు పెంచమంటారా అని అడిగి రేచు కుక్కలా ఉరుకులు పెడుతూ పెంచుతారు.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, సబ్జెక్ట్ మీద ఏదైనా క్రిటిసైజ్ చేసినా మేము రిప్లై చెబుతాం . కాని మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ, రేచుకుక్కలో దోచుకుక్కలో అన్నారు, దాన్ని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః విత్ డ్రా చేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః అధ్యక్షా, నేను ఈ సబ్జెక్ట్‌కు సంబంధించి మాట్లాడడం లేదు. ఇప్పుడే సమాచారం తెలిసింది. హోం మంత్రిగారు క్లారిఫై చేయాలి. చార్మినారు కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్ పర్సన్ సూసైడ్ చేసుకోవడవల్ల డిపాజిటర్లు చాలా ఆందోళన చెందుతున్నారు. ఈ బ్యాంకును వెంటనే క్లోజ్ చేసి దీని మీద రిజర్వ్ బ్యాంకు లేదా ఎవరి కంట్రోల్ లోకైనా తెచ్చుకుని దాన్ని రెక్టిఫై చేసుకోవలసిన అవసరం వున్నది. డిపాజిట్ హోల్డర్సకు కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయవలసిన అవసరం వున్నది. దాని మీద గవర్నమెంటు ఏదైనా నోట్ ఇస్తే బాగుంటుంది.

శ్రీ వై. రామకృష్ణుడుః ఈ విషయం గవర్నమెంటు దృష్టికి కూడా వచ్చింది. గవర్నమెంటు అన్ని చర్యలు తీసుకుంటోంది. ముఖ్యమంత్రిగారు ఆల్‌రెడీ రిజర్వ్ బ్యాంకు గవర్నర్‌తో మాట్లాడడం జరిగింది. ఆల్ రెడీ సి.ఎస్.కు చెప్పి మీటింగు కండక్ట్ చేశారు, రెవ్యూ చేస్తున్నారు . ముఖ్యమంత్రిగారు అవసరమైన అని ప్రికాషన్స్ తీసుకుంటున్నారు.

డా.ఎం . వి . మైసూరారెడ్డిః ఇది ప్రజా ధనం దుర్వినియోగం చేయడం కాదా? గవర్నమెంటు ఛార్జీలను దారుణంగా పెంచుతున్నది. పెంచకుంటే ఎలా అని అంటారు. ఈ దినం 16 శాతం రిటర్న్ ఆన్ ఈక్విటీ ఇస్తామన్నారు. ఇబిసి కాంట్రాక్టర్లు ఒఎన్ఎం దగ్గర నుంచి తెచ్చుకున్న డబ్బులోసే ఈక్విటీకి 16 శాతం రిటన్ ఇస్తామంటున్నారు. ఇది సెల్ చేయకూడదా? పిఎల్ఎఫ్ సామర్థ్యం మన ప్రాజెక్టు 80 శాతం, 90 శాతం వస్తే దానిని సెల్ చేయకూడదా? ఎందుకు వీళ్లకు డబ్బులు ఇవ్వాలి? ఈక్విటీ పెట్టకుండా ప్రాజెక్టు కాస్ట్ పెంచిన ఈ వ్యక్తులకు ఎందుకు ఇవ్వాలని అడుగుతున్నాను. విద్యు త్ రంగంలో స్వరాజ్‌పాల్ ఏ దేశంలోను లేని విధంగా వుందని స్టేట్‌మెంట్ ఇచ్చారు. దానిని చదువుతాను. ఏ దేశంలోను విద్యుత్ రంగంలో కౌంటర్ గ్యారెంటీ ఇవ్వడం అనేది పిచ్చితనమే. ఇది స్వరాజ్‌పాల్ విమర్శ.
మ. 1. 20

ఏ దేశంలోను లేని విధంగా ప్రభుత్వం విదేశ కంపెనీలకు కౌంటర్ ఫైనాన్స్ గ్యారంటీ అందించడం వెనుక వున్న మతలబు అర్థం కాలేదన్నారు. ఐదు శాతం వడ్డీకి విదేశాల నుండి రుణాలు లభిస్తూ వుండగా విదేశీ కంపెనీలకు ఈక్విటీ, 16 శాతం లాభం ఎందుకు యివ్వాలని జైపాల్ ప్రశ్నించారు. పరిస్థితిని ఒకసారి గమనించండి. ఈరకంగా విద్యుత్ ఛార్జెస్ యిబ్బడిముబ్బడిగా పెరుగుతున్నాయి. జివికె రు. 2.21 పైసలు, స్పెక్ట్రం రు. 2.14 పైసలు, ల్యాంకో రు. 2.28 పైసలు, డియస్‌సియస్ రు. 1. 81 పైసలు, ఐపిపి నుండి 2001 సంవత్సరంలో మనవారు కొనుగోలు చేసింది రు. 2.98 పైసలు . జెన్‌కో వారిది రు. 1.55 పైసల నుండి రు. 1.59 పైసలు రేటు వుంది. ఇన్ని నష్టాలు రావడానికి కారణం ఏమిటి? ఎందుకు రెవ్యూ చేయకూడదు? రెవ్యూ చేసి యూనిట్ విద్యుత్ కొనుగోలు కాస్ట్ తగ్గిస్తే నష్టాలు పూడతాయి. ఈసంవత్సరం ప్రైవేట్ సంస్థలకు సంబంధించి కొత్త విధానం పెట్టారు. ఫిక్స్డ్ కాస్ట్ ఎక్కువ, వేరియబుల్ కాస్ట్ తక్కువ. జెన్‌కోకు సంబంధించి ఫిక్స్డ్ కాస్ట్ తక్కువ, వేరియబుల్ కాస్ట్ ఎక్కువ. ప్రైవేట్ పవర్ కొనడానికి కూడా పథకం ప్రకారం కుట్రపన్నడం జరిగింది. జెన్‌కోను నాశనం చేసి ప్రైవేట్ విద్యుత్‌ను కొనడానికి ఈరకంగా క్లాజెస్ పెట్టారు. ఈ రకంగా కాస్ట్ పెట్టారు. విద్యుత్ ఛార్జెస్ తగ్గించి, విద్యుత్ వాడకం పెంచేబదులు, విద్యుత్ ఛార్జెస్ పెంచి వాడకం తగ్గిస్తున్నారు అధ్యక్షా. కరెంట్ ఎక్కువ వాడితే నష్టం వస్తుందని, కరెంట్ యివ్వని దౌర్భాగ్య పరిస్థితి ఈ వ్యాపార సంస్థలోనే చూశాము. ఇది వ్యాపారసంస్థా లేక ప్రభుత్వ ధనం తినడానికి ఏర్పడిన సంస్థా అని అడుగుతున్నాను. పరిశ్రమలకు యిచ్చే విద్యుత్ ఛార్జెస్ తగ్గించాలనే ఆలోచన వారికి వుంది. ఆ రకంగా కాస్ట్‌లో సబ్సిడీ తీసుకొని కాస్ట్ సబ్సిడీ మెయిన్‌టెయిన్ చేసుకోవాలి. అవినీతి విషయం చూసినట్లయితే క్రింది స్థాయిలో ఎఇ మొదలుకొని పై స్థాయిలో బోర్డ్ ఛైర్మన్ వరకు అవినీతి కూపంలో యిరుక్కొని పోవడం జరిగింది. ఈ అవినీతిని అరికడితే వెయ్యి కోట్ల రూపాయల లాభం వస్తుంది. చెప్పడానికి సిగ్గుచేటు. ట్రాన్స్‌ఫార్మర్, లైన్, కండక్టర్, పోల్ ఏవి కావాలన్నా డబ్బు ముట్టందే బయటకు రాదు. వీరు వ్యాపారం చేయబోతున్నారా, లేకపోతే ప్రభుత్వరంగ సంస్థగా తయారై ప్రజలను దోపిడీ చేస్తున్నారా అనేది అర్థం కావడంలేదు. ఇది నేను

చెప్పింది కాదు. ఎపియస్ఇబి వారు వారి పుస్తకంలోనే యిచ్చారు. బాకీలు రు. 1715 కోట్లు వున్నాయి. 1983లో కాంగ్రెస్ అధికారం నుండి దిగిపోయే నాటికి రు. 37 కోట్లు బాకీలు వున్నాయి. 1989లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి రు. 275 కోట్లు అప్పులు వున్నాయి. 1994లో కాంగ్రెస్ అధికారం కోల్పోయే నాటికి రు. 550 కోట్లు అప్పులున్నాయి. ఇప్పుడు ఆ అప్పులు రు. 1715 కోట్లు వున్నాయి. ఇండస్ట్రియలిస్ట్స్ నుండి బకాయిలు వసూలు చేసి , పిపిఎలు రెవ్యూ చేసి చేయవలసి వుంటుంది. ఇవన్నీ వసూలు చేసి, అవినీతిని అరికట్టి , పిపిఎలు రెవ్యూ చేయాలి. ప్రజలు కట్టిన పన్నుల నుండి సబ్సిడీ తీసివేస్తే నువ్వు ఏమి మేనేజ్ చేసినట్లు? ఇదంతా తప్పుడు పనులు చేసి తప్పించుకోవడానికా సర్? వారు ఎపిఆర్సి అంటున్నారు సర్. తప్పు పనులు చేసి తప్పించుకుంటున్నారు. సమయాభావం వల్ల సోషల్ సర్వీసెస్ విషయానికి పోవడం లేదు.

వైద్య రంగానికి సంబంధించి మందులకు రు. 60 కోట్లు యిచ్చారు. అది ఏమూలకు సరిపోతుంది సర్ ? ఎయిడ్స్, పోలియోలకు సంబంధించినవి డబ్ల్యుహెచ్వో ప్రోగ్రామ్స్. అంతే కాకుండా పియఫ్ఐడిసివి మరికొన్ని ప్రోగ్రామ్స్ వున్నాయి. సామాన్యుడు బైపాస్ ఆపరేషన్ చేయించుకోవాలంటే దేవుడే దిక్కు.. చిన్న చిన్న జబ్బులకు, మలేరియా వ్యాధివస్తే కూడా ప్రైవేటు డిస్పెన్సరీలకు వెళ్లే పరిస్థితి వుంది. ఏమన్నా అంటే సియం రిలీఫ్ ఫండ్, పియం రిలీఫ్ ఫండ్ అని అంటారు. కానీ ఆ రిలీఫ్ వారి వారి కార్యకర్తలకు మాత్రమే యిస్తున్నారు. నిమ్స్ హాస్పిటల్, రాయలసీమలో ఒక హాస్పిటల్, తెలంగాణాలో ఒక హాస్పిటల్, సర్కార్ ఏరియాలో ఒక హాస్పిటల్ ఆ రకంగా డెవలప్ చేసి బైపాస్ సర్జరీ మొదలైనవి పేద ప్రజలకు ఉచితంగా చేయవచ్చు కదా. సియం రిలీఫ్ ఫండ్ నుండి ఆ రకంగా యిచ్చి సహాయం చేయవచ్చు. కార్పొరేట్ సెక్టార్కు ఎందుకు యిస్తున్నారు?

పోలీస్ అధికార యంత్రాంగం గురించి చెప్పి మరొక ఐదు నిముషాల్లో ముగిస్తాను. ఒంటిగంట 15 నిముషాలకు ముగిద్దామనుకున్నాను. మరొక పది నిముషాలు దయతో యివ్వండి సర్. హోం మినిస్టర్ గారు జెమినీ టివిలో అధికారులనుద్దేశించి మాట్లాడుతూ వుంటే చూశాను. " ఒక పర్టిక్యులర్ యస్ఐ ఉంటే ఫలానా పోలీస్ స్టేషన్ బాగుంటుంది. ఒక పర్టిక్యులర్ సిఐ వుంటే సర్కిల్ బాగుంటుంది . పర్టిక్యులర్ డియస్పి వుంటే ఒక డివిజన్ బాగుంటుంది. పర్టిక్యులర్ యస్పి వుంటే జిల్లా మొత్తం బాగుంటుంది " అని వారు టివిలో చెబుతున్నారు. వేరే వారు వచ్చినప్పుడు బాగుండదట. గవర్నమెంట్కు ఒక పాలసీ, అధికారయంత్రాంగంపై కంట్రోల్ లేదా? ఈ రకంగా చెప్పడం అంటే గవర్నమెంట్కు బాధ్యత లేకుండా విచ్చలవిడిగా ఒదలడం కాదా? ప్రభుత్వానికి కంట్రోల్, చెక్ వుండాలి. అధికారులు విచ్చలవిడిగా వ్యవహరిస్తూ వుంటే చూస్తూ వూరుకుంటారా? దీన్ని ప్రభుత్వం అనాలా? ప్రజాస్వామ్యం అనాలా? లేక పాలెగాళ్ల సామ్రాజ్యం అనాలా? ఏమి అనాలో చెప్పమనండి సర్. నేను ఒకరికి అప్పు యిచ్చాను. వసూలు చేసి పెట్టండి అని పోలీసుల దగ్గరకు పోయాననుకోండి. పోలీసులకు ఏమి పని అప్పులు వసూలు చేయడానికి? నాకు కొన్ని భూమి తగాదాలు వున్నాయనుకోండి. ఇవి సివిల్ లిటిగేషన్స్. నేను పోలీసుల దగ్గరకు వెడితే , వారు సివిల్ లిటిగేషన్స్లో యిన్వాల్వ్ అవుతే క్రైమ్ ఏ రకంగా కంట్రోల్ చేస్తారు? లా అండ్ ఆర్డర్ ఏరకంగా మెయిన్టెయిన్ చేస్తారు? వీటన్నింటిని ఖండించవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. సంబంధిత అధికారులను దండించాలి. సివిల్ లిటిగేషన్స్లో యిన్వాల్వ్ అయిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకుంటామని అనవలసిన ప్రభుత్వం ఆ మాట అనకుండా వారిని విచ్చలవిడిగా వొదిలిపెడితే పరిస్థితి ఎలా వుంటుంది? చాలామంది పెద్ద అధికారులు వున్నారు. డిజి కావలసిన ఒక వ్యక్తి వున్నారు. వారు రిటైర్ అయినారు అనుకోండి. ఆయన కథ, క్యారెక్టర్ జోలికి నేను పోదలచుకోలేదు. ఆయన చెప్పిన విషయాలు వివిధ పత్రికల్లో వచ్చాయి. " మాజీ నక్సలైట్ కత్తుల సమ్మయ్యకు అక్రమంగా పాస్పోర్ట్ జారీ కావడానికి ఫలానా సీనియర్ అధికారి కారణం " అని పత్రికల్లో వచ్చింది. పత్రికల్లో పేర్లతో సహా వచ్చాయి. సూడో నక్సలైట్ శ్రీనివాస్తో సంబంధం వున్న ఐపియస్ అధికారిని గురించి అన్ని పత్రికల్లో వచ్చింది. వారిపై ఎటువంటి చర్య లేదు కదా. అదనపు డిజి భార్యను పిల్లల వ్యాపారం కేసులో అన్ని రోజులు ఎందుకు వదిలారు? కృషి బ్యాంక్ ఛైర్మన్ను ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేకపోయారు? ఇవన్నీ ఆశ్రితపక్షపాతానికి నిదర్శనాలు కాదా? సీనియర్ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోతే క్రింది అధికారులకు ఏమి క్రమశిక్షణ వుంటుంది? వారికి రాంగ్ సిగ్నల్స్ పోవా? తాము ఏమి చేసినా చెల్లుతుందనే మనస్తత్వం ఏర్పడుతుంది. పై వారు చేస్తే

పట్టించుకోవడం లేదు కనుక, మమ్మల్ని కూడా పట్టించుకోరు అనే అభిప్రాయం క్రింది స్థాయి అధికారులలో వస్తుంది. ఒకరిని చూసి ఒకరు చేయడానికి వీలు కల్పిస్తుంది ఈ విధానం . కొత్తూరు సంఘటనలు జరగడానికి కారణం యిదే. పోలీస్ స్టేషన్స్ మోడ్రనైజ్ చేస్తున్నారు. కార్పెట్స్, టివిలు ఏర్పాటు చేస్తున్నారు. రంగులు వేయిస్తున్నారు. గెస్ట్ హౌస్‌లు కడుతున్నారు. ఇవన్నీ మంజూరు లేకుండా చేసే పనులు. ఎక్కడి నుండి డబ్బు వస్తుంది? డొనేషన్స్ స్వీకరించి చేయాలి. లక్ష రూపాయల ప్రాజెక్ట్ అవుతే రెండు లక్షల రూపాయల డొనేషన్స్ స్వీకరించి, లక్ష రూపాయలు జేబులో వేసుకొని, లక్ష రూపాయలు ఖర్చు చేస్తారు. అటువంటి వాటిని అరికట్టాలి. ఆ బాధ్యత ప్రభుత్వానిదే.

ఉచిత వైద్య శిబిరాలు మొదలగు ఫిలాంత్రపిక్ వర్క్స్ చేయడానికి వీరి జోక్యం ఎందుకు? క్రైమ్‌ను ప్రివెంట్ చేయడానికి, లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడానికి పోలీస్ డిపార్ట్‌మెంట్ వుంది. ఉచిత వైద్య శిబిరాలు, పోలీస్ స్టేషన్స్ కట్టడానికి, గెస్ట్‌హౌస్‌లు కట్టడానికి వేరే డిపార్ట్‌మెంట్స్ వున్నాయి. విరాళాలు వసూలు చేయడానికి వేరే డిపార్ట్‌మెంట్ వుంది. పోలీస్ డిపార్ట్‌మెంట్ ఈ కార్యక్రమాలు చేయకుండా క్రైమ్ ప్రివెన్షన్, లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడం మొదలైనవి చేయవలసిందిగా కోరుతున్నాను. హోం శాఖ మంత్రిగారు కళ్లు మూసుకొని కూర్చొని " అంతా బాగుంది " అనుకుంటే సరిపోదు. డిజిపి నియామకానికి సంబంధించి సీనియారిటీని అమలుజరపకుండా ప్రభుత్వం డిజిపిని నియమించడం జరిగింది. నేను ఈ డిజిపికి వ్యతిరేకిని కాదు. ఈ డిజిపి సమర్థుడు, పైన వున్న నలుగురు అసమర్థులా? తమ మాట వినే డిజిపిని సీనియారిటీ పాటించకుండా నియమించడం సబబు కాదు. ఈ రకంగా పోలీస్ యంత్రాంగం విమర్శలకు గురి అవుతోంది. తెలుగుదేశం నాయకులు వెడితే వారు తలుపు దగ్గరకు వచ్చి దండాలు పెడుతున్నారు. పోలీస్ స్టేషన్లలో సామాన్యులకు న్యాయం దొరకడం లేదు. ఆర్థికశాఖా మాత్యుల వారిని పోలీస్ శాఖకు అదనంగా నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే పోలీసులు ఖాకీ చొక్కాలు దాచిపెట్టి పచ్చ చొక్కాలు తొడగాలంటే ఎక్కువ డబ్బు ఖర్చు అవుతుంది కదా. అందువల్ల ఎక్కువ డబ్బు కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

// బెల్ //

అధ్యక్షా, లాస్ట్ ఐటం సర్. ఐదు నిముషాలు టైమ్ యివ్వండి. లేటెస్ట్ టెక్నాలజీని, ఇ సర్వీసెస్ కాని, ఫాస్ట్ కాని, ట్విన్స్ కాని ఇ. గవర్నెన్స్ గాని, హ్యాప్స్ కాని, ఈ స్కీమ్స్‌కు సంబంధించి , మరొక టెక్నాలజీ కానివ్వండి వీటన్నింటికి సంబంధించి , వీటన్నింటిని ప్రభుత్వం ఉపయోగించుకొని ప్రజలకు సౌలభ్యం కల్పించడంలో తప్పు లేదు. కానీ అదేదో రివల్యూషన్ మాదిరి " మేము ఇ. గవర్నెన్స్ పెట్టాము. కంప్యూటర్స్ పెట్టాము. ఇది ప్రభుత్వ రివల్యూషన్ " అనుకుంటే అంతకంటే భావదారిద్ర్యం మరొక టి వుండదు. గతంలో టెలిఫోన్స్, టైప్ రైటర్స్, జిరాక్స్ మిషన్స్, ఫాక్స్ మిషన్స్ మొదలైన టెక్నాలజీని ప్రభుత్వం సౌలభ్యం కోసం వాడుకుంది. దాన్ని రివల్యూషన్ అనుకోవలసిన అవసరం లేదు. సమర్థవంతమైన ప్రభుత్వం కోసం టాస్క్ ఫోర్స్‌ను పెట్టారట. అదే సమర్థ ప్రభుత్వం కోసం డియఫ్ఐడి సౌజన్యంతో ఒక కేంద్రం పెట్టారట. డియఫ్ఐడి తెల్లవారిది. తెల్లదొరలు పెట్టిన యంత్రాంగం బాగాలేదని చెప్పి, ఆ దొరల యంత్రాంగమే కావాలనుకోవడం అంటే మనం ఎక్కడికి పోతున్నాము? ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

మ.1.30

మళ్లీ స్వాతంత్ర్యం కోసం ఏమైన పోరాటం చేయవలసి వస్తుందేమో!

సర్, రైట్ టు ఇన్‌ఫర్మేషన్ బిల్లు రెండు సంవత్సరాల క్రిందట నేను దానిని ప్రవేశపెట్టాను. ప్రెసిడెంట్ దగ్గరకు అసెంట్ కోసం కూడాపోయింది. అయితే లీగల్ డిపార్టుమెంట్‌లో ఆ బిల్లు దుమ్ముకొట్టుకొని పోయి ఉంది. ప్రజలకు పూర్తి ఇన్‌ఫర్మేషన్

ఇవ్వాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే, వెంటనే దానిని ఆమోదింప చేసి ఉండవలసింది. నా బిల్లులో ఏమైన తక్కువుగా ఉన్నాయా? అంతకంటే ఎక్కువ మీరు బిల్లులో ఏమైన పెట్టగల్గుతారా? రెండున్నర సంవత్సరాల నుండి ఈ ప్రభుత్వం నిద్రపోయి, లీగల్ డిపార్టుమెంట్‌లో దుమ్ముకొట్టుకొని పోయి ఉంటే, దానిని వెంటనే తెప్పించుకొని ఆమోదించండి. ఒకమారు ఆలోచించండి. ఇది ప్రభుత్వానికి ఇబ్బంది లేని సమస్య .

ఇక అధికార యంత్రాంగ విషయానికి వస్తే, ఛీఫ్ సెక్రటరీ నుండి ప్యూన్ వరకు తీసుకొనే జీతాలు ప్రజలు ప్రభుత్వానికి కడుతున్న పన్నుల నుండే చెల్లించబడుతున్న విషయం తెలిసిన విషయమే. అయితే పరిస్థితి ఎలా ఉందంటే, నాకు ప్రభుత్వం నుండి జీతం వస్తుంది నాకేమి పరవాలేదన్నట్లుగా ఉంది. .....

SRI Y.RAMAKRISHNUDU: I need a clarification from Hon'ble Member, Mysoora Reddy Garu. Was the Right to Information Bill introduced by him when he was Minister or was it introduced by him as an opposition member?

DR.M.V.MYSOORA REDDY; It was introdued as a private member Bill..
సార్, సాలరీస్ తీసుకొంటున్నారు. అయితే ప్రజలకు సేవ చేయాలని ఏమాత్రం లేదు. ఏముంది అంతగా అయితే ట్రాన్స్‌ఫర్ చేస్తారు, ఎక్కడయినా ఉద్యోగం ఉద్యోగమే కదా అనే ధోరణితో ఉద్యోగస్తులు వ్యవహరిస్తున్నారు. ప్రజలు కడుతున్న పన్నుల నుండే సాలరీస్ తీసుకొంటున్నాం కాబట్టి వారికి సేవ చేయాలనే భావం ఏ ఒక్క ఉద్యోగికి లేదు. జీతం తీసుకొంటూనే, ప్రతి రోజు ఏ పని చేయాలన్నా లంచం ఇస్తే గాని చేయరు. కాబట్టి ఇటువంటి అవినీతిని అరికట్టాలి. దానిని రెక్టిఫై చేయండి . అది కంప్యూటర్స్ వల్ల రెక్టిఫై కాదు. సమర్థతతో ఉద్యోగస్తులతో పనులు చేయించుకోండి. ఉద్యోగస్తులు ప్రజా సేవకులు అనే భావన వారిలో కలిగేటట్లు చర్యలు తీసుకోండి. అంతేకాని, ఇ-సేవ, ఇ-గవర్నెన్స్ వల్ల రెక్టిఫై కాదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా , ఒకే ఒకటి చెప్పి ముగిస్తాను. ఇటీవల పేపర్‌లో వచ్చిన ఒక ప్యారా గురించి చెపుతాను. నిన్ననే ముఖ్యమంత్రిగారు చెప్పారు--ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అని, ఆంధ్రప్రదేశ్ మంత్రులు అని చెప్పడం జరిగింది. దానికి నేను చాల సంతోషించా. ఇది ఒక మంచి పరిణామం అనుకొన్నాను. ఈ రాష్ట్రం బాగుపడుతుంది అనుకొన్నాను. ఎందుకంటే ఇప్పటి వరకు తెలుగుదేశం ముఖ్యమంత్రి అని, తెలుగుదేశం మంత్రులు అనే అనుకొనేవారు. ముఖ్యమంత్రి అంటే తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి అని, మంత్రులు అంటే తెలుగుదేశం పార్టీకే మంత్రులు అనుకొని వ్యవహరించేవారు. ముఖ్యమంత్రి అంటే తెలుగుదేశం పార్టీకి ముఖ్యమంత్రి అని స్వయాన ముఖ్యమంత్రే గతంలో అన్నారు. ఎంతో పక్షపాత ధోరణితో వ్యవహరించేవారు. డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌ల్లో గాని, పనికి ఆహార పథకం వంటి కార్యక్రమాల్లో గాని మంత్రులు, వాళ్ల కుటుంబ సభ్యులే పాలుపంచుకొనేవారు. అందరూ సమానమే, అన్ని నియోజకవర్గాలు సమానమనే భావం ఏనాడు లేదు. కాని ఈనాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అని, ఆంధ్రప్రదేశ్ మంత్రులం అని అనుకొంటే, పరిపాలన సౌలభ్యంగా జరుగుతుంది. దీనిని పరిగణనలోకి తీసుకంటే అది శుభసూచకమే అవుతుందని మనవి చేసుకొంటున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి అంతా చెప్పాను మీ ద్వారా మంత్రిగారికి . ఒకే ఒకటి చెప్పి ముగిస్తాను. ఇటీవలనే 'వెలుగుబాట' అని పేపర్లో ఒక న్యూస్ ఐటెమ్ వచ్చింది. ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు, తెలుగుదేశం కార్యకర్తలకు యోగ నేర్పించడం . అంతేకాకుండా, దండాలు ఎట్లా పెట్టాలి , ప్రార్థనలు ఎలా చేయాలి అనేది నేర్పిస్తున్నారు. అయితే వీటిని వాళ్లకే కాకుండా రాష్ట్రంలోని ఏడున్నర కోట్ల ఆంధ్రప్రజలకు, మాకూ యోగ నేర్పించి , సన్యాసం ఎట్లా తీసుకోవాలి నేర్పిస్తే, మేమంతా సన్యాసం తీసుకొని ఇక ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు అడగం, మీరూ ఏమి చేయవలసిన పనిలేదు. ఆటోమ్యాటిక్‌గా ప్లానింగ్ లేకుండానే , ఖర్చులేకుండానే ఆదాయం వస్తుంది, రెవెన్యూ డెఫిసిట్ కూడ సక్రమంగా ఉంటుంది.

అభివృద్ధి జరుగుతుంది. మేము సన్యాసం తీసుకోవడం వల్ల ఇక మేము ఏమి మిమ్మల్ని అడగం . మీరు 50 కోట్లు కాదు కదా 100 కోట్లు అయినా అప్పు తెచ్చుకోండి మాకేమి అభ్యంతరం లేదు. మనమూ ఐ.పి. పెట్టుకుందాం, వరల్డ్ బ్యాంక్ కూడ ఐ.పి. పెట్టుకుంటుంది. ఇందాకే మిత్రుడు ఇంద్రసేనారెడ్డి చెప్పారు చార్మినార్ కోఆపరేటివ్ బ్యాంక్ గురించి . ఆ విధంగా మనమూ ఐ.పి. పెట్టుకోవచ్చు.

అధ్యక్షా, ఇక ఒకే ఒక అంశం గురించి చెప్పి ముగిస్తాను. సర్, ముఖ్యమంత్రిగారంటున్నారు – మొన్ననే అమెరికా వెళ్లి వచ్చారు. ఆయన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు వెళ్లి, అక్కడ చెపుతారు వాళ్లు మనల్ని చూసి కాపీ కొడుతున్నారని. సింగపూర్ వెళ్లితే, అక్కడా, మనల్ని చూసి కాపీ కొడుతున్నారని, జపాన్ పోతే, జపాన్ వాళ్లూ మనల్ని చూసి కాపీ కొడతున్నారని, ఆఖరికి ఐర్లాండ్ వాళ్లు కూడ మనల్ని చూసి కాపీ కొడుతున్నారని చెపుతున్నారు. ఎవరూ ఎవరినీ కాపీ కొట్టవలసిన అవసరం లేదు. మమ్మల్ని మాత్రం సన్యాసులు మాదిరిగా చేసి, ట్రైయినింగ్ ఇస్తే, ఈ రాష్ట్రం బాగుపడుతుంది. అంతకంటె ఈ రాష్ట్రాన్ని బాగుపరచలేమని మనవి చేస్తూ, ఇంతసేపు సమయం ఇచ్చినందుకు మీకు థ్యాంక్స్ చెపుతూ ముగిస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 26th February,2002.

(The House was adjourned at 1.36 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, the 26th February,2002)